epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

12-10-2024
శనివారం సంపుటి: 30
సంచిక: 255 పేజీలు: 10+4 వెల: 6.50

కర్నూలు
fb.com/vaartha




**శుభాకాంక్షలు**

విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీశ్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ సోమవారం



# మూడు కోట్ల మందికి చంద్రన్న బీమా

## పేదలందరికి వర్తించేలా పథకం సిద్ధం, కుటుంబంలోని అందరికి బీమా వర్తింపు

### ఐఎఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో కమిటీ, త్వరలో సర్కార్‌కు నివేదిక: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలందరికీ వర్తించేలా చంద్రన్న బీమా పథకం సిద్ధమవుతోందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఎక్స్ సామాజిక మాధ్యమం వేదిక ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ గతంలో తమ ప్రభుత్వంలో అమలు చేసిన ఈ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.ఈ పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చి వాగ్దానాలకు అనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. కుటుంబంలో సంపాదనపరుడికే కాకుండాఅందర్నీ బీమా పరిధిలోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 1.21 కోట్ల కుటుంబాల్లో 3.07 కోట్ల మంది సభ్యులకు ప్రయోజనం కలిగేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. 18-70 ఏళ్ల వయస్కులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2లక్షల బీమా మొత్తం చెల్లిం చాలని ఆరుగురు ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో ఏర్పాటైన కమిటీ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. చంద్రన్న బీమా పథకంపై ఈ కమిటీ ప్రభుత్వానికి త్వరలో సమగ్ర నివే దిక అందజేయనుంది. ముఖ్యమంత్రిచంద్రబాబు సూచనల మేరకు దీనికి మార్పుచేర్పులు చేసి పథకం అమలుకు ప్రభు త్వం చర్యలు తీసుకోనుంది. వైకాపా ప్రభుత్వంలో వైఎస్సార్ బీమా పథకం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. వైకాంగ్రెప్ పార్టీ ప్రభుత్వంలో వైఎస్సార్ బీమా పథకం అమలు అస్తవ్యస్తంగా తయారైంది. క్లెయిమ్ చేసిన 15 రోజుల్లో బీమా మొత్తం బాధిత కుటుంబసభ్యుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. గత మూడేళ్లలో భారగా క్లెయిమ్‌లు పెండింగ్‌లో పెట్టారు. కూటమి ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం పేరును చంద్రన్న బీమాగా మార్చడంతో పాటు ఎక్కువ మంది సేవలకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకుంటోంది. బీమా మొత్తాన్ని కూడా పెంచుతోంది. గతప్రభుత్వంలో అమలు చేసిన వైఎస్సార్ బీమా పథకంలో భారీగా క్లెయిమ్‌లను పెండింగ్‌లో పెట్టారు. ఆ >>2

# పోలవరానికి రూ.2348 కోట్లు విడుదల

## కేంద్రం ఆదేశం

2లో







# 'రాజకీయం' మీకెందుకు?

**అధికారులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు**

**నిర్దేశిత లక్ష్యాలు, విధుల పరిధిలోనే పని చేయాలి**

**రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు: సిఎం**

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారులు రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు,తమ విధుల పరిధిలోనే ఉండాలన్నారు.ఇందుకు భిన్నంగా తమ పరిధిదాటి రాజకీయ ప్రకటనలు చేస్తున్న కొందరు అధికారులను కట్టడి చేయాలని ప్రభుత్వ ప్రధాన కర్యాదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తదితరంశాలపై అందుకు సంబంధించి మాత్రమే మాట్లాడాలన్నారు.ఇది కచ్చితమైన నిబంధనగా గుర్తించాలన్నారు.చాలా సందర్భాలో ప్రభుత్వ విధాన నిర్ణయాలకు భిన్నంగా అధికారులు మాట్లాడుతున్నారన్నారు.కార్యచరణ లేకుండా ప్రకటనలు చేయడం వలన ప్రజలు సందిగ్ధంలో పడతారన్నారు. ముఖ్యంగా మీడియా ముందు పరిపాలనా అంశాలు మాత్రమే మాట్లాడాలని రాజకీయ అంశాలను నాయకులు చూసుకుంటారన్నారు.ఎందుకు అధికారులకు రాజకీయాలని ఆయన వ్యాఖ్యానించారు. సచివాలయంలో ఒక కీలక సమావేశంలో మంత్రి లోకేశ్ ఇందుకు సంబంధించిన కొన్ని ఘటనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. విశాఖలో ఇసుక ధరకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితిని నాయకులు వివరించినా ఉన్నతాధికారులు వాస్తవాన్ని కప్పిపుచ్చి అదేమీలేదని చెప్పే ప్రయత్నం చేయడం, అనంతపురంలో రాములవారి రథాన్ని వైకాంగ్రెస్‌పార్టీ నేతలు తగలబెడితే అందులో రాజకీయ ప్రమేయంలేదని ఎస్పీ చెప్పడం విజయవాడలో వరదలపై కొందరు అధికారులు అత్యుత్సాహంతో చేసిన ప్రకట నలు ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేవిగా ఉన్నాయని వివరిం చారు. అధికారులు ఇలా బహిరంగ ప్రకటనలు చేయ డం తగదని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలిసింది. మంత్రులు ప్రజాప్రతినిధులు సైతం సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను వివరించే సందర్భాల్లో చాలా సమన్వయంతో ఉండాలన్నారు.ముఖ్యంగా మద్యం పాలసీ, ఇసుక వ్యవహారాల్లో జోక్యం సహించనని స్పష్టం చే >>2




# జపాన్ సంస్థ 'హిడాంక్యో'కు నోబెల్ 'శాంతి'

**స్టాక్‌హోం, అక్టోబరు 11:** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి-2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థకు దక్కింది. ఆ దేశంలోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలుచేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక >>2



# మళ్లీ తుఫాను ముప్పు

## 3 రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మరో తుఫాను ముప్పు పొంచి ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. >>2







# రేషన్ కార్డుపై తక్కువ ధరకే వంటనూనెలు

## -మంత్రి నాదెండ్ల

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని దుకాణాల్లో శుక్రవారం నుంచి నెలాఖరు వరకు పామోలిన్ లీటరు రూ.110 సన్‌ఫ్మలవర్ ఆయిల్ లీటరు రూ.124చొప్పున విక్రయిం చనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డుపై మూడు లీటర్ల పామోలిన్, ఒక లీటరు సన్‌ప్లవర్ ఆయిల్ చొప్పున నిర్ణయించిన ధరలపై అందిం చనున్నట్లు వివరించారు. ప్రజలకు విక్ర యించే సరకుల నాణ్యత ధరలపై విజయ వాడలోని గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్డులో ఉన్న రైతు బజారును మంత్రి నాదెండ్ల పరిశీలించారు. వంట నూనెలు,ఉల్లి,టామాటా విక్రయాలపై విని యోగదారులనుంచి సమాచారం తెలుసు కున్నారు,రైతు బజారుల్లోని పచారీ విక్ర యకేంద్రాల వద్ద నూనెలు ధరల బోర్టులు పెట్టించారు.అంతకు ముందు మంత్రి పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో వంటనూనెల సరఫరాదారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వర్తక సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయలన ధరల నియంత్రణపై చర్చించారు. ఇండోనేషియా, మలేసియా ఉక్రెయిన్ నుంచి దిగుమతులు తగ్గడంతో పాటు పన్నులు, ప్యాకేజీ ఖర్చులు పెర గడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు వివరించారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా రాష్ట్రమంతా ఒకే ధరపై విక్రయించాలని మంత్రి మనోహర్ వారికి సూచించారు.

**పవన్ పేరుతో బెదరింపులు..కాకినాడ డిఎఫ్ఒపై విచారణకు ఆదేశం** 2లో



శుక్రవారం విజయవాడ రైతుబజారులో ఆయిల్ ధరలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## జీఎస్‌టీ స్కాం కేసులో ఇడి ఎంట్రీ..ఇసిఐఆర్ నమోదు

### నిందితుడుగా మాజీ సిఎస్ సోమేష్ కుమార్

### బిఆర్ఎస్ ముఖ్యులపైనా కేసుకు రంగం సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జీఎస్‌టీ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. గత జూన్ నెలలో వెలుగు చూసిన ఈ గోల్‌మాల్‌పై మొదట హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించడం జరిగింది. జీఎస్‌టీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల లావాదేవీల్లో ఈ గోల్‌మాల్ జరిగిందని మొదట ఆరోపణలు రాగా ఇది నిజమని తేలి దీని విలువ 1400 కోట్ల రూపాయలకు పైగా గోల్ మాల్‌కు దారితీసింది. ఈ స్కాంలో ఎ1గా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఎ2గా ఉప కమిషనర్ శివరాం ప్రసాద్, ఎ3గా సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబు, ఎ4గా ప్లియంట్ టెక్నాలజీస్, ఎ5గా మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ ఉన్నారు. ఈ కేసులో నిందితులను మొదట సిసిఎస్, ఆ తరువాత సిఐడి తాఖీదులు ఇచ్చిందని వార్తలు వచ్చినా వీటిని ఉన్నతాధికారులు ధృవీకరించలేదు. గత బిఆర్ఎస్ హయాంలో బోగస్ ఇన్వాయిస్ సృష్టించి పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత ఆడిట్ లో మొదట వెలుగు చూసింది. ఈ కేసులో ఎలాంటి వస్తువులు సరఫరా చేయక పోయినా బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీలకు సిరిస్ ఐజీఎస్‌టీ చెల్లింపులో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్‌టీ కింద 1400 కోట్ల రూపాయలను అక్రమంగా పన్ను లేకుండ పలు కంపెనీలకు బదిలీ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్, హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబులు జీఎస్‌టీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీస్‌తో ముందుగా కుమ్మక్కైనట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరికి అప్పట్లో చీఫ్ సెక్రటరీగా వున్న సోమేష్ కుమార్ సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అప్పట్లో వాణిజ్య పన్నుల శాఖను ఆయన స్వయంగా పర్యవేక్షించే వారు. దీనిపై సిసిఎస్ పోలీసులు మరింత ఆరా తీయగా ఈ స్కాం కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, దేశ వ్యాప్తంగా మరో ఆరు రాష్ట్రాలలో 220 కంపెనీలకు మించి నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందించారని తేలింది. కాగా ఈ స్కాంలో 1400 కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు నిర్ధారణ కావడం, ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా నిందితులుగా వుండడం, ఇతర రాష్ట్రాల కంపెనీలకు కూడా లబ్ధి పొందడంతో మొత్తం వ్యవహారంపై నిగ్గు తేల్చేందుకు ఈడీ రంగంలో దిగింది. ఈ కేసుకు సంబంధించి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవలే ఏడుగురిని ఈడీ అరెస్టు చేసింది. వారిచ్చిన సమాచారంతో వెలుగు చూసిన వాస్తవాల ఆధారంగా తెలంగాణలో రట్టయిన జీఎస్‌టీ గోల్‌మాల్‌లో అన్ని విషయాలను రట్టు చేసేందుకు ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. ఇందులో మాజీ చీఫ్ సెక్రెటరీ సోమేష్ కుమార్‌ను నిందితుడుగా చేర్చింది. ఆయనతో పాటు ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న వారిని కూడా నిందితులుగా పేర్కొంది. 75 కంపెనీలకు సంబంధించిన ఐటి రిటర్న్‌లు సమాచారం తెలియకుండా చేసేందుకు సాఫ్ట్‌వేర్‌ను మార్చడంలో సోమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారని ఈడీ విచారణలో తేలిందని సమాచారం. దీనివల్ల ఏకంగా సర్కారు ఖజానాకు 1400 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఈడీ తేల్చినట్లు తెలిసింది. మొత్తం స్కాంలో వెయ్యి కోట్ల రూపాయలు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్‌కు సంబంధించినదని కాగా మరో 11 సంస్థలకు సంబంధించిన 400 కోట్ల రూపాయల ఐటిసి నగదును క్లెయిమ్ చేసినట్లు తేలిందని సమాచారం. కాగా ఈ కేసులో నాటి బిఆర్ఎస్ నాయకులపైనా కేసు నమోదు చేయన్నుట్లు సమాచారం.

## 'రాజకీయం' మీకెందుకు?

>> సారు,ఇక ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు భారీ వర్షాలు వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు రూ.186 కోట్లు విడుదల చేస్తున్నట్లు పునరుద్ఘాటించారు. రహదారుల్లో ప్రధాన సమస్యగా ఉన్న పాత్ హోల్స్ పూడ్చేందుకు మరో రూ.290 కోట్లకూడా మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వర్షాలు తగ్గిన వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42 కోట్ల నిధుల విడుదలకు కూడా అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తి చేయగలం అనేది మదింపు చేసుకుని టార్గెట్ పెట్టుకుని పనులుపూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై రివ్యూ చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో మంత్రి బీసి జనార్ధన్ రెడ్డితో పాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు వరదలతో రోడ్ నెట్ వర్క్‌లకు తీవ్ర నష్టం జరిగిందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అసలే అంతంత మాత్రంగాఉన్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారు అయ్యిందని సీఎం అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4565 కి.మీ. రోడ్లలో మరమ్మత్తు పనులు చేసేందుకు రూ.186 కోట్లు వివిధ జిల్లాల్లోగుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసిపనులు చేయాలని ఆదేశించారు. సేతు బంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్‌ఓబీల భూ సేకరణ కోసం పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లు వెంటనే విడుదల చెయ్యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్ గతి శక్తి వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్‌ఓబిలను త్వరగా చేపట్టి పూర్తి చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లుకొందరు సక్రమంగా పని చేయడం లేదని వారిమీద మార్పురాకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని తెలిపారు. అమరావతి తుళ్లూరుబై పాస్ విజయవాడ- హైదరాబాద్, హైదరాబాద్- బెంగళూరు హైవేల విస్తరణ, హైదరాబాద్ నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ కారిడార్ కు సంబంధించి ప్రతిపాదనలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం అన్నారు.

## పవన్ పేరుతో బెదిరింపులు..కాకినాడ డిఎఫ్‌ఓపై విచారణకు ఆదేశం



**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ డిఎఫ్‌ఓ రవీంద్రనాథ్‌రెడ్డిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఈ అంశానికి సంబంధించిన అభియోగాలు,ఇతరాంశాలపై అందుబాటులో ఉన్న అధికారులతో చర్చించారు. అటవీశాఖ ధికారుల తన పేరు, కార్యాలయం పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాకినాడ అటవీశాఖాధికారిగా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్‌రెడ్డి మైనింగ్ వాహనాల విషయంలో కొన్ని రకాల ఆంక్షలు విధించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన పేషీ ల్లోని ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలున్నాయని వారి పేర్లు చెప్పి, మైనింగ్,అటవీ శాఖ అధి కారులకు ఫోన్ చేసి బెదిరిస్తున్నట్లు అభియోగాలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై డిప్యూటీ సిఎంకు పలు ఫిర్యాదులు అందాయి. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ విచారణకు ఆదేశించారు. విచారణాంశాలపై తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని,ఆయనపై అభియోగాలు నిజ మైతే తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నోబెల్ 'శాంతి'

>> పురస్కారం వరించింది. 'హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించ డానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించు కునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణ యించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్య మాన్ని హిబాకుషాగా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్ర వారం నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఈ నెల 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

## మళ్లీ తుఫాను ముప్పు

>> ఏపిని వర్షాలు వణికిస్తున్నాయి. వరుస తుపానుల ప్రభావంతో ఇటీవల వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయంకాగా నదులు వాంగలువంకలు పొంగిపొర్లి ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎడతెరిపి లేకుండ కురిసిన వర్షాల వరదల కారణంగా పలువురు మృత్యువాత పడ్డారు. పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టాల నుంచి తేరుకోకముందే మరోసారి ఏపీ లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. దక్షిన కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రెండు మూడు రోజుల్లో వాయుగుండంగా బలపడుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## రతన్‌టాటాకు భారత్ రత్న ఇవ్వాలని కేంద్రానికి తీర్మానం

### మహారాష్ట్రలో ప్రతియేటా రతన్‌టాటాపేరిట ఉద్యోగరత్న అవార్డు

**ముంబయి, అక్టోబరు 11:** మహారాష్ట్రప్రభుత్వం దివంగత పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటాపేరిట ప్రతి ఏటా పారిశ్రామిక ఉద్యోగ్‌రత్న అవార్డు ఇచ్చేందుకు నిర్ణయించింది. అంతేకాకుండా పారిశ్రామికరంగంలో అవిరళ కృషిచేసి దేశ ఆర్థికవృద్ధికి కీలక బాటలువేసిన టాటాగ్రూప్ దివంగత ఛైర్మన్ రతన్‌టాటాకు భారతరత్న పురస్కారం ప్రధానంచేయాలని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే అధ్యక్షతన జరిగిన సమావేశం తీర్మానించింది. అసెంబ్లీ సమావేశంలోనే ఈ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఇప్పటికే గత ఏడాది రతన్‌టాటాకు ఉద్యోగరత్న అవార్డును మహారాష్ట్రప్రభుత్వం ప్రధానంచేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వంనుంచి కూడా టాటాకు పద్మవిభూషణ్ అవార్డు లభించింది. అలాగేపరిశ్రమల కోసం ఏర్పాటుచేసిన ఉద్యోగ్‌భవన్‌ను రతన్‌టాటాపేరుతో ఇకపై ఉద్యోగ్‌భవన్‌గా నామకరణంచేసేందుకు కూడా కర్ణాటక అసెంబ్లీ తీర్మానించింది. ప్రస్తుతం నారిమన్ పాయింట్‌లో ఈ ఉద్యోగ్‌భవన్ నిర్మాణంలో ఉందని 700 కోట్లతో ఈభవనం నిర్మాణంజరుగుతున్నట్లు మంత్రి ఉదయ్‌సామంత్ తెలిపారు. ఇకపై ప్రతిఏటా ఇచ్చే ఉద్యోగ్‌రత్న అవార్డును రతన్‌టాటా ఉద్యోగరత్న అవార్డుగా పిలుస్తారు. మహారాష్ట్ర భూషణ్ అవార్డు ప్రాతిపదికన ఈ అవార్డును ఏర్పాటుచేసారు.



శుక్రవారం వియెంటియాన్‌లో లావోస్ ప్రధాని సెనెక్సే సిఫాన్‌డోన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## పోలవరానికి రూ.2348 కోట్లు విడుదల: కేంద్రం ఆదేశాలు

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించినట్లుగానే పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర జల శక్తి శాఖ అడ్వాన్స్ నిధులు విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2348 కోట్లు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖాతాకు సర్దుబాటు చేయాలని సీనియర్ జాయింట్ కమిషనర్ డీసీ భట్ దిల్లీలోని ప్రిన్సిపల్ ఎకౌంట్స్ అధికారికి లేఖ రాశారు. రెండు రోజుల కిందట ఆర్థిక శాఖ ఈ నిర్ణయం తీసుకోగా దానికి అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలిచ్చింది. పోలవరం ప్రాజెక్టునిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లోని కంటింజెన్సీ ఫండ్ నుంచి అడ్వాన్సుగా నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. నాబార్డు రుణం ద్వారా కాకుండా కేంద్ర బడ్జెట్‌నుంచే నిధులిస్తున్నారు. దీంతోపాటు మరో రెండు కేటగిరీల కింద కూడా గతంలో చేసిన ప్రాజెక్టు పనులకు కేంద్ర జల శక్తి శాఖ నిధులు రీయింబర్స్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఒక కేటగిరీలో రూ.383.227 కోట్లు మరో కేటగిరీలో రూ.76.463 కోట్లు విడుదల చేస్తూ ఆదేశాలిచ్చింది. దీంతో పోలవరం ప్రాజెక్టు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.2807 కోట్లు విడుదలయ్యాయి. పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్సుగా నిధులిచ్చేందుకు నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం దీనికి కొన్ని షరతులు విధించింది. ప్రస్తుతం ఇచ్చిన రూ.2348 కోట్లలో 75 శాతం నిధులు ఖర్చు చేస్తేనే తదుపరి విడతనిధులు విడుదలచేస్తాం. తదుపరి విడతనిధులు విడుదల చేయాలంటే నిర్దేశిత లక్ష్యాల ప్రకారం పోలవరం నిర్మాణ పనులు జరగాలి. ఆలస్యమైతే స్పష్టమైన కారణాలు గుర్తించాలి. చక్కదిద్దేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అథారిటీ కేంద్ర జల శక్తి శాఖకు తెలియజేయాలి. పోలవరం పనులు పూర్తి చేసేందుకు సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని. కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన ప్రకారం పోలవరం ప్రాజెక్టు సవరించిన నిర్మాణ షెడ్యూల్‌ను ఒప్పందంలో పొందుపర్చాలి. ఇప్పుడిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిధులను ఒప్పందంలో పేర్కొన్న పనులకే వెచ్చించాలి. నిర్దేశిత పనులకే ఆ నిధులు వినియోగించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి పోలవరం ప్రాజెక్టు అథారిటీ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి. వాటిని కేంద్ర జలశక్తిశాఖకు పంపాలి. ఈ నిధులకు సంబంధించిన ఖాతాలు కాగ్ అధికారులకు అందుబాటులో ఉంచాలి. ప్రతి త్రైమాసికంలో ప్రాజెక్టు ఆర్థిక పురోగతిపై కేంద్రానికి అథారిటీ నివేదికలు సమర్పించాలి.

## మూడు కోట్ల మందికి 'చంద్రన్న బీమా'

>> సాయం కోసం బాధిత కుటుంబాలు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాయి. వీటిని పరిష్కరించాలంటే రూ.229 కోట్లు కావాలి. 2021-22 నుంచి 2022-23 మధ్య మూడేళ్లలో సహజ మరణాలు , ప్రమాదశాత్తు మరణించిన వారికి సంబంధించి 13421 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వైఎస్సార్‌బీమాలో కుటుంబంలో సంపాదనపరులైన వారికే బీమా వర్తించేది. చంద్రన్న బీమాలో అలాంటి నిబంధనలు పెట్టడం లేదు. బీపీఎల్ కుటుంబాల్లో 18-70 ఏళ్లలోపు వారందరినీ బీమా పరిధిలోకి తెస్తున్నారు. ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు, సహజ మరణమైతే రూ.2 లక్షలు చెల్లించనున్నారు. వైఎస్సార్ బీమాలో ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు, సహజ మరణంపై రూ. లక్ష చెల్లించేవారు. చంద్రన్న బీమా అమలుకు ఏడాదికి రూ.2800 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గత మూడేళ్లలో దాఖలైన క్లెయిమ్‌ల ఆధారంగా రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీపీఎల్ కుటుంబాల్లో ప్రమాదవశాత్తు మరణించే వారి సంఖ్య 13 వేలు, సహజ మరణాలు 39 వేలు ఉండొచ్చని అంచనావేశారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలకు అనుసంధానించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గనుంది. ఇదే విషయాన్ని కమిటీ ప్రభుత్వానికి సూచించనుంది. 2018-19 లోనూ తెదేపా ప్రభుత్వంలో అమలు చేసిన చంద్రన్న బీమా పథకానికి కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అనుసంధానించడం ద్వారా ప్రజలకు భారీగా లబ్ధి చేకూరింది. ఈ పథకం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేసారు.

## రఘురామ కేసు..ఎట్టకేలకు విచారణకు హాజరైన విజయపాల్

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** నర్సాపురం మాజీ ఎంపి,ఉండి నియోజక వర్గ ప్రస్తుత ఎంఎల్ఏ రఘురామ కృష్ణంరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టారనే అభియోగాలతో నమోదైన కేసులో నిందితుడిగా ఉన్న సిఐడి విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్.విజయపాల్ ఎట్టకేలకు విచారణకు హాజరయ్యారు. గుంటూరు పశ్చిమ డిఎస్పీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో కొన్నాళ్ళుగా పరారీలో ఉన్న విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌నుకొట్టివేస్తూ గతనెల 24న ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తర్వాత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్,జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం..విజయపాల విచారణకు సహకరించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన గుంటూరు పోలీసుల ఎదుట హాజరయ్యారు.

### వారం - వర్జ్యం

తేది : 12-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
నవమి, ఉ.10.59
శ్రవణం తె.4.27
వర్జ్యం : ఉ.9.15-10.47,
దు.ఉ.6.08-7.43
శుభసమయం : ఉ.10.59-11.32
రాహుకాలం - ఉ.9.00-10.30

### వారాఫలం

**మేషం:** ఆర్థికంగా చికాకులు ఎదుర్కొంటారు. ముఖ్యమైన పనులు శ్రమానంతరం పూర్తిచేస్తారు.

**వృషభం:** ఇంటిలో కొంత సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. శక్తి సామర్థ్యాలకు, ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు పొందుతారు.

**మిథునం:** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు చివరిలో దక్కించుకొంటారు.

**కర్కాటకం :** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** ఉద్యోగులు ప్రమోషన్లు పొందుతారు. కళారంగాలవారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** అరుదైన ఆహ్వానాలు అందుతాయి. జీవిత భాగస్వామ్య నుండి ఆస్తి లాభం పొందుతారు.

**వృశ్చికం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగా లలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ఓర్పు, పట్టుదలతో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కోగలరు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**మకరం:** ఆకస్మికంగా డబ్బు చేతి కందుతుంది. జీవితభాగస్వామి సలహాతో గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** కుటుంబంలో ఏర్పడిన చిక్కులు తొలగిపోతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. రుణవత్తిడులు పెరిగి చికాకులుపెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

తేది : 13-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
దశమి ఉ.9.09
ధనిష్ట రా.2.51
వర్జ్యం : ఉ.8.11-9.40
దు.సా.4.18-5.05
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-7.00
రాహుకాలం - సా.4.30-6.00

### వారాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి కొన్ని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మిథునం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**సింహం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకొంటాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కన్య :** విద్యార్థి విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం చాలా అవసరం.

**తుల :** కీలక నిర్ణయాలలో ఆచితూచి మసలుకోండి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. తలచినదొకటి జరిగేది మరొకటిగా ఉంటుంది.

**మకరం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. తొందరపాటు నిర్ణయాలు తగదు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలు డబ్బు అందుతుంది. సోదరుల నుండి శుభవార్తలు.

**మీనం :** సంఘంలో ఆదరణ పొందుతారు. ఉద్యోగాలలో స్వల్ప స్థానచలనం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 11/10/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 077228
2nd Prize Rs.7000/- 16687
3rd Prize Rs.3500/-
26524 37456 53760 58045 64226
75448 76656 85368 86469 97758
4th Prize Rs.200/-
0607 1293 1697 1953 2640
3159 6476 8206 9417 9826
5th Prize Rs.100/-
0454 1123 2140 2988 3399
5278 5616 7643 8943 9523
6th Prize Rs.50/-
0038 1526 3537 5400 7293 8864
0046 1578 3857 5414 7328 8937
0113 1640 3909 5450 7350 8941
0123 1649 4138 5759 7488 8988
0292 1655 4253 5815 7522 9116
0361 1929 4255 5896 7575 9159
0464 1997 4562 6030 7775 9195
0635 2018 4645 6143 8117 9212
0694 2120 4694 6336 8293 9562
0698 2144 4727 6544 8557 9600
0701 2145 4823 6600 8581 9636
0951 2328 4897 6865 8624 9648
1129 2448 5143 7052 8661 9699
1162 2485 5238 7068 8731 9829
1191 2837 5286 7185 8773 9968
1279 3093 5300 7193 8791
1453 3416 5351 7252 8799

**SINGAM SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 915257
2nd Prize Rs.7000/- 39189
3rd Prize Rs.3500/-
02783 23539 27688 37930 54420
54656 68649 83523 92238 97924
4th Prize Rs.200/-
2703 3114 3319 3618 4776
5074 6529 7187 8250 9713
5th Prize Rs.100/-
0432 0972 3898 5184 5531
8818 9238 9324 9732 9971
6th Prize Rs.50/-
0207 1405 3832 5320 7053 8410
0210 1479 4015 5367 7058 8659
0269 1632 4066 5451 7209 8692
0285 1769 4071 5635 7234 8793
0344 1865 4127 5718 7347 8795
0356 2179 4308 5765 7689 8807
0468 2361 4316 5779 7691 8915
0640 2408 4486 5907 7698 8948
0691 2813 4494 6131 7798 9017
0904 2885 4526 6254 7820 9336
0927 2995 4619 6478 7827 9474
0963 3289 4624 6597 8012 9543
1019 3424 4649 6622 8016 9562
1043 3614 4727 6675 8162 9575
1305 3645 4884 6765 8251 9947
1307 3767 4947 6862 8314
1357 3813 5003 7040 8320

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/10/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 913427
2nd Prize Rs.7000/- 44289
3rd Prize Rs.3500/-
27834 37868 45731 49625 55472
60100 65226 74400 84421 97509
4th Prize Rs.200/-
0164 0212 1168 1331 2611
2807 4695 7423 7684 9777
5th Prize Rs.100/-
0503 1766 2366 3407 4252
6920 7097 7259 7771 9333
6th Prize Rs.50/-
0178 2458 3782 4954 6691 8421
0190 2665 3794 4985 6876 8482
0214 2721 3874 5162 6981 8508
0451 2817 3964 5283 7103 8635
0542 2839 4050 5530 7116 8693
0723 3015 4168 5832 7194 8783
0767 3106 4220 6010 7250 8917
0838 3168 4363 6019 7377 9158
1092 3289 4388 6070 7389 9253
1113 3305 4512 6103 7435 9256
1155 3361 4598 6228 7525 9389
1176 3386 4619 6265 7847 9431
1290 3423 4698 6270 7929 9456
1802 3450 4721 6406 7972 9504
1859 3481 4754 6424 8239 9730
2115 3582 4844 6427 8315
2403 3661 4876 6677 8393

**NALLANERAM SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 691536
2nd Prize Rs.7000/- 30064
3rd Prize Rs.3500/-
02222 06828 17002 30821 45352
45467 63319 75823 90856 99649
4th Prize Rs.200/-
1121 1142 3463 3749 4261
4481 4501 4532 7084 8660
5th Prize Rs.100/-
0517 1311 1628 3645 3831
4793 4901 5300 6810 9137
6th Prize Rs.50/-
0076 1859 2727 3880 5831 8144
0376 1934 2764 3956 5834 8266
0412 1939 2813 4170 6124 8274
0455 1962 2938 4177 6359 8610
0601 1973 3295 4273 6453 8769
0640 1986 3349 4360 6538 8782
0766 2029 3359 4485 6570 8784
0777 2076 3435 4869 6718 8811
0819 2095 3522 4968 6832 9178
0937 2101 3679 5188 6869 9332
1122 2109 3701 5265 7059 9387
1348 2221 3767 5289 7370 9478
1445 2237 3809 5395 7669 9496
1667 2268 3828 5401 7718 9851
1707 2411 3836 5442 7774 9905
1737 2510 3840 5478 7930
1791 2549 3854 5794 8077

**KUIL SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 567581
2nd Prize Rs.7000/- 27598
3rd Prize Rs.3500/-
04617 15066 23516 29765 32713
47605 49289 49946 68264 78681
4th Prize Rs.200/-
0021 0704 2598 4757 4967
7735 9093 9383 9728 9745
5th Prize Rs.100/-
2331 3215 3498 4127 4555
6264 7359 8008 8206 9834
6th Prize Rs.50/-
0087 1791 3123 4864 7259 8795
0264 1818 3234 5077 7627 8857
0276 1969 3411 5494 7666 8879
0343 2128 3444 5651 7751 8965
0393 2165 3511 5687 7774 9091
0566 2400 3524 5740 7803 9145
0728 2416 3710 5782 7942 9443
0762 2434 4099 6035 7998 9451
0798 2467 4138 6057 8221 9519
0845 2501 4213 6063 8360 9631
0927 2547 4322 6081 8457 9646
1008 2567 4335 6166 8604 9668
1235 2701 4421 6326 8629 9685
1262 2934 4456 6345 8672 9793
1403 2940 4501 6675 8708 9846
1506 2960 4573 6818 8712
1770 3102 4799 7229 8756

**ROSA SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 796345
2nd Prize Rs.7000/- 56691
3rd Prize Rs.3500/-
06910 20331 26364 28040 47736
64484 75830 86530 91294 91306
4th Prize Rs.200/-
0595 0922 1368 1451 2072
3149 3954 4955 5403 8202
5th Prize Rs.100/-
0042 0369 0472 2374 2582
4170 5114 5252 7460 9775
6th Prize Rs.50/-
0182 2231 3136 4755 6439 8566
0216 2233 3148 5006 6490 8689
0221 2267 3151 5137 6634 8718
0484 2273 3235 5211 6757 8728
0508 2300 3357 5224 6834 8870
0695 2304 3365 5285 6844 9045
0741 2309 3400 5346 6996 9082
0773 2389 3428 5361 7206 9138
0807 2647 3523 5487 7350 9179
0860 2716 3600 5500 7391 9381
1157 2759 3952 5648 7514 9523
1269 2770 3979 5783 7620 9639
1454 2814 4145 5798 7789 9758
1752 2821 4408 5966 7798 9888
1956 2911 4599 6033 7927 9997
1969 2953 4704 6157 8096
1975 3099 4707 6326 8295

**KUMARAN SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 256440
2nd Prize Rs.7000/- 01816
3rd Prize Rs.3500/-
08758 12770 13025 30793 41440
64103 69155 75250 82182 98151
4th Prize Rs.200/-
0451 1342 1891 2120 2615
4149 4334 5433 9063 9772
5th Prize Rs.100/-
0006 0717 0898 3121 4810
6416 7027 7355 7543 9323
6th Prize Rs.50/-
0005 1724 3204 5561 6779 8716
0082 1875 3368 5716 6826 8748
0180 2019 3484 5750 6855 8915
0218 2192 3565 5785 7238 8918
0393 2221 3824 5979 7323 8951
0440 2268 3862 5995 7338 9094
0458 2340 4089 6005 7368 9205
0590 2465 4194 6153 7464 9214
0657 2608 4330 6210 7566 9274
0707 2641 4358 6285 7673 9304
0936 2686 4551 6337 7788 9583
1164 2822 4793 6451 7872 9806
1175 2879 4985 6502 8114 9821
1319 2891 5037 6650 8289 9867
1409 2979 5243 6672 8317 9969
1421 2982 5251 6691 8427
1621 3156 5442 6708 8515

**VISHNU SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 573251
2nd Prize Rs.7000/- 46869
3rd Prize Rs.3500/-
00127 00870 08527 18390 32133
39542 40597 53493 63455 79602
4th Prize Rs.200/-
1562 1611 2146 4297 4370
5839 5862 7459 9369 9911
5th Prize Rs.100/-
2478 3573 4060 4354 4444
4597 5142 5399 5926 8098
6th Prize Rs.50/-
0068 2291 3785 5104 6486 8363
0103 2326 3921 5200 6544 8399
0107 2378 3981 5406 6674 8413
0201 2396 3989 5473 6819 8581
0326 2791 4150 5592 6836 8715
0655 2841 4211 5760 6981 8718
0859 2859 4243 5826 7038 8813
0879 2889 4267 5859 7068 8836
0950 2894 4330 5912 7269 8846
0995 2970 4381 5972 7434 9205
1085 3097 4408 5975 7505 9235
1204 3174 4535 6111 7594 9424
1279 3425 4694 6154 7608 9721
1643 3596 4893 6244 7726 9722
1801 3650 4943 6292 7919 9857
2033 3763 4957 6374 8008
2192 3770 5069 6479 8106

**DEAR SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 329989
2nd Prize Rs.7000/- 44951
3rd Prize Rs.3500/-
06437 13702 40055 45974 59199
62948 67136 70400 95813 96110
4th Prize Rs.200/-
0530 1577 2026 2474 2885
4032 5161 5574 5737 6879
5th Prize Rs.100/-
1032 2499 3589 4108 4247
4869 6834 7301 7445 8844
6th Prize Rs.50/-
0184 2014 4691 5780 7152 8590
0193 2171 4760 5808 7209 8640
0320 2210 4919 5925 7237 8802
0607 2295 4990 5946 7267 8839
0752 2427 5087 5999 7281 8888
0761 2644 5152 6083 7288 8911
0845 3061 5155 6137 7401 8923
0951 3213 5210 6165 7500 9193
0964 3285 5259 6387 7684 9231
1118 3549 5532 6449 7829 9269
1377 3621 5538 6482 7868 9506
1431 3989 5599 6525 8016 9585
1463 4219 5610 6582 8031 9678
1551 4253 5660 6894 8184 9693
1701 4459 5713 6895 8285 9780
1916 4539 5728 6904 8287
1957 4550 5746 7071 8465

**THANGAM SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 141187
2nd Prize Rs.7000/- 06721
3rd Prize Rs.3500/-
03691 10236 11913 14515 23585
24279 27256 38063 75694 80921
4th Prize Rs.200/-
0202 1068 1738 2258 2648
4464 5808 6860 8010 8670
5th Prize Rs.100/-
0187 1818 5854 6070 6180
6515 6564 8148 8732 9387
6th Prize Rs.50/-
0003 1410 2838 5094 6457 8557
0035 1424 2990 5176 6616 8756
0048 1603 3255 5227 6723 8910
0056 1654 3272 5246 6751 9004
0080 1690 3352 5263 6879 9107
0201 1782 3480 5286 6966 9209
0504 1819 3553 5399 6986 9411
0510 1836 3611 5416 7142 9608
0726 1922 3810 5488 7163 9614
0758 2001 4107 5671 7321 9734
0795 2089 4274 5692 7537 9795
0935 2108 4345 5746 7640 9873
0954 2130 4347 5898 7710 9941
1139 2145 4743 5913 7711 9962
1148 2154 4849 6079 7809 9977
1190 2229 4935 6164 8335
1280 2657 4951 6260 8492

**SWARNALAXMI SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 494319
2nd Prize Rs.7000/- 53293
3rd Prize Rs.3500/-
14545 25854 35989 41085 55781
61232 76903 91562 93250 99334
4th Prize Rs.200/-
0712 1601 2116 2286 4655
4881 5242 6828 9793 9876
5th Prize Rs.100/-
0084 0377 0567 4025 5901
7489 8272 8324 9450 9588
6th Prize Rs.50/-
0026 2280 4111 5777 7398 9010
0181 2341 4149 5782 7511 9239
0423 2401 4240 5807 7675 9308
0593 2491 4449 5916 7735 9320
0772 2626 4455 5927 8017 9328
1039 2649 4461 6160 8092 9422
1225 2797 4636 6193 8170 9430
1278 2859 4726 6216 8183 9568
1325 3112 4994 6282 8223 9713
1424 3144 5104 6353 8378 9759
1845 3277 5238 6402 8394 9822
1980 3385 5480 6523 8433 9856
2012 3465 5482 6570 8503 9903
2137 3568 5538 6728 8609 9957
2176 3593 5658 7039 8619 9987
2178 3684 5741 7205 8714
2229 3746 5771 7209 8848

**LION SERIES Dr No:15**
1st Prize Rs.100000/- 836754
2nd Prize Rs.7000/- 87351
3rd Prize Rs.3500/-
14168 29606 31165 54281 57863
63920 68894 73516 79063 94556
4th Prize Rs.200/-
1775 6708 7956 8312 8828
8855 8959 8990 9206 9645
5th Prize Rs.100/-
0428 0937 0964 1216 1489
2336 4718 5282 7899 9057
6th Prize Rs.50/-
0015 1837 3334 4677 6606 8123
0280 1939 3340 4825 6740 8643
0443 1970 3436 4887 6875 8714
0537 1979 3467 4933 6941 8730
0587 2111 3510 5281 7022 8735
0604 2139 3518 5515 7053 8787
0650 2195 3537 5564 7280 8972
0855 2208 3582 5623 7326 9189
0921 2244 3756 5739 7401 9300
0944 2264 3832 5860 7403 9461
1139 2367 3887 6052 7515 9504
1184 2560 3970 6060 7623 9595
1362 2765 4010 6134 7627 9639
1636 2854 4055 6216 7703 9881
1689 2964 4160 6342 7843 9903
1794 3172 4192 6351 8018
1808 3195 4487 6582 8076

# రంగులు, బొమ్మలతో ప్రజాధనం దుర్వినియోగం చేశారు :మంత్రి పార్థసారధి




సచివాలయంలో నూతనంగా తీర్చిదిద్దిన చాంబర్‌లో మంత్రి కొలుసు పార్థసారధిని అధికారులు అభినందిస్తున్న దృశ్యం

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వంద రోజుల పాలనలో ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఏపీ సచివాలయం నాలుగో బ్లాక్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సత్తా చాటేలా ఒకే రోజులో 60 లక్షలకు పైగా పించన్లను పంపిణీ చేయించిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. గత ప్రభుత్వం అన్నింటి పైనా రంగులు , బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును జాగ్రత్తగా కాపాడుతోందని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకువచ్చి లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం జరుగుతోంది. పెట్టుబడిదారులు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వం మేనిఫెస్టో పేరిట దోపిడీ చేసింది. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసింది. అవినీతిని కూడా వ్యవస్థీకృతం చేసిన ఘనత వైకాంగ్రెస్‌పార్టీదన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే రూ.2.5 లక్షల గృహ నిర్మాణ వ్యయాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించింది కూడా ఆ పార్టీనే. రాష్ట్రంలో అందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది. అప్పటి ప్రభుత్వ అనుకూల పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం నిధులు ఇవ్వడంపై విచారణ జరుగుతోంది. ప్రకటనలు ఒకే పత్రికకు ఇచ్చిన అంశంపై కూడా విచారణ చేస్తున్నాం అని కొలుసు పార్థసారథి తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పేదలందరికి మూడేళ్ళలోపే స్వంత పక్కా ఇళ్ళు కట్టించి ఇస్తామన్నారు. మీడియాకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళ స్థలాలు ఇస్తారన్నారు.



## మహిషాసురమర్దనిగా కమలదళాక్షి

**తిరుపతి,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవిని మహిషాసురమర్ధినిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు దత్తాత్రేయమందిరం స్వాములు. నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలోని దత్తాత్రేయమందిరంలో నవరాత్రుల్లో దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని కొలువుదీర్చి, రోజుకో అలంకారంలో దర్శనం కల్పిస్తున్నారు. దత్తాత్రేయమందిరం అర్చకులు ఉదయం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు.



## ప్రజలు సంతోషంగా ఉండాలి

### - శ్రీవారి సేవలో జస్టిస్‌జ్యోతిర్మయి

**తిరుమల,అక్టోబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ పివి జ్యోతిర్మయి తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు చేరుకున్న జడ్జి కుటుంబానికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం ఆలయంలో స్వామివారిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చిన్నకారు రైతుల జీవితాలను మారుస్తున్న ప్రకృతి వ్యవసాయం

### నీతి అయోగ్ ప్రశంసలు

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా ఏపీసీఎన్ఎఫ్ పేరుతో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆదర్శనీయమని ప్రత్యేకించి చిన్న సన్న కారు రైతల జీవనోపాధిని మార్చడానికి ఆర్‌వైఎస్ఎస్ చేస్తున్న కృషిని, సామర్థ్యాన్ని నీతి అయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ ప్రశంసించారు. రాబోయే రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమ విజయాన్ని గమనించడం ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై సంపూర్ణ అవగాహన కోసం నీతి అయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో కూడిన బృందం గురువారం ఏలూరు కృష్ణా జిల్లాలలో పర్యటించింది. తొలుత కృష్ణా జిల్లాలోని టంగుటూరు మండలం, ఆత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ శిక్షణ భవనంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయకుమార్ బృంద సభ్యులకు ఏపీసీఎన్ఎఫ్ గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, సార్వత్రిక సూత్రాలు, అమలుతీరు, లక్ష్యాలు, మోడల్స్ అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యానవన, మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖడైరెక్టర్ ఎస్ డిల్లీరావు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా కోటలో ఆయుధ పూజ

- -16వతరం వచ్చిన పూర్వవైభవం చాటిచెప్పిన ఆచారం
- - తరతరాలు వైభవం తెలిపే పూజ ప్రధాన అంశం
- - తాతలనాటి ఆయుధాలకు శాస్త్రోక్త పూజలు



**బొబ్బిలి:అక్టోబరు11ప్రభాతవార్త:** బొబ్బిలి కోటలో ఆయుధపూజ అంగరంగవైభవంగా 16వ తరం రాజవంశీయులు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బొబ్బిలి కోటలో 16వశతాబ్ధపు బొబ్బిలి యుద్ధం నాటి ఆయుధాలకు ఆంగరంగవైభవంగా బొబ్బిలి యువరాజులు ఇర్‌విఎస్ సుజయ కృష్ణరంగారావు, తమ సోదరుడు, నేటి బొబ్బిలి ఎమ్మెల్యే, ఆర్‌విఎస్‌కెకె రంగారావు ఆల్లుడు తాండ్ర వినీత్ ఆయుధపూజులు నిర్వహించడం ఒక ప్రత్యేక చాటుకొంది. ప్రతి సంవత్సరం ధసరా ముందురోజు ఆయు ధపూజలు చేయడం ఆనవాయితీగా చేసుకొన్న బొబ్బిలి రాజవంశీయిలు,ఈవైభవం చూడదానికి తండోపతండాలుగా ప్రజలు రావడం విశేషం. తాండ్రపాపారాయుడు, మొదలగు పూర్వీకులు బొబ్బిలి యుద్ధంలో వాడు ఆయుధాలకు పూజలు చేయంచడం ఇక్కడ ఉన్న ఆచారం. తండ్రి ఆర్‌వికె రంగారావు, తాత ఆర్ఎస్‌ఆర్‌కె రంగారావు చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ముందుగా కోటలోనించి బంగారు సింహాసం బోయలు తో దర్బార్ మహాలకు మంగళవాయుదా ృలుతో కోళాటాలతో తీసుకు వచ్చి ఈపూజలు నిర్వహంచారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతోమాట్లాడుతూ ఇప్పుడు 16వ తరం వచ్చిందిపూర్వసాప్రదాయికు అనుగుణంగా ఈఆయుద పూజ నిర్వహిస్థామని అన్నారు.ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మాపై రాజకీయంగా విరుచుకు పడినవారికి ఇటీవల నాఎన్నికతో గుణపాఠం ప్రజలు చెప్పారని అన్నారు. 2019లో బొబ్బిలిరాజులు తలోప్రక్క పారిపోతా రన్నదివిన్నాం ఇప్పుడువారికి ప్రజలే గుణపాఠంచెప్పారు.ఈప్రాంతాన్ని నావంతు అభివృద్ధిచేయడానకి కృషిచేస్తానని ఆదేవుని కోరుకోన్నానిఅన్నారు. ఈకార్యక్రమం కుబొబ్బిలి ఆర్‌డిఓ విఎస్ఎస్ రామోహనరావు,డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ కె సతీస్‌కుమార్, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, అలాగే ఉత్సవ మూర్తులును ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు. పౌరోహితులు అర్ధగిరిస్వామి, అలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, నీరంజన్ గురుకుల్, సూరి గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. ఆలయాధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ అభిషేక గురుకుల్ పూజలు నిర్వహించారు.

# విజయనగరం ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు అక్టోబరు 13,14వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేతృత త్వంలో జిల్లా అధికారులు ఇందుకు సంబంధించి ముమ్మరంగా, నిర్విరామంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆ యా వేదికల వద్ద ఏర్పాట్లకు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి ఆ యా వేదికలను, ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా ప్రధాన వేదికైన అయోధ్యా మైదానం చేరుకుని అక్కడి ఏర్పాట్లపై నిర్వాహకులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఉత్సవ ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయి ప్రముఖులు, మంత్రులు హాజరు కానున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొండపల్లి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సంగీత, వినోద కార్యక్రమాలు ఇదే వేదికపై జరుగుతాయి కాబట్టి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవతారని, వారికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. 13వ తేదీ ఉదయం జరిగే ఉత్సవ ప్రారంభ సభకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, 14వ తేదీ సాయంత్రం జరిగే ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హోమ్ మంత్రి అనిత ముఖ్య అతిథులుగా హాజరవుతారని, వీరితో పాటు పలువురు మంత్రులు కూడా ఉత్సవాలకు వస్తారని ఆయన తెలిపారు. అనంతరం మంత్రి కొండపల్లి మాట్లాడుతూ ఈ ఏడాది హాట్ ఎయిర్ బెలూన్, పారా మోటారింగ్ తదితర సాహస ఈవెంట్లు యువత కోసం ఏర్పాటు చేశామని తెలిపారు. యువత వీటిలో ఉత్సాహంగా పాల్గొనేందుకు టిక్కెట్ ధరను మూడు వేల నుంచి రెండు వేలకు తగ్గించామని, పిల్లలకు పదిహేను వందలు మాత్రమే. 12వ తేదీ ఉదయం నుంచే హాట్ ఎయిర్ బెలూన్ షో ప్రారంభమవుతుందన్నారు.



# అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రారంభం

### నైపుణ్యాన్ని వెలికితీసే అవకాశం : కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు

### పేదరికాన్ని తగ్గించడానికి దోహదం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, అక్టోబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి** విజయనగరంలో అఖిల భారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభమైంది. శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, విజయనగరం ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక పెద్ద చెరువు రోడ్డులోని మాన్సాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను కేంద్ర మాజీ మంత్రి, మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మొత్తం 254 స్టాల్స్ ఏర్పాటు చేసి, మన రాష్ట్రంతో పాటు 18 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలు, దుస్తులు, వస్త్రాలు, వివిధ రకాల కలంకారీ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు, గృహోపకరణాలు, మహిళా సంఘాలు సృజనాత్మకతతో సృష్టించిన కళాకృతులను విక్రయానికి ఉంచారు. ఈ ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ మహిళల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహద పడతాయన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు సైతం గౌరవ ప్రదంగా తమ జీవనాన్ని సాగించేందుకు, వారి ఆర్థికాభివృద్ధికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదరికాన్ని తగ్గించేందుకు, మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగామొదటిసారిగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.




ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

## ఘనంగా ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడాకారులకు ఏపీ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని,ఇందు కోసం నూతన పాలసీని అమలు చేస్తామని ఏపీ యువజన ,క్రీడల శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేసారు.చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో యోనెక్స్ సన్ రూస్ కాలగార నాగబాబు మెమోరియల్ వారు ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ 2024 కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బ్యాట్మెంటన్ ఆటల పోటీలను వీక్షించారు. అండర్ 16-17 లో గెలుపొందిన క్రీడాకారులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి శాప్ చైర్మన్ రవి నాయుడు పతకాలు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు ఎక్కువగా క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు.గత ప్రభుత్వంలో క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం లభించలేదన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో క్రీడలను ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## 'దివ్యరథంపై దేవదేవుడు' - ఏడుకొండలపై ప్రతిధ్వనించిన గోవిందనామస్మరణ



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోఎనిమిదవరోజు శుక్రవారం ఉదయం దేవదేవుడు దివ్యరథంపై భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు చివరిఘట్టానికి చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం ఆకాశం నిర్మలంగా....సూర్యకిరణాలు లేలేత ఎరుపురంగులో ప్రసరిస్తుండగా ఏడుకొండల స్వామి ఉత్సవ మూర్తులు భూదేవిశ్రీదేవిసమేత మలయప్ప స్వామి ఉదయం భక్తుల మనోరథాన్ని అధిరోహించాడు. ఆలయం ముందు దివ్యరథం వేచిఉండగా ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నతరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢ వీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా,ఆపదమొక్కులవాడా గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు తిరుమలకొండపై ప్రతిధ్వనించాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. "రథస్తం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే"అనే ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి.ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారధి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. తిరుమాఢవీధులలో రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,టిటిడి సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, ఇంజనీరింగ్, పోలీసు, విజిలెన్స్ సిబ్బంది గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ దివ్యరథోత్సవంలో జీయ్యర్ స్వాములు, టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు, శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.

## ముగిసిన వెంకన్న వాహనసేవలు

### అశ్వవాహనంపై బ్రహ్మండనాయకుడు

**తిరుమల,అక్టోబర్11 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా ఎనిమిదవరోజు శుక్రవారంరాత్రి అశ్వవాహనంపై అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు దర్శనమిచ్చాడు. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ, ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అటనుండి పద్మావతిదేవిని పెళ్ళాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

## గోవిందుని సేవలో తరించిన కళాకారులు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల సప్తగిరులపై శ్రీవేంకటేశ్వరునికి అత్యంత రమణీయంగా తొమ్మిదిరోజులు జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పలురాష్ట్రాలకు చెందిన కళాకారులు దేవదేవుని ముందు భక్తితో ఆడిపాడి పరవశులయ్యారు. తొమ్మిదిరోజులుపాటు జరిగిన వివిధ రకాల వాహనసేవల్లో దేశం నలుమూలల నుండి వచ్చిన కళాకారులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులయ్యారు. ఒకరేమిటి వందలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు కేరళ,కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,గుజరాత్, మధ్యప్రదేశ్,ఒరిస్సా,అస్సాం తదితర రాష్ట్రాల నుండి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలను ప్రదర్శించారు. లక్షలాదిమంది భక్తులనుఆకట్టుకునేలా అద్భుతంగా భక్తిపారవశ్యంతో ప్రదర్శనలిచ్చారు. ఈ అద్భుతమైన కళాకారుల రూపాలు శ్రీలక్ష్మీనరసింహస్వామిగా, శ్రీసీతారామలక్ష్మణులుగా, నాగకన్యలుగా, దేవలోకంలో శ్రీమహావిష్ణువు,రాముడుగా అవతారంలో ఇలా ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శించారు. భక్తిభావంతో స్వామివారి చెంత ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ..ఈ జన్మకు ఇది చాలు స్వామీ అంటూ తన్మయులయ్యారు. టిటిడి అధికారులు వీరికి అన్ని సౌకర్యాలు కల్పించారు.

## నేడు రోజంతా భక్తుల పుణ్యస్నానాలు

### 40వేలమంది సిబ్బందితో అదనపు సేవలు

### ~~టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు, చౌదరి~~

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల ఆఖరుఘట్టంగా(నేటి)శనివారం ఉదయం జరిగే చక్రస్నానమహోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టారు. 40వేలమంది అదనపు సిబ్బందితో భక్తులకు సేవలందించేలా చూస్తామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు.



పరమపవిత్రంగా భావించే ఎన్నో వేలకోట్లతీర్థాలు కలిసే పుష్కరిణిలో భక్తులు చక్రస్నానమహోత్సవ సమయంలోనేగాక రోజంతా పుణ్యస్నానాలాచరించవచ్చని తెలిపారు. తిరుమల దేవునికి జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ వైభవం శనివారం ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనే శ్రీవరాహస్వామి ఆలయం పుష్కరిణిలో జరుగుతుంది. శనివారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు,తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందని, భక్తులు సంయమనంతో స్నానాలాచరించాలని ఇఒ,అదనపు ఇఒ కోరారు.

### ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కడప ఎమ్మెల్యే మాధవ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప ఎమ్మెల్యే రెడెప్ప మాధవ రెడ్డి గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డితో పాటు విచ్చేసిన ఆయన పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు రెడెప్పగారి శ్రీనివాసుల రెడ్డికు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం వీరు రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక శక్తుల్ని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై చర్చించుకున్నారు.

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు, వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ అగస్టిన్

# రాజకీయ 'చక్ర' బంధంలో దేవాలయ వ్యవస్థ!

**అటు తిరుమలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణలోనూ ఎన్నో దేవాలయాలకు పాలక మండళ్లను నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కనీసం ఇప్పుడైనా ఈ నియామకాలు మాత్రం దేవుడిపట్ల నమ్మకం, విశ్వాసం, గౌరవం ఉండడమేకాకుండా ఆచరణలో చూపేవారికే ప్రాధాన్యత ఇవ్వాలి. కుల, మత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు, కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమై అట్టుడికిపోతున్న మానవ హృదయకుహరాల నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నిలిపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన దేవాలయ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలి.**

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తి విశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్య పూజలకు నోచుకోక కనీసం దీపంపెట్టే దిక్కులేక తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో దేవాలయాలు కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవ భక్తిని దుర్వినియోగం చేసే దుస్సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు. గతంలో ఎన్నో విదేశీదాడులను, మరెన్నో ఆటుపోట్లను తట్టుకొన్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీని నివారించుకోలేకపోతున్నారు. ఆస్తులను స్వాహా చేయడమే కాదు, హుండీలకు కన్నం పెడుతున్నారు. వందలాది సంవత్సరాల చరిత్ర గల అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం దేవాలయాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ అవసరం మేరకు పట్టించుకోలేకపోతున్నది. దేవాలయ భూములెన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? వస్తున్నది ఎంత ? తదితర వివరాల విషయంలో స్పష్టత లేదు. దేవుళ్ల భూముల్లో కొన్ని అన్యాక్రాంతమయ్యాయి. తామే వాటి యజమానులమని కొందరు రికార్డులు సృష్టించుకుంటున్నారు. అయితే ఈ విషయంలో మూడేళ్ల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం దేవాలయాలకు దాతలు ఇచ్చిన భూములకు దేవుడే యజమాని అంటూ పూజారి కానీ మరెవరికి ఎలాంటి యాజమాన్యపు హక్కులుండవని స్పష్టమైన తీర్పువెల్లడించింది. ఆలయాల ఆస్తులను కొందరు పూజారులు అనధికారికంగా విక్రయించకుండా ఉండేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ మధ్య ఆదేశాలు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల నుంచి అన్యుల పేర్లను తొలగించాలని రెండు సర్క్యులర్లను మధ్యప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దీనిపై కొందరు ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ విచారించిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఆలయ భూములకు దేవుడే యజమాని అని స్పష్టంగా తీర్పునిచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రికార్డుల్లో ఓనర్‌షిప్ కాలం వద్ద దేవుడి పేరుమాత్రమే ఉండాలని, అలాగే అనుభవదారు కాలంలో కూడా దేవుడి పేరే ఉండాలంటూ తీర్పు చెప్పింది. సుప్రీం తీర్పుకు అనుగుణంగా తెలంగాణలోని అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆలయ భూములకు దేవుడి పేరిట పట్టాదారు పాసుపుస్తకం రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆలయ భూముల పరిరక్షణ కోసం వాటిని ధరణి వెబ్‌సైట్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో చేర్చాలని అప్పటి గుళ్ల మంత్రి

దామెర్ల సాయిబాబ

ఆదేశాలు జారీచేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా అన్యాక్రాంతమైన దేవుళ్ల భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. దాదాపు మూడువేల ఎకరాలవరకు దేవాదాయశాఖ అధికారులు భూమిని స్వాధీనం చేసుకొన్నట్టు సమాచారం. ఆ తరువాత ఎందుకోఏమోకానీ ఆ కార్యక్రమం ఆగిపోయింది. వాస్తవంగా చూసినా దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో మన పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పరిచారు. ఎలాంటి జీత భత్యాలు, లాభాపేక్ష ఆశించకుండా దేవుని సేవలో తరించాలనుకునే ఆశయాలున్నవారిని, భూవిరాళాలు సమర్పించుకున్న వారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారు ఎంతో నీతినియమాలు, నియమనిష్టలతో, భక్తివిశ్వాసాలతో సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా అనుసరణీయంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపై కూడా పడింది. వ్యక్తిగత గుణాలు, దైవ చింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను, కార్యకర్తలను ధర్మకర్తల మండలిలో నింపడం ఆరంభమైనప్పటి నుంచి ఆలయవ్యవస్థ భ్రష్టు పట్టిందని చెప్పొచ్చు. చిన్న, పెద్ద దేవాలయాలని తేడా లేకుండా దాదాపు అన్నింటిలోనూ ఈ సంప్రదాయమే కొనసాగుతున్నదని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని తమ పరపతిని పెంచుకునేవారు కొందరు అయితే మరికొందరు ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. దేవుని భూములను ఆక్రమించుకొని స్వాహా చేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వమే దేవుళ్ల భూములను కేటాయిస్తున్నది. నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించడం లేదు. అదే ప్రైవేట్ వ్యక్తులు అయితే కోర్టును ఆశ్రయించి వడ్డీతోసహా వసూలు చేసుకుంటారు. కనీసం ఎప్పుడు చెల్లిస్తారనే ధైర్యం చేసే నాథుడు కూడా లేకుండాపోతున్నాడు. భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారిపడుతున్నాయి. హుండీల్లో కూడా చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకు అది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థకానీ వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. ఇప్పుడు తాజాగా అత్యంత పవిత్రమైన తిరుమలేశుని ప్రసాదం 'లడ్డూ'లో కల్తీ జరిగిందనే వార్తలు భక్తుల హృదయాలను కలచివేస్తున్నాయి. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో విచారణ ఆరంభమైంది. ఇక తిరుమలతోపాటు అనేక దేవాలయాల్లో విఐపిల సంస్కృతి రానురాను పెరిగిపోతున్నది. ఫలితంగా సామాన్యభక్తుల ఇక్కట్లు పెరిగిపోతున్నాయి. 'ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భరిస్తాం, మరెన్ని కష్టాలైనాఓర్చుకుంటాం, మేము కోరేది ఒక్కటే క్షణకాలం స్వామి దివ్యమంగళ రూపాన్ని కన్నులారా సందర్శించే భాగ్యాన్ని కల్పించండి, అదే పదివేలు, ఎందుకు వచ్చారన్నట్లు స్వామిని ఆ క్షణం కూడా దర్శించుకోకుండా నెట్టివేయకండి అన్నదే భక్తుల అభ్యర్థన. అది ఎంతవరకు పాటిస్తున్నారో,ఏ భక్తుడిని అడిగినా చెప్తారు. ధర్మకర్తలే కాదు, కొందరు అధికారులు కూడా విఐపిల సేవల్లో తరిస్తున్నారు. ధర్మకర్తలు, సలహాదారులసంఖ్యపెరిగే కొద్దీ విఐపిల సంఖ్య పెరుగుతుందనేది తిరుమలలో కన్పిస్తున్న సత్యం. ఈ పదవులను ఉపయోగించుకొని సొమ్ము చేసుకునే పెద్దలుకూడా లేకపోలేదు. మరొకపక్క రోజురోజుకు భక్తులు పెరిగిపోతున్నారు. అందుకు ఎన్నోకారణాలున్నాయి. మానవుడు నిత్యం జీవనపోరాటంలో ఏదో విధమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాడు. కోరికలు పెరిగేకొద్దీ మనశ్శాంతి కరవు కాక తప్పదు. వారివారి స్థాయినిబట్టి, అవసరాలను బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. దీంతో తమ సమస్యలకు కొంతవరకైనా పరిష్కారం లభించి ప్రశాంతత దొరుకుతుందనే ఆశతో ఆధ్యాత్మిక, భక్తివైపుమొగ్గు చూపుతున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు దళారులు ఎక్కడికక్కడ పుట్టుకొస్తున్నారు. అంతేకాదు పాలకులు కూడా ఈ ధర్మకర్తల మండలిని నియమించేటప్పుడు వారి గత, ప్రస్తుత చరిత్రలు పరిశీలించి, వారికి దేవునిపై ఉన్న భక్తి శ్రద్ధలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎంతో అనుభవం ఉంది. అందులోనూ తిరుమల దేవునిగూర్చి ఆయనకు వేరొకరు చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా ఆలయ ఆస్తులను, భక్తి శ్రద్ధలతోదేవుళ్లకు ప్రజలు సమర్పించే కానుకలను, కాపాడే శక్తి సామర్థ్యాలతో పాటు, దేవుళ్లపై మన శాస్త్రాలు, ధర్మాలపై విశ్వాసం ఉన్న వ్యక్తులనే ఎంపిక చేయాలి. ఏదిఏమైనా ఆ పార్టీ, ఈపార్టీ అనికాదు. అందరూ కలిసి 'దేవాలయ వ్యవస్థను పతనం అంచునకు తీసుకుపోతున్నారేమోననిపిస్తున్నది. అటు తిరుమలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో దేవాలయాలకు పాలక మండళ్లను నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కనీసం ఇప్పుడైనా ఈ నియామకాలు మాత్రం దేవుడి పట్లనమ్మకం, విశ్వాసం, గౌరవం ఉండడమేకాకుండా ఆచరణలో చూపేవారికే ప్రాధాన్యత ఇవ్వాలి. కుల, మత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నర విపరీత ఆలోచనావిధానాలు, కక్షలు, కార్పణ్యాలు స్వార్థంతో అతలాకుతలమై అట్టుడికిపోతున్న మానవ హృదయ కుహరాల నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నిలిపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన దేవాలయ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలి. ●

## ఒక్క మాట

# కాలుష్య కాసారంలో ప్రజారోగ్యం

కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు చేస్తున్నా మరెన్నో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలైపోతున్న వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ సమస్యను పరిష్కరించడంలో ఇలానే జాప్యం చేస్తే కాలుష్యం కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు ప్రకటించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్య కాసారాల్లో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగానే మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. ఇవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో అటునీటి కాలుష్యం, ఇటు వాయుకాలుష్యం అదుపు తప్పిపోయిందనే చెప్పొచ్చు. ఇప్పుడు నగరాల విస్తరణ ఊహాకందనంతగా పెరిగిపోతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా నగరాలు విస్తరిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడువందల కోట్లకుపైగా చేరుకుంటుందని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రపంచ భూభాగంలో నగరాల వైశాల్యం కేవలం రెండు, మూడు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూల దేశీయ ఉత్పత్తిలో అరవైశాతం ఆరు వందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. ఇందుకు వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా గ్రామీణ ప్రాంతాన్ని వ్యవసాయరంగం అతలాకుతలం చేస్తున్నది. వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు ఇరవైఎనిమిది కోట్లు ఉంటే ఇప్పుడది నలభై కోట్లకు చేరుకున్నది. 2005లో ప్రారంభించిన జవహర్ లాల్‌నెహ్రూ జాతీయ నవీకరణ కార్యక్రమం కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికీ పెరుగుతున్న అవసరాలు జనాభాను అందుకోలేకపోతున్నాయి. మురికివాడల నిర్మూలన ఒకపక్క భారీ ఎత్తున నిధులు వెచ్చించి ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క అంతకు రెట్టింపుస్థాయిలో కొత్తకొత్త కాలనీలు, మురికివాడలు విస్తరించిపోతున్నాయి. ప్రధానంగా చిన్న నీటి వనరుల ఆక్రమణలు పెరిగి చివరకు అవిమురికి నీరు కేంద్రాలుగా మారిపోయాయి. భారత్‌లోని ఆరుమెట్రో నగరాల్లో పర్యావరణ, గాలి, నీటి నాణ్యత, అటవీవిస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్తనిర్వహణ ప్రాతిపదికపై సర్వే నిర్వహిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది. వాయుకాలుష్యం నగరాలను చుట్టుముడుతున్నది. చలికాలం వస్తున్నదంటే ముఖ్యంగా ఢిల్లీ లాంటి నగరాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. వారాల తరబడి పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఢిల్లీయేకాదు కోల్‌కతా, ముంబాయి, చెన్నైలలో కాలుష్య తీవ్రత ప్రమాదకర స్థాయిలో ఉంది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యంతారస్థాయికి చేరుకున్నట్లు బయటపడింది. నిర్మాణ రంగంవల్ల పీల్చే గాలిలో అధిక శాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలో వాయుకాలుష్యానికి నీటికాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగర పరిసరాలలోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డుఅదుపు లేకుండాపోయింది. ముఖ్యంగా విషపూరితమైన రసాయన కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీపరివాహకప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. దీని నుంచి బయటపడేందుకు తెలంగాణ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టబోతున్నది. వాస్తవంగా చూస్తే ఈ కాలుష్యం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య రోజుకింత జటిలంగా మారుతున్నది. హైదరాబాద్ నగర పరిధిలో అధికశాతం వ్యర్థజలాలను శుద్ధి చేయకుండానే మూసీలోకి వదులుతున్నారు. నగరంలో దాదాపు ముప్పై లక్షల వరకు ఇండ్లు ఉంటే అందులో మూడోవంతు ఇళ్లకు కూడా డ్రైనేజీ సౌకర్యం లేదనే చెప్పొచ్చు. నేరుగా డ్రైనేజీ అంతా మూసీలో కలిసిపోతున్నది. ముఖ్యంగా వర్షాకాలంలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతున్నది. నీరు ప్రవహిస్తున్న కాలుష్య నియంత్రణ మండలి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కేంద్ర పర్యావరణశాఖ ఉత్తర్వులు కూడా కొందరు పారిశ్రామికవేత్తలు ఖాతరు చేయడం లేదు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు దేశంలోని అనేక నగరాలు, పట్టణాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ముఖ్యంగా ఈ కాలుష్యం మనిషి మనుగడనే ప్రశ్నార్థం చేస్తున్నది. ఇప్పటికైనా పాలకులు కాలుష్యనివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

> పేరు ప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి కానీ తలకెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

> న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



ఆల్బర్ట్‌కామూ

# యుద్ధాలతో దేశాల ప్రగతి అసాధ్యం

కనుమ ఎల్లారెడ్డి

గాజాలో జరుగుతున్న మారణకాండ రోజురోజుకు ఉధృతం అవుతోంది. హమాస్, ఇజ్రాయెల్ పట్టు వీడటం లేదు. పది నెలలుగా భీకర సమరం సాగుతోంది. ఇజ్రాయెల్ కనికరం చూపడం లేదు. ఎంత మంది పౌరులు మరణించారో లెక్క లేదు. ముఖ్యంగా పసి పిల్లల ఆక్రనందనలు, ఆకలి కేకలు విన్న దేశాలు చర్చలతో ఇజ్రాయెల్ మనసు కరుగుతుందని అందరూ ఆశించారు. అందునిమిత్తం హమాస్, ఇజ్రాయెల్ మధ్య శాంతి విలసిల్లాలని, కాల్పులు విరమించాలని, హమాస్ చెరలోని బందీలు విముక్తి కొరకు మూడు దేశాలు ఈజిప్ట్ రాజధాని కైరోలో సమావేశమై చర్చలు జరిపాయి. అయితే హమాస్, ఇజ్రాయెల్ తమ పట్టు వీడలేదు. ఎటువంటి 'రాజీ' ప్రతిపాదన జరగలేదు. దేశాల నేతలు సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ దిశలో ఈదేశాల ప్రయత్నాలను చివరివరకు కొనసాగిస్తామని బందీల విడుదల, కాల్పుల విరమణ అనే అంశంపై మళ్లీ కైరోలోనే సమావేశం అయి ఒక పరిష్కారం కనుగొంటామని, మా చర్చలు ఇరువురికి ఆమోదయోగ్యంగా ఉంటాయని మూడు దేశాల నేతలు చెప్పారు. గత నెలలో నాలుగు రోజులు ఈ సమావేశాలు జరిగాయి. ఈ చర్చలు చాలా ఆశాభావంగా, నిర్మాణాత్మకంగా సాగాయి. అయితే ఇజ్రాయెల్‌పై లెబనాన్ ప్రతికార్చేతో రగిలిపోతోంది. లెబనాన్‌లోని మిలిటెంట్ దళం హెజ్‌బుల్లా మధ్యపోరు భీకరమైంది. ఇది ఇలాఉంటే ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై ప్రతికారం తీర్చుకుని తీరుతామని, ఇజ్రాయెల్‌పై మా వైఖరి మారదని, ఇజ్రాయెల్‌ను అస్థిర పరిచే వరకు దాడులతో మా చర్యలు ఉంటాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగీ పేర్కొనడం చూస్తే యుద్ధం ఇంకా ముగియలేదని, అందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామని ఇరాన్‌కు మరోసారి మా బలం చూపిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతనాహ్యు ప్రకటించారు. టెహరాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడికి మేము కూడా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై హమాస్, లెబనాన్, ఇరాన్ మూడు కూడా దాడి చేసే యోచనలో ఉన్నాయి. మరి అమెరికా, ఈజిప్ట్, ఖతార్ దేశాల సయోధ్య ఏ మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి. ఇప్పుడు ఇజ్రాయెల్ పరిస్థితి ఏ నిర్ణయం తీసుకుంటుందో దానికే తెలియాలి. ముఖ్యంగా అది ఇరాన్ దాడి తట్టుకుని నిలబడుతుందా అనేది ప్రశ్నగా మిగిలింది. హమాస్ ఊరికినే ఉన్నా ఇజ్రాయెల్ మాత్రం హమాస్‌ను అంతం చేయాలి అనే తలంపుతోనే ఉంది. హమాస్‌కు ఇప్పుడు మంచి సమయం దొరికినట్లు అయింది. లెబనాన్, ఇరాన్ దేశాలు ఇజ్రాయెల్‌పై దాడి చేస్తాయని, గాజాలో ఇక కాల్పులు ఉండవని హమాస్ భావిస్తోంది. నెతన్యాహు మాత్రం మా ప్రణాళిక ప్రకారంమాకు ఎవరిపై ఎప్పుడు దాడి చేయాలో తెలుసు అనే దృక్పథంపై ఉంది. అగ్రదేశం అమెరికా ఇజ్రాయెల్‌కే మద్దతుగా కనపడుతోంది. మూడు దేశాల చర్చలు ఫలవంతం కావాలి అంటే ఇజ్రాయెల్‌లో మార్పు రావాలి. అది నేతన్యాహులో ఉంది అనేది ప్రశ్న. నేతన్యాహు మాత్రం దాడికే అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. లెబనాన్ విషయం పక్కన పెడితే ఇరాన్‌ను తక్కువ అంచనా వేయకూడదు. ఇప్పుడే శాంతిసంస్థ ఐక్యరాజ్య సమితి కూడా రంగంలోకి దిగాలి. లేకపోతే పశ్చిమ ఆసియా తీవ్ర ఉద్రిక్తత ఎదుర్కొంటుంది. మూడు దేశాలు ముందుగా ఇజ్రాయెల్‌ను ఒప్పించాలి. తర్వాత లెబనాన్, ఇరాన్ దేశాలతో ఆ దేశాలే చర్చలు మొదలు పెట్టాలి. చర్చలు జరుగుతున్నప్పుడు ఎవరూ కూడా కవ్వింపు చర్యలకు పాల్పడకూడదు. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు మానవతా దృక్పథంగా సహకార దిశలో పయనించాలి. ఇజ్రాయెల్ కాల్పులు ఆపితే సగం యుద్ధం ఆగినట్లే. తద్వారా లెబనాన్ ఇరాన్ దేశాలతోకూడా ఇజ్రాయెల్ సహకారం అందించాలి. ప్రతికారాలు, పగలు ప్రస్తుత దేశానికి కూడా మంచిది కాదు. మీరు సయోధ్యకు సహకరించకుంటే దేశాలపై పౌర నివాసాలపై దాడి చేయకూడదు. మీకుయుద్ధం అంటే అంత ఉబలాటమేఉంటే ఈ నిర్జన ప్రదేశంఎంచుకోండి, అక్కడ ఎవరూ నివాసం ఉండరు. ప్రాణనష్టం, దేశాల భవనాలు కూలిపోవు. అక్కడ పరస్పరం దాడులు చేసుకుంటే ఎవరిదిపైచేయో తెలుతుంది అంతేకాని పౌర నివాసాలపై ముఖ్యమైన క్షేత్రాలపై దాడి చేసి ఎందుకు అస్థిరపరుస్తారు. ఆయా దేశాధినేతలు ఆలోచించాలి. భవిష్యత్‌లో ఏ దేశమైనా ఇంకో దేశంపై దాడి చేయాలి అంటే ఓ నిర్జన ప్రదేశం ఎంచుకుని బలాబలాలు తేల్చుకోవాలి. అమాయక ప్రజలను ఎందుకు బలి తీసుకుంటారు. ఇక దేశాలు ఎప్పుడు ప్రగతి సాధిస్తాయి? ఇది రష్యా, ఉక్రెయిన్ దేశాలకు కూడా వర్తిస్తుంది. ఇప్పటికే గాజాలో ఉక్రెయిన్, రష్యా, ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్ దేశాలు చాలా నష్టపోయాయి. ఆ దేశాల పౌరులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రజలకోసం ప్రభుత్వం అనే విధంగా ఉండాలి కాని ఇటువంటి దాడులు, కాల్పులతో కాదు. ●

# ప్రజావాక్కు



### వైద్య టెస్టులకు అధిక బిల్లులు?

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు హాస్పిటలలో వైద్య పరీక్షలకు వేల వేల రూపాయలను వసూలు చేస్తున్నారు. రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, ఇతర వైద్యపరీక్షలకు అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఏ వైద్యపరీక్షలకు ఎంత ఫీజులు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించాలి. ప్రతి వైద్యపరీక్షలకు తప్పనిసరిగా రసీదులను ఇచ్చే విధంగా ప్రతి డాక్టర్‌కు ఆదేశాలు జారీ చేయాలి. ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన వారికి వేలు, లక్షలలో బిల్లులు వేయడం వలన ఆర్థికభారం ఏర్పడుతుంది. ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని వైద్య టెస్టులకు సంబంధించిన పరికరాలు ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. వైద్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు.

-రాపాక రవీందర్, జనగాం

### పెచ్చుమీరుతున్న మృగజాతులు

ఎన్ని చట్టాలు ఉన్నా, కొత్త చట్టాలు వస్తున్నాఎన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఉన్నా సత్వర న్యాయానికి నోచుకోని ఎన్నో అత్యాచారాలు ఎన్నో హత్యలుఎన్నో కనుమరుగవుతున్న ఆత్మహత్యలు మనం చూస్తున్నాం. చదువుకున్న క్రూర మృగజాతులు మనుషులలో పెచ్చు మీరిపోతున్నారు. ప్రతీ దారుణ సంఘటనలలో రాజకీయ, వ్యాపార, కుల, మత, ప్రాంతీయ, అభిమానాలుపెరిగిపోయి దారుణంగా హింసకు గురై వారి తల్లిదండ్రుల బాధ్యత న్యాయం కోసంపోరాటం ఎంత దారుణంగా ఉంటుందో ఆ భగవంతునికే ఎరుక. దేశం అంతా ఒక్కటై కూస్తున్నా పట్టించుకోని తీరు మన పాలకులకు తగదు. ఒక్కసారి ప్రతీ భారతీయుడు తన కుటుంబానికి ఇది జరిగితే అన్న ఆలోచన వచ్చి చలిస్తే వాడు మనిషి.

- ఎం.సురేష్‌కుమార్, కర్నూలు

### పేదలకు ఇళ్ల పంపిణీ ఎప్పుడు?

చింతకుంట, ఆరెపల్లి, కమానపూర్, బహుపేట డబుల్ బెడ్రూం ఇండ్ల తాళాలు వేసినవి పగులగొట్టి వేరే వాళ్లు అక్రమంగా ప్రవేశించారు. కొన్ని ఇండ్ల కిటికీలను దొంగిలించారు. ఈ ఇండ్లు పేదవారికి ఎప్పుడు కేటాయిస్తారని బీద ప్రజలు కళ్లల్లో ఒత్తులు వేసుకొని తమకు ఇండ్లు కేటాయించాలని ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా ఇప్పటివరకు ఇండ్ల పంపిణీ చేయడం లేదు.

-కె.రామారావు, నల్గొండ

### అడవుల విస్తరణ లక్ష్యం ఏమైనట్టు?

హైదరాబాద్ పట్టణానికి ఊపిరి అందించే దామగుండంను అభివృద్ధి పేరుతో చిదిమేస్తుంటే అడవులను 33 శాతానికి పెంచాలనే లక్ష్యం ఎలాతీరుతుంది. 230కోట్ల మొక్కలు నాటాలని స్ఫూర్తి పెట్టుకున్నారు కదా మరి ఆ స్ఫూర్తి ఆ సంపద అంత మూసీలో పడినట్లేనా? నాలుగో సిటీ అంతర్థాతం ఇదేనా? స్వచ్ఛమైన గాలి పీల్చడం కూడా మానవుల ప్రాథమిక హక్కు అని హైకోర్టు చెప్పింది కదా. ఆ మాటలు కూడా పట్టించుకోరా. ఏ ప్రభుత్వం ఏం మనుషుల ప్రాణాలను పరోక్షంగా తీసివేసే అభివృద్ధి అవసరమా?

-భారత అవినాష్, జనగామ

### రైళ్ల సంఖ్యను పెంచాలి

చాలా రూట్‌లలో అరకొరరైళ్లఉన్నాయి. ఎన్ని రైళ్లు ఉన్నాయో వేళ్లపై లెక్కించవచ్చు. సామాన్యుడు కోరుకునే రైళ్ల ప్రయాణం కలగా మిగిలిపోతుంది. దగ్గరలో ఉండే జంక్షన్‌ల నుంచి రైళ్లను నడుపుటకు చర్యలు తీసుకోవాలి. ఇంకా కొన్ని పేరు ప్రఖ్యాతులు ఉన్నటువంటి స్టేషన్‌లకు సింగల్ లైన్ మాత్రమే ఉంది. అలాంటి స్టేషన్‌లను జంక్షన్‌లకు సింగల్ లైన్ మాత్రమే ఉంది. అలాంటి స్టేషన్‌లను జంక్షన్‌లుగామార్చాలి. జంక్షన్‌లుగా మార్చడంతో ఉపాధిఅవకాశాలు పెరుగుతాయి. అధునాతన సాంకేతిక రైళ్లనునడుపుతున్న రైల్వేశాఖస్టేషన్‌లనుజంక్షన్‌లుగా మార్చాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### కార్యాలయాల్లో భద్రతను పెంచాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పత్రాలను కాల్చివేసే సంఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. ఈ సంఘటనలు ప్రధానంగా రాజకీయ ప్రేరేపిత, ఇతర కారణాల వల్ల జరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవల విజయవాడలోని ఒక మున్సిపల్ కార్యాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని కీలక పత్రాలు కాలిపోవడంతో ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. కర్నూలులోని రెవెన్యూ కార్యాలయంలో దాడి జరిగిన ఘటనలో పలు కీలక పత్రాలు దగ్ధమయ్యాయి. ఇలాంటి సంఘటనలను నిరోధించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. సంఘ విద్రోహక శక్తులపై పోలీసు శాఖ, ఇతర నిఘా సంస్థలు దృష్టిని మరింత కేంద్రీకరించాలి. ఈ సంఘటనల్లో పాల్గొన్న వ్యక్తులపై సత్వరమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

-కె.రామనాథమ్, విశాఖపట్నం

# విదేశీ మారక నిల్వల వినియోగంలో భారత్ స్థానమెక్కడ?

డాక్టర్ పి.ఎస్.చారి

ఇవలి కాలంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతూ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయి. సంవత్సరాలుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెరుగుదల, సమాచార సాంకేతికత, సేవా ఎగుమతుల్లో వృద్ధి, వివేకవంతమైన ఆర్థిక విధానాలతో సహా వివిధ అంశాలతో భారతదేశం విదేశీ మారకద్రవ్య నిల్వలు నడపబడుతున్నాయి. భారతదేశంలో విదేశీ మారక నిల్వలు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాచే నిర్వహించబడుతాయి. రిజర్వుబ్యాంకు విదేశీ కరెన్సీ ఆస్తులు, రిజర్వు బ్యాంకు ఆధీనంలో ఉన్న బంగారం, భారత ప్రభుత్వం ప్రత్యేక డ్రాయింగ్ రైట్స్, అంతర్జాతీయ ద్రవ్యనిధి రిజర్వు ట్రాంచ్‌పొజిషన్ కలిపి భారతదేశం స్థూల విదేశీ మారక నిల్వలను సూచిస్తాయి. విదేశీ మారక నిల్వలు ప్రాథమికంగా జాతీయ కరెన్సీని స్థిరీకరించడానికి, అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి, దిగుమతుల కోసం చెల్లించడానికి వాణిజ్య నిల్వలను నిర్వహించడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తారు. విదేశీ మారక నిల్వలలో హెచ్చుతగ్గులు కరెన్సీ మార్కెట్ జోక్యాలు, వాణిజ్య బ్యాలెన్స్ మార్పులు, రుణ చెల్లింపులు, ఆర్థిక విధానాలు, షరతులు, స్పెక్యులేషన్ మొదలైన అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. ప్రపంచంలో చైనా 3,316,400 మిలియన్ అమెరికా డాలర్లతో విదేశీ మారక నిల్వలను కలిగి మొదటిస్థానంలో ఉంది. 1,235,700 మిలియన్‌లతో జపాన్ రెండవస్థానంలో ఉంది. 802,438 మిలియన్ అమెరికా డాలర్లతో స్విట్జర్లాండ్ మూడవ స్థానంలో ఉంది. భారతదేశం 27 సెప్టెంబరు 2024 నాటికి 704,885 మిలియన్ అమెరికా డాలర్లతో నాల్గవస్థానంలో ఉంది. 1951లో భారత్‌లో విదేశీ మారకద్రవ్య నిల్వలు 2.16 బిలియన్ డాలర్లు మాత్రమే. 1960 నాటికి ఫారెక్స్ నిల్వలు కేవలం 8.6 వారాల దిగుమతులు మాత్రమే సరిపోయేవిధంగా ఉండేవి. 1980లో భారతదేశం వద్ద ఏడు బిలియన్ల అమెరికా విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. ఆ సమయంలో చైనా కలిగి ఉన్నదాని కంటే రెట్టింపు స్థాయిలో ఉన్నాయి. 1990లో ఫారెక్స్ నిల్వలు కేవలం 4.8 వారాల దిగుమతులను కవర్ చేశాయి. భారతదేశ విదేశీ



మారకద్రవ్య నిల్వలు 2004లో మాత్రమే 100 అమెరికా బిలియన్ల మైలురాయిని చేరుకున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 22శాతం క్షీణత కారణంగా 2009 ఆర్థిక సంవత్సరంలో స్పాట్ మార్కెట్‌లలో భారతదేశం 35 బిలియన్ల మేరకు అమెరికా డాలర్లను విక్రయించవలసి వచ్చింది. అదే ఆర్థిక సంవత్సరంలో 2009లో భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి 6.7 అమెరికా బిలియన్ల డాలర్ల విలువైన 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2020 జూన్‌లో భారతదేశ విదేశీ మారక నిల్వలు మొదటిసారిగా 500 అమెరికా డాలర్ల బిలియన్ల మార్కును అధిగమించాయి. 2021 జూన్‌లో భారతదేశ విదేశీ మారక నిల్వలు మొదటిసారిగా అమెరికా డాలర్ల బిలియన్ల 600 బిలియన్ల మార్కును అధిగమించాయి. భారతదేశం మొత్తం ఫారెక్స్ నిల్వలు 8 సెప్టెంబర్ 2021న 642.453 అమెరికాడాలర్ల బిలియన్ల ఆల్ టైమ్ గరిష్టస్థాయిని తాకాయి. 2023 సెప్టెంబరు 8నాటికి నిల్వలు 598.89 అమెరికా డాలర్ల బిలియన్లకు క్షీణించాయి. 2024మార్చిలో 642.63 బిలియన్ల అమెరికా డాలర్లకి చేరాయి. 2024 సెప్టెంబరు 27న 704.89 బిలియన్ల అమెరికా డాలర్ల ఆల్‌టైమ్ గరిష్టస్థాయిని తాకాయి. మార్చి 2025 నాటికి నిల్వలు 745-750 అమెరికా డాలర్ల బిలియన్లకు చేరుకోవచ్చని అంచనా. భారతదేశం విదేశీ మారక నిల్వలు ఇప్పుడు ఒక సంవత్సరం అంచనా దిగుమతులకు సరిపోతాయి. ఈ సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగా ఉంది. కానీ రష్యా, ఉక్రెయిన్ మధ్యయుద్ధాలు, పశ్చిమాసియాలోయుద్ధం, విదేశీ మారకపు రేట్లు, ద్రవ్యోల్బణం రేట్లు, వాతావరణ అత్యవసర పరిస్థితులు మొదలైన వివిధ అంశాలు ఇప్పుడు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల విదేశీ మారక ద్రవ్యనిల్వల నిరంతర పెరుగుదల కోసం అభివృద్ధి వ్యూహాలను అనుసరించాలి. ఎగుమతులను ప్రోత్సహించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటకాన్ని పెంచడం, ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపరచడం, ప్రభావవంతమైన ద్రవ్య విధానం, విదేశీ రుణ నిర్వహణ, వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం, విదేశీ కరెన్సీ లావాదేవీల్లో పాల్గొనడం వంటివ్యూహాలను అమలు చేయడంద్వారా దేశాలు తమ విదేశీ మారక నిల్వలను పెంచుకోవచ్చు. తమ ఆర్థిక వ్యవస్థలను మెరుగ్గా రక్షించుకోవచ్చు. మొత్తం మీద, పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని పెంపొందించడానికి, ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకొని స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బలమైన విదేశీ మారక నిల్వలు అవసరం. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆప్ మద్దతు

## ఇండియాకూటమి తీరువల్లనే హర్యానాలో ఓటమి



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** హర్యానా ఎన్నికల్లో జరిగిన పార్టీ సీట్లకేటాయింపు వివాదంతో రెండు పార్టీలు ఘోరంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఆప్ కాంగ్రెస్ పార్టీలమధ్య ఈ వివాదం ఇప్పటికీ నలుగుతూనే ఉంది. దీనితో కేజ్రీవాల్ పార్టీ ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో బోణీచేయడంతో ఆ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతివ్వాలని నిర్ణయించింది. దోడా నియోజకవర్గం నుంచి మెహరాజ్ మాలిక్ ఏకైక ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇప్పటికే నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఓమర్ అబ్దుల్లాకు మద్దతుపలికారు. 90 మంది సభ్యులున్న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో మెజార్టీ మార్కు సాధించాలంటే 46 మంది అవసరం అవుతారు. ఇప్పటికే ఓమర్ మెజార్టీ మార్కును దాటుకున్నారు. ఎన్సీ సొంతంగా 42స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ గతంకంటే అధ్వాన్నంగా పనితీరు చూపించింది. గతంలో 12 స్థానాలు గెలుచుకుంటే ఈసారి ఆరుస్థానాలకే పరిమితం అయింది. దీనిపై ఇండియా కూటమి మిత్రపక్షాల నుంచి కూడా తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంది. కూటమి మిత్రపక్షం థాకరే శివసేన కాంగ్రెస్ హర్యానా ఓటమిని సమీక్షించుకోవాలని కోరారు. రాష్ట్రనేత భూపేందర్ హూడా నాయకత్వం పనిచేయకపోవడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే హర్యానాలో సీట్ల పంపకాలు తెగనందువల్లనే హర్యానాలో కాంగ్రెస్ ఓటమి పాలయిందని మండిపడ్డారు. ఇటు ఆప్‌తోను అటు సమాజ్‌వాదిపార్టీతోను పొత్తులకు రాకపోవడంవల్లనే పార్టీ ఓటమి పాలయిందన్నారు. మహారాష్ట్రపార్టీలో కూడా ఇదే విధంగా కుమ్ములాటలున్నాయని వాదించింది. ఇపుడు అదే తీరును మహారాష్ట్రలో అనుసరిస్తోంది. శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీ, శరద్‌పవార్ ఎన్సీపీలు కలిసి పోటీచేసే పరిస్థితులు కనిపించడంలేదు. ఈపరిస్థితులవల్లనే ఇపుడు ఆప్ ఇండియా కూటమికి కాదని తాము కేవలం నేషనల్ కాన్ఫరెన్స్‌కు మాత్రమే మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి హర్యానా ఎన్నికల కోసం రాహుల్‌గాంధీతో ఈరెండుపార్టీలు అనేక విడతలు చర్చలు జరిపాయి. ఎలాంటి నిర్ణయాలు రాలేదు. ఇందుకు ప్రధాన కారణం మాజీ సీఎం భూపిందర్‌హూడా వైఖరే కారణమని విమర్శించాయి. హర్యానా తర్వాత జమ్ముకాశ్మీర్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఆప్ ఎంపి రాఘవ్‌ఛద్దాకు కాంగ్రెస్‌తో చర్చలు జరిపే బాధ్యతలు అప్పగించారు. అక్కడ కూడా కాంగ్రెస్ ఇదే తీరును ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చవిచూసింది. దీనిపై రాఘవ్‌ఛద్దా వ్యాఖ్యలు చేస్తూ రెండుపార్టీలకు డీల్ కుదిరితే జమ్ముకాశ్మీర్‌లో పరిస్థితులు వేరుగా ఉండేవన్నారు. ఎన్నికలఫలితాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ బాస్ మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నాయకులు ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాతనే అజయ్ మాకెన్ మాట్లాడుతూ హర్యానాలో అంతర్గత కుమ్ములాటలు, ముఠా వైషమ్యాలపైనా చర్చలుజరిపామని ఎన్నికలసంఘంపైనా తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. పార్టీ తన తీరును మార్చుకుని మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో కలిసి వస్తుందనే భావిస్తున్నామని ఆయన అన్నారు. ఖర్గే ఇప్పటికే జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను కలిసి చర్చలు జరిపారు. థాకరే శివసేన తరహాలోనే సోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చా కూడా ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ.

## షిండేతో వాగ్వాదం..బయటకు వెళ్లిపోయిన పవార్ ఆశ్చర్యపోయిన సభ్యులు!



**ముంబయి, అక్టోబరు 11:** మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి'లో విభేదాలున్నాయంటూ ఇప్పటికే పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఆ లుకలుకలు బయట పడ్డాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం అజిత్ పవార్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. దీంతో పవార్ క్యాబినెట్ భేటీ నుంచి మధ్యలోనే బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం. త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేలా, వేగంగా ప్రజల్లోకి వెళ్లేలా ఉన్నటువంటి కొన్ని పథకాలకు సంబంధించి ప్రతిపాదనలను సిఎం కేబినెట్ భేటీలో సభ్యుల ముందు ఉంచారు. వాటిలో కొన్నింటిని అజిత్ పవార్ వ్యతిరేకించారని, ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని సమాచారం. దాంతో అసహనం వ్యక్తం చేస్తూ అజిత్ బయటకు వెళ్లడంతో సమావేశంలో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పవార్‌ల కుటుంబం కీలకంగా భావించే బారామతి ప్రాంతానికి సంబంధించిన ప్రతిపాదన విషయంలోనే అజిత్ నుంచి వ్యతిరేకత వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు, షిండే నాయకత్వంలోనే తాము ఎన్నికలకు వెళతామని ఇప్పటికే కూటమి నేతలు పలుమార్లు ప్రకటనలు చేస్తున్న సమయంలో ఈ వార్తలు రావడం గమనార్హం. ఇక ఈ కథనాలపై అజిత్ పవార్ స్పందించారు. తమ మధ్య ఎలాంటి బేదాభిప్రాయాలు లేవనేలా మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన 10 నిమిషాల్లోపే నేను బయటకు వెళ్లలేదు. షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ అనుమతితోనే కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చాను. ముందస్తు షెడ్యూల్ ప్రకారం నా విమాన ప్రయాణం నిమిత్తం వచ్చేశాను అని వివరణ ఇచ్చారు. షిండేతో అభిప్రాయ భేదాల అంశంపై వచ్చిన వార్తలపై మాత్రం ఆయన స్పందించలేదు.

# ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లుతోన్న పశ్చిమాసియా..

## భేటీ కానున్న రష్యా-ఇరాన్ అధ్యక్షులు పుతిన్, మసూద్

**టెహ్రాన్, అక్టోబరు 11:** హెజ్‌బొల్లా అంతమే ఏకైక లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇలా తీవ్ర దాడులు కొనసాగుతున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తుర్క్‌మెనిస్థాన్ రాజధాని ఆష్గాబత్‌లో సమావేశం కానున్నారు. ఈ మేరకు రష్యాకు చెందిన పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటు, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే.. అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు భేటీ కావడం గమనార్హం. 18వ శతాబ్దానికి చెందిన కవి మాగ్జిమ్‌గులీ పైరగీ 300వ జయంతిని పురస్కరించుకొని జరిగే వేడుకలో భాగంగా వీరు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్- ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ బేటీ కానున్నారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక అంశాలు, పశ్చిమాసియాలో అస్థిర పరిస్థితులపైనా చర్చించనున్నట్లు ఆ దేశ మీడియా కథనాల సారాంశం. ఇదే విషయాన్ని ఇరాన్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుత ఉద్రికత్తల నేపథ్యంలో రష్యా నుంచి ఇరాన్ సైనిక పరమైన అంశాలు చర్చకురానున్నాయి. రష్యాకు చెందిన ఎస్‌యు-35 యుద్ధ విమానాలు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 వంటి వాటిని ఇరాన్ కోరుతున్నట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల రష్యా విదేశాంగ మంత్రి ఇరాన్‌లో పర్యటించిన సంగతి విదితమే. యుద్ధాల నేపథ్యంలో రెండు దేశాలు తమ స్నేహబంధాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇటీవల ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మాట్లాడుతూ ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని తాము విశ్వసిస్తున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం తమపై ఆంక్షలు విధించిందని, వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసిందని విమర్శలు చేశారు. తాము వ్యాపార సంబంధాలు పెంపొందించుకుంటునా ్నమని అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నామి వ్యాఖ్యానించారు.



# అమెరికా విదేశాంగ మంత్రితో ప్రధాని మోడీ భేటీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు లావోస్ వెళ్లిప్రధానిమోడీ అక్కడ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. అమెరికాలో పెనుతుపాను హరికేన్‌వల్ల భారీనష్టం జరిగింది. తుపాను మృతులకు ప్రధాని మోడీ తన సంతాపాన్ని ప్రకటించారు. భారత్ అమెరికాల మధ్య ఉన్న పటిష్టమైన బంధానికి నిదర్శనంగానే ఈభేటీ జరిగిందని అన్నారు. ద్వైపాక్షిక బంధాలు, పరస్పర సహకారం, ప్రాంతీయ అంశాలు అనేకం తమ చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగాను, ప్రాంతీయంగాను ఎదురవుతున్న సవాళ్లను సమిష్టికృషితో ఎదుర్కొనేందుకు ఇరుపక్షాలు అంగీకరించినట్లు విదేశాంగ ప్రతినిధి వివరించారు. ఇదే సదస్సులో న్యూజిలాండ్, జపాన్‌ప్రధాన మంత్రులు కూడా పాల్గొన్నారు. కొత్తగా నియమితులయిన ప్రధాని షిగేరు ఇషిబాను ప్రధానిమోడీ అభినందించారు. జపాన్ ఇషిబా నాయకత్వంలో జపాన్ మరింత ఉన్నత శిఖరాలకు వెళుతుందని ఆయన అన్నారు. న్యూజిలాండ్‌ప్రధాని క్రిస్టఫర్ లక్సన్‌తోకూడా ప్రధానిమోడీ మొట్టమొదటిసారిగా భేటీ అయ్యారు. అంతర్జాతీయ సౌరకూటమిలో చేరేందుకు న్యూజిలాండ్ ముందుకురావడాన్ని ప్రధాని స్వాగతించారు. అలాగే కివీస్ ప్రధానిని భారత్‌కు రావాలని ఆయ ఆహ్వానించారు. ఆసియాన్ సదస్సులో కీలకప్రసంగంచేసిన ప్రధానిమోడీ పదిసూత్రాల ప్రణాళికను ప్రకటించారు. లావోస్ సదస్సు అనంతరం 2024నుంచి ఆసియాన్‌చైర్ స్వీకరిస్తున్న భారత్ తన యాక్ట్ ఈస్ట్‌పాలసీ అమలుచేసి కూడా పదేళ్లు అవుతున్నది. ఆసియాన్ భారత్ సమగ్ర భాగస్వామ్యం మరింత శక్తివంతం కావాలని, భౌగోళికంగాను, డిజిటల్; సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా కనెక్టివిటీ మరింతపెరగాలన్నారు. సైబర్ నేరాలు నియంత్రణ, డిజాస్టర్, సరఫరా చెయిన్, ఆరోగ్యం, వాతావరణ పరిరక్షణ అంశాల్లో ఆసియాన్‌తో కలిసి భారత్‌ముందుకు వెళుతుందని అన్నారు.

# నిరవధిక నిరాహార దీక్షను కొనసాగిస్తున్న కోల్‌కతా వైద్యులు

## ఒకరి పరిస్థితి విషమం



**కోల్‌కతా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జికర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హత్యాచార ఘటన వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారంతో ఆరో రోజుకు చేరుకుంది. కాగా ఈ దీక్షలో పాల్గొన్న వైద్యుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రికి చెందిన వైద్యాధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొందరు జూనియర్ వైద్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్టోబర్ 5 సాయంత్రం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిలో ఒకరైన అనికేత్ మహతో ఆరోగ్యపరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. దీంతో గురువారం రాత్రి అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఆ వైద్యుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అతడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడానికి అయిదుగురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డును ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడే నిరాహారదీక్షలో పాల్గొన్న మరో ఆరుగురు వైద్యుల ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నట్లు జూనియర్ వైద్యులు పేర్కొన్నారు. వారికి వెంటనే వైద్యం అందించడానికి దీక్ష ప్రాంతంలో ఐసియు అంబులెన్స్, ఇతర వైద్యపరికరాలను ఏర్పాటు చేశామన్నారు. తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పరిష్కరించేవరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని వారు పునరుద్ఘాటించారు. ఈ దీక్షలో పాల్గొన్న వైద్యుల్లో ఎవరికి ఏం జరిగినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే నార్త్ బెంగాల్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మరో ఇద్దరు జూనియర్ వైద్యులు కూడా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా అక్కడి వైద్యులు తెలిపారు. జూనియర్ వైద్యుల ఆరోగ్య పరిస్థితిపై సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యువ వైద్యులే మన భవిష్యత్తు. వీరు న్యాయం కోసం నిరాహారదీక్ష చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. పరిస్థితి చేయిదాటే లోపే అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలి అని ఓ సీనియర్ డాక్టర్ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సిఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో 42 రోజులపాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు.

అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

# కొడుకులు, కూతుళ్ల బెదరింపులతో తల్లిదండ్రుల ఆత్మహత్య

**నాగౌర్(రాజస్థాన్), అక్టోబరు 11:** చిప్పచేతికిస్తాం పోయి అడుక్కోండి మా ఆస్తులు మాకివ్వాల్సిందే అంటూ తల్లితండ్రులను వేధించడంతో వారిద్దరూ ఆత్మ హత్యకు పాల్పడిన ఘోర ఉదంతం వెలుగులోకి వచ్చింది. చనిపోతూ చనిపోతూ తమ బాధను మొత్తం ఒక కాగితంపై రాసి గోడకు అంటించి చనిపోవడంతో ఈ ఉదంతం బయటపడింది. తల్లితండ్రుల పేరిట ఉన్న ఆస్తిని లాక్కునేందుకు కొడుకులు కోడళ్లే తమపట్ల రాక్షసులుగా మారడాన్ని ఆ వృద్ధ దంపతులు జీర్ణించుకోలేకపోయారు. మరణం ఒక్కటే మార్గమని భావించుకుని ఆత్మహత్య చేసుకున్నారు. హజారిరామ్ బిష్ణోయ్(70), 68 ఏళ్ల భార్య చావలిదేవిలు నాగౌర్‌లోనే ఉంటున్నారు. ఇంటిలో ఉన్న వాటర్‌ట్యాంక్‌లో వారిద్దరి మృతదేహాలు బయటపడ్డాయి. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. వారి రెండుపేజీల ఆత్మహత్యకు గలకారణాలు వివరించిన లేఖను వారి ఇంటి గోడకు అంటించారు. వారి కొడుకుల్లో రాజేంద్ర అనే కొడుకు తమను మూడుసార్లు కొట్టాడని, మరో కొడుకు సునీల్ రెండుసార్లు కొట్టాడని వాపోయారు. కొడుకులే కాదు కూతుళ్లు కూడా తమపై దాడిచేసారని నిద్రపోయినపుడు చంపేస్తామంటూ బెదిరించారని లేఖలో వివరించారు. రాజేంద్ర ఆతని భార్య రోష్ని, సునీల్ ఆతని భార్య అనిత, కుమారుడు ప్రణవ్‌లతోపాటు కుమార్తెలు మంజు, సునీతలతోపాటు మరికొందరు బంధువులు వారిపై దౌర్జన్యాలుచేస్తున్నట్లు వివరించారు. మొత్తం ఆస్తులన్నింటినీ వారిపేరిట ఉంచాలని పేర్కొంటున్నారని వారు వాపోయారు. ఇప్పటికే మూడు ప్లాట్లను వారిపేరిట బదలాయించుకున్నారని, రాజేంద్ర పేరిట కారును బదలాయించారని, కర్నికాలనిలోని ఇంటిని మంజు సునీతపేరిట మార్చుకున్నారని వివరించారు. తమకు తిండికూడా పెట్టడంలేదని, ఫోన్లుచేసి రోజూ దూషిస్తున్నారని, తన కొడుకు అయితే చిప్ప తీసుకుని రోడ్లపైకి వెళ్లి అడుక్కోండి నీకు తిండిపెట్టను, ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడని లేఖలో రాసారు.

ఈకేసుపట్ల నాగర్ ఎస్‌ఫి నారాయన్ తోగాస్ మాట్లాడుతూ సమాచారం అందిందని హజారిరామ్, చావాలి దేవి ఇంటిని తనిఖీ చేసామని, వాటర్‌ట్యాంక్‌లో వారి మృతదేహాలు లభించాయన్నారు. హజారిరామ్ పాకెట్‌లో ఇంటితాళం ఉందని, ఫోరెన్సిక్ టీమ్ సాక్ష్యాలు సేకరించిందన్నారు. సిసిటివి కెమేరా వివరాలను తీసుకున్నామని, పోస్టుమార్టంకు మృతదేహాలను పంపించి స్యూసైడ్ నోట్‌ను కూడా రికవరీ చేసామన్నారు.

# భారత్‌లో చొరబాటుకు 150 మంది ఉగ్రవాదులు రెడీ: బిఎస్ఎఫ్ ఐజి వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** జమ్ముకాశ్మీర్‌తోసహా భారత దేశంలోని ఇతరప్రాంతాలను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకోవచ్చని ఒక సీనియర్ బిఎస్ఎఫ్ అధికారి షాకింగ్ సమాచారం ప్రకటించారు. సుమారు 150 మంది ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని బిఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ అశోక్ యాదవ్ తెలిపారు. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో 150 మందికిపైగా ఉగ్రవాదులు సరిహద్దు వెంబడి లాంచ్‌ప్యాడ్‌వద్ద భారత సరిహద్దుల్లోకి ప్రవేశించేందుకు ప్లాన్‌చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సరిహద్దుభద్రతాదళం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అలాంటి ప్రయత్నాలను విఫలంచేస్తామన్నారు. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో లోయలోకి చొరబడేందుకు సుమారు 150 మంది ఉనరగవాదులు నియంత్రణరేఖ వెంబడి ఉన్న లాంచ్‌ప్యాడ్‌లపై కూర్చున్నట్లు సమాచారం. అయితేభద్రతా దళాలు వారి ప్రయత్నాలను విఫలంచేసేందుకు సిద్ధం అయ్యాయి. జమ్ముకాశ్మీర్‌ఫ్రాంటియర్ బిఎస్ఎఫ్ ఐజి అశోక్‌యాదవ్‌మాట్లాడుతూ చొరబాటు యత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వివిధ ఏజెన్సీలనుంచి తమకు అందుతున్న నిఘా ఆధారంగా సరిహద్దులో బలమైన వ్యూహం ఏర్పాటుచేసేందుకు సైన్యంతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు. లాంచ్ ప్యాడ్‌లోని ఉగ్రవాదులను కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నామన్నారు. నియంత్రణ రేఖ వెంబడి కొన్ని గ్రామాలు తంగ్‌ధర్, కెరాన్ సెక్టార్లు వంటి కొన్ని సమస్యాత్మకప్రాంతాలున్నాయి. కొంతమంది మహిళలను కొరియర్లుగా ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున భద్రతా బలగాలు మొబైల్ బంకర్లను, మహిళాసైనికులను కూడా మోహరించినట్లు తేలింది. ఆయుధ నిర్వహణ, కాల్పులు, ఫీల్డ్‌క్రాఫ్ట్, వ్యూహాలు, ఓర్పు కార్యకలాపాలు వంటి సరిహద్దు నిర్వహణ యొక్క సాంప్రదాయక అంశాల్లో మాత్రమే కాకుండా తాజా సాంకేతికతతో కూడా సైనికులకు శిక్షణ ఉండేలా దళం కృషిచేస్తుందని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు.

ఎన్నికలకు ముందువరకూ కూడా జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్; రాజౌరి, అనంతనాగ్, ఉద్ధంపూర్ వంటిప్రాంతాల్లో మిలిటెంట్లు కొందరు స్థానిక యువకులను ప్రేరేపించి ఉగ్ర కార్యకలాపాలకు ప్పాలడే కుట్రలుచేసారు. అయితే వారిప్రయత్నాలన్నింటినీ వమ్ము చేసారు. జమ్ముకాశ్మీర్ పోలీసులు, ఆర్మీ, బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్ వంటి పారా మిలిటరీ దళాలు నిత్యం గాలింపులు చేపడుతుండటంతో సుమారు పదిమందికిపైగా ఉగ్రవాదులు హతమయిన సంగతి తెలిసిందే.

# కమలాహారిస్‌కు మద్దతుగా త్వరలో ఎఆర్ రెహమాన్ కచేరి



**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతుండటంతో డెమొక్రటిక్ అభ్యర్థిగా కమలా హారిస్ ప్రచారాల్లో దూకుడు పెంచారు. తరచూ పలు ప్రచార సభల్లో పాల్గొంటూ ప్రజలు మద్దతు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో 'ద ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐ లాండర్స్' (ఎఎపిఐ) నిధుల సేకరణ బృందం కీలక ప్రకటన చేసింది. త్వరలో కమలాహారిస్‌కు మద్దతుగా ఏర్పాటు చేస్తున్న ఓ సభలో సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ కాన్సర్ట్ ఉంటుందని వెల్లడించింది. అయితే కాన్సర్ట్ తేదీని ఇంకా ఖరారు చేయలేదని పేర్కొంది. కాగా ఈ విషయమై ఎఆర్ రెహమాన్ ఇప్పటివరకు ఏ పోస్టు చేయలేదు. కాగా పలు కారణాల వల్ల ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి వైదొలగడంతో అనూహ్యంగా హారిస్‌కు అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చింది. డెమొక్రాట్లు సైతం ఆమెకు మద్దతు ఇవ్వడంతో అధ్యక్ష ఎన్నికల బరిలో దిగారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే అభ్యర్థి రేసులో గెలుపు అవకాశాలు హారిస్‌కే ఎక్కువగా ఉన్నట్లు వివిధసర్వేలు వెల్లడించాయి.

# స్కూటర్ మెకానిక్‌కు రూ.25కోట్ల లాటరీ

**బెంగళూరు, అక్టోబరు 11:** కర్ణాటకకు చెందిన స్కూటర్ మెకానిక్ ఆల్తాఫ్ పాషాకు కేరళ ప్రభుత్వం నిర్వహించే తిరు ఓనమ్ లాటరీలో ఏకంగా రూ.25 కోట్లు దక్కాయి. కేరళలోని స్నేహితుడి దగ్గరకు వెళ్లినపుడు అల్తాఫ్‌ప్రతిసారి అక్కడ లాటరీ టికెట్లు కొనడం అలవాటు. ఇటీవలే అక్కడికి వెళ్లిన అల్తాఫ్ వాయనాడు జిల్లా సుల్తాన్ బాతెరిలో రూ.500పెట్టి రెండు టికెట్లు కొనుగోలుచేసాడు. ఇలా 15ఏళ్లుగా లాటరీ టికెట్లు కొంటున్నాడు. ఈ ఏడాది కూడా ఫ్రెండ ద్వారా రెండు టికెట్లు రూ.500 చొప్పున కొనుగోలుచేసాడు. ఓ టికెట్ స్నేహితుడికి ఇద్దామనుకున్నా భార్య అడ్డు కోవడంతో ఆగిపోయాడు. అదే టికెట్‌కు అదృష్టం వరిస్తుందేమో అని చెప్పడంతో ఆగిపోయాడు. అర్థాంగి అడ్డుకున్నటుగానే ఆ టికెట్‌కు రూ.25 కోట్ల బహుమతి వచ్చింది. ఈనెల 9న తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రమంత్రి లాటరీ డ్రాతీసారు. అల్తాఫ్‌కు మొదటి బహుమతి వచ్చింది. అల్తాఫ్ కొన్న టిజి 43422 నంబర్ టికెట్ ఏకంగా రూ.25 కోట్లు గెలుచుకున్న విషయాన్ని వాయనాడుజిల్లా పనమారమ్‌లోని లాటరీ నిర్వాహకులు ఫోన్‌చేసి చెప్పారు. మొదట్లో నమ్మలేదు. కానీ తర్వాత నిజమేనని బంధువులు చెప్పడంతో ఎగిరి గంతేసాడు.

# ఇండిగో విమానంలో మహిళపట్ల అసభ్యప్రవర్తన

## చెన్నైకి రాగానే అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 11:** ఢిల్లీ నుంచి చెన్నై వస్తున్న ఇండిగో విమానంలో ఒక మహిళాప్రయాణీకురాలిపట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను 45 యేళ్ల వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్‌శర్మ అనే వ్యక్తి వృత్తిరీత్యా మార్బుల్ టైల్‌లేయర్‌గా పనిచేస్తుంటాడు. విమానంలో మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో చెన్నై ఎయిర్‌పోర్టుకు రాగానే ఆతడిని ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. జైపూర్, ఢిల్లీ ట్రిప్‌ల తర్వాత ఆమె తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతుండగా ఇండిగో విమానంలో తన సీటు వెనక కూర్చుని ఉన్న నిందితుడు ఆమను అసభ్యంగా తాకుతూ వికృతచేష్టలకు పాల్పడ్డాడని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. చెన్నైకు రాగానే ఎయిర్‌పోర్టు పోలీసులకు ఆమె లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఇండిగో ఎయిర్‌లైన్స్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయక పోవడం గమనార్హం.



## ఆర్టిలరీ సెంటర్‌లో తుపాకులు పేలి ఇద్దరు అగ్నివీర్‌లు మృతి



**నాశిక్, అక్టోబరు 11:** కాల్పులపై శిక్షణ తీసుకుంటున్న సమయంలో మహారాష్ట్రలోని నాశిక్ సెంటర్‌లో ప్రమాదవశాత్తూ పేలి ఇద్దరు అగ్నివీర్‌లు మృతిచెందారు. నాశిక్‌రోడ్డుప్రాంతంలోని ఆర్టిలరీ సెంటర్‌లో ఈ ప్రమాదంజరిగింది. అగ్నివీర్‌ల టీమ్ ఒకటి ఇండియన్ ఫీల్డ్‌గన్ వద్ద కాల్పులపూ శిక్షణ తీసుకుంటున్నది. వీటిలో ఒక షెల్ పేలడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని దేవ్‌లాలిలోని ఎంహెచ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతిచెందారని ప్రకటించారు. హవల్దార్ అజిత్‌కుమార్ ఫిర్యాదువేరకు ప్రమాదవశాత్తూ జరిగిన మరణంగా దేవ్‌లాలి క్యాంప్ పోలీసులు కేసు నమోదు చేసారు. తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు దేవ్‌లాలి క్యాంప్ అధికారులు వెల్లడించారు.

# ట్రంప్ ఎన్నికల ఎరపై కేజ్రీవాల్ చురక



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అమెరికాకు అధుక్షుడిగా ఎన్నికైన వెంటనే విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తానని డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన హామీపై ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన ఏడాదిలో ఇంధన, విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తా. మన విద్యుత్ సామర్థ్యం ద్విగుణీకృతమయ్యే చర్యలు చేపడతా. దీనివల్ల ద్రవ్యోల్బణం తగ్గుతుంది. ఇలాంటి చర్యలతో అమెరికా, అందులోనూ మిచిగాన్‌లో మరీ వ్యాపారావకాశాలు మెరుగవుతాయి అని సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. 'విద్యుత్ బిల్లులు సగానికి తగ్గిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఉచిత తాయిలాలు అమెరికా వరకూ వెళ్లాయి' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోంది. ఎన్నికల సమయంలో చాలా పార్టీలు ఇదే విధమైన ప్రకటనలు చేశాయి. ఈ హామీలు విజయావకాశాలను మెరుగు పరచిన సందర్భాలూ ఉన్నాయి. తాజాగా కేజ్రీవాల్ ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే గనక, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను నరేంద్ర మోడీకి మద్దతుగా ప్రచారం చేస్తానని వ్యాఖ్యలు చేశారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి అంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలే అనే సంగతి ప్రజలకు పూర్తిగా అర్థమైందని ఎద్దేవా చేశారు. బిజెపి గనక అధికారంలోకి వస్తే, ఆప్ ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత పథకాలకు గండి పడినట్లేనని విమర్శలు కురిపించారు. ఎన్నికల్లో విజయావకాశాల కోసమే కేజ్రీవాల్ ఉచిత పథకాల ఎర వేస్తు న్నారని బిజెపి ఎన్నోసార్లు పేర్కొన్నది. పేదల సంక్షేమం కోరుకుని మాత్రమేతాను ఉచిత పథకాలను అమలు చేస్తున్నానని కేజ్రీవాల్ సమర్థించుకున్నారనేది విదితమే.

# 15న నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం


**చండీఘర్, అక్టోబరు 11:** హర్యానా ఎన్నికల్లో బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించడంతో ముఖ్యమంత్రిగా రెండోసారి నాయబ్ సింగ్ సైని పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. ఈనెల 15వ తేదీ మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేస్తారని నేతలు చెపుతున్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదిమంది సభ్యులతోకూడిన కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీకి పంచకుల జిల్లా కమిషనర్ నేతృత్వం వహిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులతో సహా ఇతర అగ్రనేతలుప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యే అవకాశం ఉంది. అయితే మార్చిలో సీఎంగా మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో సీఎంగా నాయబ్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. హర్యానాలోని ప్రధాన ఓటు బ్యాంకు అయిన ఒబిసి కేటగిరి నుంచి సైని వచ్చారు. గత దశాబ్దంపాటు అధికార వ్యతిరేకతతోపాటు ఎగ్జిట్‌పోల్ అంచనాలకు వ్యతిరేకంగా బిజెపిలో హర్యానా హ్యాట్రిక్ విజయం సాధించడంలో ఆయన కీలకంగా పనిచేసారు. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ సీట్లలో భారతీయ జనతాపార్టీ 48 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇక కాంగ్రెస్ 37 సీట్లతోనే సరిపెట్టుకుంది.

పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్‌తో సహా ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతివ్వడంతో బిజెపి మెజార్టీ మార్కును దాటేసి 52 సీట్లకు పెరిగింది.

## భారతీయ సంస్కృతికి ప్రతీక
# విజయదశమి 'శమీపూజ'

### - పూర్వకాలం నుండి కొనసాగుతున్న సంప్రదాయం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** భారతీయులు ప్రాచీన కాలం నుండి మహా మహిమాన్విత పవిత్ర పర్వదినంగా భావించే విజయదశమి ఆధ్యాత్మికంగా కూడా అత్యంత శక్తివంతమైన శుభదినం. శ్రీదేవీ శరన్నవరాత్రులను మొక్కవోని భక్తిప్రపత్తులతో నిర్వర్తించిన భక్తులు ఈపండుగ రోజున కలశ ఉద్వాసనచేస్తారు. ఈపర్వదినంనాడు సమాజంలో ఎవరి వృత్తులకు సంబంధించిన పనిముట్లను వారు భక్తితో పూజించుకోవటం అనాది నుండి ఆచారంగా కొనసాగుతోంది. రాజుల కాలంలో ఆయుధపూజ నిర్వహించేవారు. నేడు సైనికులు, రక్షక భటులు కూడా ఆయుధపూజలను ఆచరిస్తున్నారు. పండుగ రోజు శమీ (జెమ్మి) పత్రిని బంగారంగా భావిస్తూ ఒకరికొకరు ఇచ్చి భద్రపర్చుకుంటారు. సాయంత్రం వేళ ఈశమీపూజ చేస్తారు. దేశవిదేశాల్లో కూడా ప్రసిద్ధి గాంచిన నేటి విజయవాడ నగరం కంటే ముందే పంచాయితీగా గుర్తింపు పొంది రెండు వేల సంవత్సరాలకుపైబడిన మానవ నాగరికతకు సాక్ష్యంగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట చారిత్రకంగా ఎంతో ప్రశస్థత కలిగివుంది. ప్రాచీన సంప్రదాయంగా ఆశ్వీయుజమాస శుక్లపక్ష విజయదశ'శమీ'పూజ ప్రతి ఏడాది విశేషంగా జరుగుతోంది. జగ్గయ్యపేట పట్టణంలో విజయదశ'శమీ'పూజ సంప్రదాయసిద్ధంగా వేలాదిమంది ప్రజల భాగస్వామ్యంతో వైదికంగా అపూర్వంగా నిర్వహిస్తారు. ఈనెల 12వ తేదీ విజయదశమినాడు స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలోని 'శమీ' (జెమ్మి) వృక్షాన్ని



పాలపిట్ట దర్శనం శుభప్రదం

ప్రజలు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగ రోజున పాలపిట్టను దర్శించటంతో తమకు శుభాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు. మహాభారత కాలంలో శమీ వృక్షంపైన పాండవులు తమ ఆయుధాలను భద్రపర్చుకుని తగిన సమయం వచ్చిన సందర్భంలో వాటిని వెలికితీసి విజయం సాధించారనేది ప్రతీతి. ఇతిహాసంలో పాండవులు విజయదశమినాడే శమీ వృక్షం నుండి తమ ఆయుధాలను స్వాధీన పర్చుకున్నారనేది ప్రగాఢ విశ్వాసంగా భావిస్తూ హిందువులు తాము ఆశించిన కోర్కెలకు విజయం చేకూర్చాలని, లక్ష్యం చేధించాలని ఆకాంక్షిస్తూ అదేరోజు శమీవృక్షానికి పూజలు చేయటం సంప్రదాయంగా కొనసాగుతోంది. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను, జబ్బులను, తీరని కోరికలను ఈడేర్చాలని ఆకాంక్షిస్తూ భక్తులు ఒక చీటీలో తమ



భక్తులపాలిటి కల్పవల్లి కనకదుర్గాదేవి

అభిలాష[illegible]క్షానికి సమర్పిస్తారు. తద్వారా తాము కోరిన కోర్కె ధర్మబద్ధంగా ఫలిస్తుందని, అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని భక్తుల పరిపూర్ణ విశ్వాసం. జగ్గయ్యపేటలో జరిగే ఈకార్యక్రమంలో వేలాదిగా ఆబాలగోపాలం పాల్గొంటారు. శ్రీదేవి శరన్నవరాత్రులను విశేషంగా నిర్వహించినవారు విజయదశమి నాడు కలశ ఉద్వాసన చేస్తారు. శమీ పూజను భక్తి-శ్రద్ధలతో నిర్వర్తిస్తారు. భక్తులు ఈశాన్య దిక్కుగావెళ్ళి శుచిప్రదేశంలో భూమిని అలికి, చందనాది ఉపకరణాలతో అష్టదళపద్మం రంగవల్లిగా తీర్చిదిద్ది "మమ సకుటుంబస్య క్షేమసిద్ధ్యర్థ మపరాజితా పూజనాం కరిష్యే" అనే సంకల్పంతో 'అపరాజితాయైనమః' అని అమ్మవారిని ఆవాహనంచేసి 'క్రియాశక్త్యైనమః', 'మాయై నమః'అని శాస్త్రోక్తంగా అర్చిస్తారు.

# చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు : మంత్రి నారా లోకేష్



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** భూకబ్జాలు,దందాలు చేసిన.చట్టాన్ని అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.రెడ్‌బుక్‌లో తమ పేరుందేమోనని వైకాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారన్నారు.గతంలో అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరంగానే ముందుకు వెళ్తామన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో వరదలు వస్తే తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు అడుగు కుడా వెయని నేతలు ఇప్పుడు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.వైకాంగ్రెస్ పార్టీ అనుకూల సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై పని గట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.ఇందుకు బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకొంటామన్నారు.ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తోందన్నారు.రాయలసీమలోతయారీ రంగ పరిశ్రలు,ఉత్తరాంధ్రలో సేవల రంగానికి చెందిన సంస్థలు తీసుకొస్తామన్నారు.గోదావరి జిల్లాల్లో ఆక్వా,పెట్రో కెమికల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని ప్రాంతం ఉన్న ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాలకు అనేక పెట్టుబడులు వస్తాయన్నారు.పాలన ఒకే చోట ఉండాలన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.జగన్ జిల్లాల పర్యటనకు వెళ్తే చట్ట ప్రకారం అనుమతులు ఇస్తామన్నారు. శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే మాత్రం కఠిన చర్యలుంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఒక విడుత పూర్తయిందన్నారు.త్వరలో మరో నామిటేడ్ పోస్టుల జాబితా విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.ఆ దిశలో సీఎం చంద్రబాబు, జనసేన,బిజెపి నాయకులుతో సంప్రదింపులు జరుపుతున్నారు. టీడీపీతో అన్ని సమయాల్లో కలిసి నడిచిన పార్టీ నేతలకు,కార్యకర్తలకు ఈ పోస్టుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## ఎట్టకేలకు తెలుగు రాష్ట్రాల మీదుగా బెళగావి-మణుగూరు ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న బెళగావి-మణుగూరు-బెళగావిల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలు నడిపేందుకు రైల్వే బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెళగావి నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16 నుంచి 2025 మార్చి 30 వరకు ప్రతి ఆది, బుధ, శని, మంగళవారాల్లో బెళగావి నుంచి మధ్యాహ్నం 12:30 గంటలకు బయల్దేరి, ఖానాపూర్ 12:54/55, లోండా 01:23/25, ఆల్నావార్ 2:01/02, ధార్వార్ 02:58/3:00, హుబ్లీ 03:20/30, గదర్ సాయంత్రం 4:28/30, కొప్పళ 05:18/20, హొస్పేట్ 06:00/10, తోరణగల్లు 06:40/42, దరోజీ 06:49/50, బళ్లారి 08:10/15, గుంతకల్లు రాత్రి 09:20/40, ఆధోని 10:29/30, కోసిగి 10:49/50, మంత్రాలయం 11:04/05, రాయచూరు 11:28/30, కృష్ణా 11:51/52, యాద్గీర్ అర్ధరాత్రి 12:44/45, చిత్తాపూర్ 02:04/05, మల్‌ఖైడ్ రోడ్డు 02:14/15, సేడం 02:24/25, తాండూరు 02:49/50, వికారాబాద్ 03:34/35, లింగంపల్లి 04:19/20, బేగంపేట 04:44/45, సికింద్రాబాద్ 05:25/40, భువనగిరి ఉదయం 06:14/15, జనగామ 06:41/42, ఖాజీపేట 07:35/37, వరంగల్లు 07:48/50, కె.సముద్రం 08:45/46, మహబూబ్‌నగర్ 08:59/9:00, డోర్నకల్ 09:18/20, గాంధీపురం 9:44/45, భద్రాచలం 10:45/55, మణుగూరుకు మధ్యాహ్నం 12:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెళగావికి వెళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17 నుంచి 2025 మార ఇచ 31 వరకు ప్రతి సోమ, గురు, ఆది, బుధవారాల్లో మణుగూరు నుంచి మధ్యాహ్నం 3:50 గంటలకు బయల్దేరి భద్రాచలం రోడ్డు సాయంత్రం 4:50/05:00 గాంధీపురం 05:21/22, డోర్నకల్ 06:03/05, మహబూబాబాద్ 06:19/20, కె.సముద్రం 06:34/35, వరంగల్లు 07:28/30, ఖాజీపేట 09:50/52, జనగామ 08:37/38, భువనగిరి 22:09/10, సికింద్రాబాద్ రాత్రి 10:10/20, బేగంపేట 10:28/30, లింగంపల్లి 10:57/58, వికారాబాద్ 11:37/38, తాండూరు అర్ధరాత్రి 12:07/08, సేడం 12:34/35, మల్‌ఖైడ్ రోడ్డు 12:44/45, చిత్తాపూర్ 12:54/55, యాద్గీర్ 02:29/30, కృష్ణా 03:04/05, రాయచూరు తెల్లవారు జామున 03:38/40, మంత్రాలయం 04:04/05, కోసిగి 04:24/25, ఆధోని 05:04/05, గుంతకల్లు ఉదయం 06:20/30, బళ్లారి 08:10/15, దరోజీ 08:27/28, తోరణగల్లు 08:38/40, హొస్పేట్ 09:20/30, కొప్పళ 10:02/04 గదగ్ 10:53/55, హుబ్లీ మధ్యాహ్నం 12:10/20, ధార్వార్ 12:48/50, ఆల్నావార్ 01:27/28, లోండా 02:16/18, ఖానాపూర్ 02:47/48, బెళగావికి సాయంత్రం 4:00 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణికుల డిమాండ్ మేరకు రాబోయే రోజుల్లో ఈ రైలు సర్వీసులను రోజువారి రెగ్యులర్ సర్వీసుగా నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం : బిఐఎస్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) రాష్ట్ర కార్యాలయం ఆధ్వర్యంలో 14న శనివారం ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహిస్తామని బిఐఎస్ రాష్ట్ర కార్యాలయం డిప్యూటి డైరెక్టర్, శాస్త్రవేత్త డి వివేక్ వర్ధన్‌రెడ్డి తెలిపారు. 1986లో ఏర్పాటైన బిఐఎస్ నాణ్యత, ప్రమాణాల సంరక్షణను పటిష్టం చేస్తూ 2016 బిఐఎస్ చట్టం చేసి ఎలక్ట్రానిక్స్ నుండి ఆభరణాల ఉత్పత్తుల ప్రమాణాలను రూపొందించడంలో కీలకంగా నిలిచిందన్నారు. దేశ ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా మౌలిక సదుపాయాలు, స్థిరమైన పారిశ్రామిక రంగానికి మెరుగైన ప్రమాణాలు దోహదపడేలా బిఐఎస్ దృష్టి కేంద్రీకరించి కార్యకలాపాలపై ఈ ప్రపంచ ప్రమాణాల దినోత్సవంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## పూర్వ విద్యార్థులు విద్యాలయాల మూసివేతకు గురికాకుండా కాపాడుకోవాలి

### - రైల్వే ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త** తాము చదువుకున్న పాఠశాలలు/విద్యాలయాలు మ ఊసివేతకు గురి కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని ఉపాధ్యాయుల బృందం ఉద్బోధించింది. రాయలసీమలోని, దక్షిణ మధ్య రైల్వేలో ఏకైక తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాలు, భావోద్వేగాల మధ్య జరిగింది. స్థానిక రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు, పంతొమ్మిది ఏళ్లకు తమకు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పి తమ ఉన్నతి మూలకారకులైన ఉపాధ్యాయ బృందానికి, అలనాటి తమ చిన్ననాటి స్నేహితులను, కలుసుకొని అలనాటి తమ తీపి, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో అత్యధిక కాలం ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన యం.జనార్ధన్‌రెడ్డి హయాంలో పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతంత వంద శాతం ఉండేదని విద్యార్థులు హర్ష ద్వానాల మధ్య వెల్లడించారు. అయిన చెదరని బెదరని చెలిమే తమది.. చెరగని నతరగని స్నేహ తమది.. జీవితమంతా విడదీయలేని వాడని వీడని బంధం తమది.. అంటూ ఆటపాటల్లో పోటీలే మరిచి పోయి చక్కగా ఒక్కటిగా తిరగలేదా.. అంటూ తమ ఉన్నతికి మూలకారణమైన తెలుగు మీడియం ఉన్నత పాఠశాలను కాలక్రమేణా రైల్వే యాజమాన్యం వ్యవస్థలో మార్పుల ప్రభావంతో 2021 ఏప్రిల్ 30 నుంచి మూసివేయడం పట్ల పలువురు విద్యార్థులు బరువెక్కిన వేదనాభరిత హృదయంతో భావోద్వేగానికి లోనుకావడం చూపరులను కంటతడిపెట్టించింది. ఈ సందర్భంగా కార్యనిర్వహక కమిటీ సభ్యులు శిరీష, లక్ష్మి, సందీప్, నగేష్, శివపుత్రులతోపాటు సహ విద్యార్థులు తమ ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృంద సభ్యులు జి.చంద్రశేఖర్, వేణుగోపాల్, వి.వి.గోపాలకృష్ణ, ఉదయ్‌భాస్కర్, రాజారెడ్డి, జయరామరాజు, శేఖర్‌బాబు, సులేమాన్ ఖాన్, రమేష్, సాలేహాబేగం, సావిత్రిశేఖర్, మణిరాణి, అమ రేంద్ర, అలితక ుమారి, రామచంద్ర, విక్టోరియా, శివశేఖర్‌లను భక్తి శ్రద్ధలతో ఘనంగా శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి పాదాభజవందనాలు చేసి ఆశీస్సులు పొందారు. బతుకు తెరువుకై వెళ్తున్నాం.. మల్లిఎప్పుడోఎక్కడో కలుసుకుందామంటూ టాటా చెప్పుకుంటూ ముగించారు.



## నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించం: రైతుబజార్‌ల తనిఖీలో మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త :** రైతుబజార్లలో నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించమని రాష్ట్రపౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన విజయవాడ లోని పటమట, గురునానక్‌కాలనీ లలోని రైతుబజార్లను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ విక్రయించే ఉల్లి, టమాటా ల నాణ్యతను పరిశీలించారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, వంటనూనెలను విక్రయిస్తున్న ధరలపై ఆరాతీశారు. ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను రు.110లకు పామాయిల్, సన్‌ఫ్లవర్ రు.124లకు విక్రయించాలని, ఆ మేరకు నోటీసుబోర్డులు పెట్టాలన్నారు.

## చేనేత కార్మికుడు బాలయ్య ఆత్మహత్యపై స్పందించిన జౌళిశాఖ

### - కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** ధర్మవరం పట్టణంలోని రాంగనర్‌లో నివాసం ఉన్న ఉడుముల రంగ, తండ్రి బాలయ్య అను చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలకు సంబంధించి శుక్రవారం చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి స్పందించారు. మృతుని గృహాన్ని కుటుంబాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించే సంఘటనకు గల కారణాలను విచారణ చేశారు. మృతి చెందిన చేనేత కార్మికుని ఆత్మహత్యకు గల కారణం గురించి వారి కుటుంబంలో వారికి అవసరమైన ప్రభుత్వ సహాయం గురించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు.

## మహిషాసుర మర్దనిగా భక్తులను అనుగ్రహించిన దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు11, ప్రభాతవార్త :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ దుర్గమ్మవారు శుక్రవారం మహర్నవమి సందర్భంగా మహిషాసుర మర్ధని గా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గమ్మ ను దర్శించుకోటానికి భక్తుల రద్దీ పెరిగింది. అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మకు తిరుపతి తిరుమల దేవస్థానం వారి నుండి పట్టువస్త్రాలు అందాయి. కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారి తరపున తన తోబుట్టువు అయిన దుర్గమ్మవారికి శుక్రవారం టిటిడి జెఇఓ బి దొరస్వామి ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను తీసుకుని



దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న టిటిడి ఎఇఒ బి దొరస్వామి

ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు వేదపండితులతో కలిసి మంగళవాయిద్యాల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి చెంతకు తోడ్కొని వెళ్ళారు. శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ చేశారు. అనంతరం టిటిడి బృందానికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. శనివారం విజయదశమి సందర్భంగా దుర్గమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిస్తారు. సకల విజయాలనందించే రాజరాజేశ్వరి మాతగా దుర్గమ్మవారిని దర్శించుకుంటే కార్యసిద్ధి జరిగి అఖండ విజయం సంప్రాప్తిస్తుందని ఐతిహ్యం. దుర్గమ్మవారికి శనివారం తెప్పోత్సవం నిర్వహిస్తారు. శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్ల తెప్పోత్సవాన్ని పవిత్ర కృష్ణానదిలో నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శమీ పూజను నిర్వహిస్తారు. బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అర్చక సభ నిర్వహించి ఆ పండితులను ఘనంగా సత్కరించారు. జగన్మాత దుర్గమ్మవారిగా కొలువైన మహర్నవమి రోజు దేశం నలుమూలల నుండి వచ్చిన అర్చకవరేణ్యుల మంత్రాభిషేకంతో ఆలయ ప్రాంగణం స్నానమాడింది. ఇంద్రకీలాద్రి ఆలయంలోని శ్రీ మల్లికార్జున మహామండపంలో వందలాది అర్చకస్వాములు శ్రీ అమ్మవారిని మంత్రపఠనాలతో ప్రస్తుతించారు. వేదాలు, ధర్మాలు, సంప్రదాయాలు ఆచరించడం ప్రోత్సహించడం కొనసాగిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా 175 మంది అర్చకులకు రు.4,500 లు, సభాధ్యక్షత వహించిన వారికి రు.5వేలు పారితోషికం అందించారు. ఈ సభలో ఇఓతో పాటు ఆలయ అధికారులు, పండితులు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్సీ హరిప్రసాద్, సిని నిర్మాత అశోక్‌కుమార్, హీరోయిన్ అనన్య నాగళ్ళ తదితర విఐపిలు దర్శించుకున్నారు.

## వైద్యులు విధులకు హాజరుకాకుంటే షోకాజ్ నోటీస్: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** విధులకు అనధి కారికంగా గైర్హాజరయ్యే వైద్యులు సిబ్బందికి వెంటనే సంజాయిషీ నోటీసులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది హాజరు తీరుపై ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే వారు సకాలంలో విధులకు రాకపోయినా, ముందుగానే వెళ్లిపోయినా ఆ ప్రభావం వైద్య సేవలపై ఉంటుందన్నారు. హాజరు నమోదులో మార్పులు తీసుకొచ్చి విధులకు సకాలంలో రానివారికి ఆటోమేటిక్‌గా సంజాయిషీ నోటీసు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఒకరోజు వేతనాన్ని కోతపెట్టి ఇతర క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవాలి అని ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా జరుగుతున్న హాజరు నమెదు ప్రక్రియను పరిశీలించి, మార్పులపై పలు సూచనలు చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు ఇతర సిబ్బంది నిర్ణీత పనివేళలు పాటించకోవడంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రిత్వ శాఖలోని ఉన్నతాదికారులతో లోతుగా సమీక్షించారు. పనివేళల పట్ల నెలకొన్న క్రమశిక్షణ రాహిత్యం దానిని అరికట్టేందుకు ప్రస్తుతం వివిధ స్థాయిలో చేపడుతున్న చర్యలు పరిస్థితిని మెరుగు పర్చేందుకు మునునమంద చేపట్టాల్సిన చర్యలు గురించి వివరంగా చర్చించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వివిధ శాఖాధిపతులు సమీక్షలో పాల్గొన్నారు.


## మద్యం దుకాణాలకు దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.1308 కోట్ల ఆదాయం

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మదనయం దుకాణాల లైసెన్సుల కోసం భారీగాదరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తులపై ప్రభుత్వానికి భారీగా ఆదాయం లభిస్తోంది.మద్యం దుకాణాల కోసం పలువురు ఆసక్తి చూపిస్తున్నారు.ఎక్కడైన దరఖాసు దారులు సిండికేట్ అయినట్లు గుర్తిస్తే అక్కడ లిక్కరు షాపులు నిలిపివేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.దాంతో మొదట్లో తక్కువగా దరఖాస్తులు వచ్చిన ప్రాంతంలోను వాటి సంఖ్య విపరీతంగా పెరిగింది.ఈ నేపధ్యంలో దరఖాస్తుల గడువు ఇవాళ్టితో ముగియనుందని ఎక్సైజ్‌శాఖ కమిషనర్‌నిషాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి 7 గంటల వరకు ఆన్‌లైన్‌లో నూతన రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ తదుపరి రాత్రి 12 గంటల్లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలన్నారు. బ్యాంకు డీడీలతో నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులు సమర్పించేవారు రాత్రి 7 గంటల్లోపు క్యూలైన్‌లో ఉంటేనే అవకాశం ఉంటుందన్నారు.ఎక్సైజ్ స్టేషన్ల వద్ద క్యూలైన్‌లో ఉన్నవారికి టోకెన్లు అందించి దరఖాస్తులు స్వీకరిస్తామని దరఖాస్తుదారులు నిబంధనలు పాటించి కార్యక్రమం సజావుగా ముగిసేలా సహకరించాలి కోరారు. 3396 మదనయం దుకాణాలకు ఇప్పటివరకూ 65242 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.1308 కోట్ల ఆదాయం సమకూరిందని నిషాంత్‌కుమార్

## ప్రజా దర్బార్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

### మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,అక్టోబర్ 11,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు తరలివచ్చారు.తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి లోకేష్‌ను కలసి విన్నపాలు అందజేశారు.41వ రోజు ప్రజాదర్భార్‌లో ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి..సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. --అనారోగ్యంతో భర్త,రోడ్డు ప్రమాదంలో కుమార్డుని కోల్పోయి ఏకాకిగా మారిన తనను ఉన్న కోడలు ఆదిరించడం లేదని,కుమారుడి మృతితో ప్రభుత్వం,భీమా ద్వారా అందిన రూ.65లక్షల పరిహారం,ప్రభుత్వ ఉద్యోగం అనుభవిస్తూ కోడలు దుర్గాభవాని తనకు అన్యాయం చేసిందని పలాన్డు జిల్లా పిడుగురాళ్ళకు చెందిన వడ్డెంగుంట శేషవాణి మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటి పర్యంతమయ్యారు.



--2012లో వినుకొండ ఆర్టీసీ డిపోలో ఏడిసిగా పనిచేస్తూ అనారోగ్యంతో భర్త మరణించాడు.కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన కుమార్డు 2021లో జరిగిన అనుమానాస్పద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ప్రభుత్వం అందించిన ఆర్థికసాయం,భీమా పరిహారం,ఉద్యోగం కోడలికి దక్కింది.ఎలాంటి ఆధారం,ఆస్తిపాస్తులు లేని తనను పట్టించుకోకుండా రోడ్డున పడేసి,కోడలుమానసికంగా వేదింపులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ కుమారుడి వైద్యానికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పురుషోత్తమపటాన్నికి చెందిన గాదె గోపాలకృష్ణ మంత్రి నారా లోకేష్ ను కలసి విజ్ఞప్తి చేశారు.ఊపిరి తిత్తుల్లో రక్తం గడ్డకట్టి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడని ఇప్పటివరకు రూ.6లక్షల వరకు ఖర్చు చేశామని,ఇంకా రూ.20లక్షల వరకు వ్యయమవుతుందని వైద్యులు తెలిపారని కన్నీటి పర్యంతమయ్యారు.డ్రైవింగ్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు ఆర్థిక స్తోమత లేదని,ఆర్థికసాయం అందించి కుమారుడి ప్రాణాలు నిలపాలని కోరారు. అధిక వడ్డీ వసూలుతో తీవ్రంగా నష్టపోయామని విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన జక్క వీరస్వామి విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే జాస్తి రమణి వద్ద నాలుగేళ్ళ క్రితం రూ.2లక్షల వరకు అప్పుచేశానని,అయితే రూ.10వడ్డీ అంటూ బెదిరించి ఇప్పటివరకు తనవద్ద నుంచి రూ.7.50లక్షల వసూలు చేశారని,మరో రూ.4లక్షలు చెల్లించాలంటూ వేదిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఇంజనీరింగ్ చదివిన తనకు శ్రీ సిమెంట్స్ కంపెనీలో శాశ్వత ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం తుమ్మలచెరువుకు చెందిన నల్లమేకల అశోక చక్రవర్తి విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## యుద్ధప్రాతిపదికన పంపింగ్ స్టేషన్ మరమ్మత్తు పనులు:మంత్రి నారాయణ

**పొదలకూరు (నెల్లూరు), అక్టోబర్ 11, ప్రభాతవార్త :** నెల్లూరు నగర ప్రజలకు త్రాగునీటిని అందించే మహమ్మదాపురం పంపింగ్ స్టేషన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులుగా ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్న పొదలకూరు మండలం మహమ్మదాపురంలోని త్రాగునీటి సరఫరా కేంద్రంను మంత్రి నారాయణ శుక్రవారం సందర్శించారు. మెగా వాటర్ ప్లాంట్ మొత్తాన్ని కలియ తిరిగి దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లు, మోటార్ల రిపేరు గురించి పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండే మెగా ప్రాజెక్టు డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పనితీరు మార్చుకోవాలంటూ హెచ్చరించి, యుద్ధప్రాతిపదికన రిపేర్లు పూర్తి చేసి నెల్లూరు నగరానికి వెంటనే మంచి నీరు అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 550 కోట్ల రూపాయిల వ్యయంతో నగర ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొదలకూరు మంలం మహమ్మదాపురం వద్ద పంపింగ్ స్టేషన్‌ను నిర్మించామన్నారు.

# లక్ష్యశుద్ధితో పోరాడితే విజయం తథ్యం

## ప్రజలకు మంత్రి కొండా సురేఖ దసరా శుభాకాంక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** లక్ష్య శుద్ధితో పోరాడితే ఎప్పటికైనా విజయం తథ్యమని రాష్ట్ర అటవీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖను రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా రోజున శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం, పవిత్రమైన జమ్మి చెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకును బంగారంగా పంచుకుంటూ అలయ్ బలయ్ తీసుకుంటూ ప్రేమానురాగాలను చాటడం తెలంగాణకు ప్రత్యేకమైన దసరా పండుగ విశిష్టత అని పేర్కొన్నారు. జగన్మాత దయతో తెలంగాణ రాష్ట్రం అగ్ర పథాన ముందుకు సాగాలనీ, ఈ విజయ దశమి పండుగ ప్రజలకు సకల విజయాలు చేకూర్చాలని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# దసరాకు భారీగా మద్యం విక్రయాలు

## 10 రోజుల్లో ఎక్సైజ్ శాఖకు రూ.852 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే దసరా పండుగ ఎక్సైజ్ శాఖకు కాసుల పంట పండిస్తోంది. ఈ పండుగకు సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ ఏటా మద్యం విక్రయాలు భారీ స్థాయిలో జరుగుతాయి. అయితే, ఈ ఏడాది పది రోజుల్లోనే రూ.852.40 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరడం గమనార్హం. గత ఏడాది అక్టోబర్ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రంలో రూ.800.01 కోట్ల మద్యం విక్రయాలు జరుగగా, ఈ ఏడాది అదే సమయంలో అదనంగా రూ.52.40 కోట్ల ఆదాయం అంటే మొత్తంగా రూ.852.40 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. ఇక జిల్లాల వారీగా చూస్తే రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ డీపీఈవో పరిధిలో రూ.60.55 కోట్లు, ఆ తరువాత శంషాబాద్ రూ.59.64 కోట్లు, ఆ తరువాత మేడ్చల్ రూ.55,53 కోట్ల ఆదాయంతో మూడో స్థానంలో నిలిచాయి. కాగా, దసరా పండుగ సందర్భంగా మద్యం విక్రయాలు గత నాలుగు రోజులుగా భారీ స్థాయిలో జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాల్లో మందుబాబులు మద్యం దుకాణాల ముందు భారీగా క్యూ కట్టారు. ఇదిలా ఉండగా, దసరా పండుగకు మద్యం విక్రయాలు భారీ స్థాయిలో జరుగుతాయన్న అంచనాతో ముందుగానే బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం ఉత్పత్తి కూడా భారీస్థాయిలో చేపట్టింది.

# బస్ భవన్‌లో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** దసరా పర్వదినం సందర్భంగా శుక్రవారం బస్‌భవన్‌లో సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ అమ్మవారికి పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా వాహనపూజతోపాటు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కాగా, ఈ కార్యక్రమంలో ఎండి సజ్జనార్‌తో పాటు ఈడీలు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం భర్త వేధింపులు


## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), అక్టోబరు 11, ప్రభాతవార్త:** వివాహం సమయంలో ఇచ్చిన కట్నకానుకలు కాకుండా అదనపు కట్నం కావాలంటూ వేధిస్తున్న భర్త వేధింపులు తట్టుకోలేక ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కెపిహెచ్‌బి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన రావుల సుప్రియ రెడ్డి (26)కి అదే జిల్లా లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మదురు రాఘవేందర్‌రెడ్డితో ఈ ఏడాది మార్చి నెలలో వివాహం జరిగింది. వివాహం సమయంలో కట్న కానుకల కింద 25 తులాల బంగారు ఆభరణాలు 20 లక్షలు నగదు ఇచ్చి సుప్రియరెడ్డి తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వీరు కూకట్‌పల్లి శంషీగూడలో నివాసం ఉంటున్నారు. కాగా రాఘవేందర్ రెడ్డి మాదాపూర్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. వివాహం అయిన ఒక నెల తర్వాత నుండి రాఘవేందర్ రెడ్డి అదనపు కట్నంగా 3 ఎకరాలు పొలం కావాలంటూ సుప్రియరెడ్డిని మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. గతంలో పలుమారున్ల సుప్రియరెడ్డి తల్లి కవిత రాఘవేందర్ రెడ్డికి సర్ది చెప్పేందుకు ప్రయత్నించగా ఆమెపై కూడా దాడిచేశాడు. ఈ క్రమంలో గురువారం భార్యభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అదేవిషయమై తన తల్లిదండ్రులకు ఫోన్‌లో తాను అతనితో కాపురం చేయలేనని, వచ్చేస్తానని తెలిపింది. అనంతరం కొంతసేపటికి రాఘవేందర్ రెడ్డి ఆఫీస్‌కు వెళ్లినసమయంలో సుప్రియరెడ్డి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని వారి ఇంటి ఇరుగుపొరుగు వాళ్లు సుప్రియరెడ్డి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తెలిపారు. హుటాహుటీన మహబూబ్ నగర్ నుండి నగరానికి చేరుకున్న తల్లిదండ్రులు రావుల బుచ్చిరెడ్డి, కవితలు అదనపు కట్నం కోసం రాఘవేందర్ రెడ్డి వేధింపులతో పాటు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరణ చేస్తున్నాడా లేక మానసికంగా, శారీరకంగా హింసించినందుకే సుప్రియరెడ్డి ఆత్మహత్య చేసుకుని ఉంటుందా అని అనుమానం వ్యక్తం చేస్తూ, కెపిహెచ్‌బి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నైజీరియన్ మహిళ అరెస్టు

## పాస్‌పోర్టు గడువు ముగిసినా నగరంలోనే నివాసం

**హైదరాబాద్ (అత్తాపూర్) అక్టోబరు11, ప్రభాతవార్త :** విదేశాల నుంచి వచ్చిన పలువురు పాస్‌పోర్టు గడువు ముగిసినా నగరాన్ని వదలడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా నగరంలో నివసిస్తున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ పోలీసులు బండ్లగూడ పిటి కాలనీలో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో నైజీరియన్లు నివసించే ప్రాంతంలో పోలీసులు సోదాలు జరుపాగా ఓ నైజీరియన్ మహిళ వీసా, పాస్‌పోర్టు గడువు ముగిసినా నగరంలోని నివసిస్తున్నట్లు గుర్తించి ఆ మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజాభవన్‌లో దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 295

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 295 దరఖాస్తులు అందాయి. వీటిలో గృహనిర్మాణ శాఖకు సంబంధించి 90 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 32, విద్యుత్‌శాఖకు సం బంధించి 18, హోంశాఖకు సంబంధించి 10, ఇతర శాఖలకు సంబంధించి 145 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# క్రీడలను ప్రోత్సహించేలా ఇంటెగ్రేటెడ్ స్కూళ్లు



## విద్యతోపాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత

## పొన్నెకల్ వద్ద 'యంగ్ ఇండియా' స్కూల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని పాలేరు నియోజకవర్గంలోని ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్య, వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రూ.657కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేశామన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 ఓట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్స హించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 2750 నుంచి 3వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహేంద్ర ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి పోర్ట్ సిటీలో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన హెల్త్ స్కీం

## రూపకల్పన దిశగా ప్రభుత్వం కసరత్తు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులు, జర్నలిస్టులకు మెరుగైన హెల్త్ స్కీం రూపకల్పన దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లినా తక్షణమే నగదు రహిత ఉచిత వైద్యం అందేలా చర్యలు చేపడుతోంది. ఈ హెల్త్ స్కీంపై ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం హడాబుడిగా జీవో చేసింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. దీంతో ఈ పథకం పకడ్బందీగా అమలు జరిగేలా ప్రభుత్వం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలా లేక బీమా పద్ధతిలో అమలు చేయలా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అయితే, ఉద్యోగుల నుంచి కంట్రిబ్యూషన్ తీసుకోవాలా ? వద్దా ? అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. దీనిపై ఉద్యోగుల అభిప్రాయం తీసుకుని వారు కోరుకున్నట్లుగా ఈ పథకానికి రూపకల్పన చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. కాగా, గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యోగులు, పింఛనర్ల కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఉద్యోగులు, పింఛనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ప్రయోజనం కలిగేలా మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పథకం నిర్వహణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో బోర్డును ఏర్పాటు చేశారు. నూతన హెల్త్ స్కీం విధానంలో ఉద్యోగులు, పింఛనర్లు, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఈ పథకం అమలుకు ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేసి ఉద్యోగులు, పెన్షనర్లు, నుంచి కొంత మొత్తాన్ని, అంతే మొత్తంలో ప్రతీ నెలా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా జమ చేయాలని చెప్పింది. అయితే, గత ప్రభుత్వంలో రూపొందించిన కొత్త హెల్త్ స్కీం అమలుకు నోచుకోకపోవడంతో పాటు ఉద్యోగులు, పింఛన్‌దారులు గ్రాంట్‌గా కొంత మొత్తాన్ని చెల్లించాల్సి రావడంతో ఈ పథకం ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీం రూపకల్పన దిశగా కసరత్తు చేస్తోంది.



# వచ్చే దసరా నాటికి 'యంగ్ ఇండియా' స్కూళ్ల నిర్మాణం

## డిజిటల్ స్మార్ట్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్‌లు

## 4 నుంచి 12వ తరగతి దాకా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన : మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని, ప్రభాతవార్త:** ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని మండలంలోని అడవీ సోమనపల్లి గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మార్పు తీసుకు వస్తానని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు సిఎం రేవంత రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినేట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రితం ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవీ సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అన్ని వసతులతో కుల, మత బేధాలు లేకుండా మన విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వంటి అన్ని రంగాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని అన్నారు. అనంతరం మంత్రి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించి, ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన వసతులతో కూడిన రెసిడెన్షియల్ విద్యా సంస్థ ఆశించిన స్థాయిలో లేవన్నారు.

# డిఎఒలో మెరిట్ పిడబ్ల్యుడి అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

## నవంబర్ 8 నుంచి 11 వరకు నిర్వహణ

## షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్సీ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలోని డైరక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) (గ్రేడ్-3లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం పిడబ్ల్యూడీ విభాగంలో 1:2 మరియు 1:5లో మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థులకి సర్టిఫికేట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. నవంబర్ 8 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 8న ఉదయం 10.30 గంటల నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని డైరక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) గ్రేడ్-3 పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ఆగస్టు 4, 2022లో నోటిఫికేషన్ నంబర్ 8-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. మెరిట్ అభ్యర్థుల వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు కమిషన్ కార్యదర్శి తెలిపారు.

# విద్య ప్రాథమికాంశంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు



రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఆదర్శం మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతున్నాం

## మంచుకొండ లిఫ్ట్ పనులు త్వరలో ప్రారంభం

**రఘునాథపాలెం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజాప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల పనులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజానికి కావాల్సి న అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటెగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామన్నారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్‌కు సూచించారు.

రాష్ట్రానికి ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి తుమ్మల అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు మార్క్ చేసి పెట్టుకోవాలని, ఇస్కాన్ పాఠశాల, కిచెన్ కృష్ణ దేవాలయం ఏర్పాటు అవుతాయని మంత్రి కలెక్టర్‌కు తెలిపారు. స్వామి నారాయణ, సమీకృత విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు అయ్యాయని, ఇస్కాన్ సంస్థ కూడా ఈ మండలానికి వచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన పిల్లలు చిన్న వయస్సులో గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు అవుతున్నారని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలన్నారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. వైద్య కళాశాలలో భూమి కోల్పోయిన రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో 3 పంటలు పండే ప్రాంతంగా రఘునాథపాలెం ఎదగాలన్నారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాకు, రాష్ట్రానికి చారిత్రాత్మక రోజు అవుతుందని అనేక ప్రాంతాల్లో ప్రజలకు అనేక ఆకాంక్షలు ఉంటాయని, కానీ ప్రతి ఒక్కరికి తమ పిల్లలకు మంచి విద్యానాణ్యమైన విద్య అందాలని ఆశిస్తారని అది అందించేందుకు ఇంటిగ్రేటెడన విద్యా సంస్థలు దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.

## ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, గురుకులాల స్కీమ్‌లను

# దేశవ్యాప్తంగా అమలు చేయండి

## ప్రధాని నరేంద్రమోడీకి మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ


**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అన్ని రాష్ట్రాల్లో ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్, గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల స్కీంలను పెట్టి దేశంలోని పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి. ఆర్.కృష్ణయ్య ప్రధాని నరేంద్రమోడీని కోరారు. ఈ మేరకు శుక్రవారం పలు అంశాలతో కూడిన లేఖను ప్రధానికి రాశారు. తెలుగు రాష్ట్రాల్లో బిసి సంక్షేవ సంఘం పోరాడి 6వేల హాస్టళ్లు మంజూరు చేయించిందన్నారు. ఇందులో 6 లక్షల మంది విద్యార్థులు 3వ తరగతి నుంచి పిజి వరకు చదువుతున్నారని అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 1500 ఎస్సీ, ఎస్టీ బిసి గురుకులాల్లో 8 లక్షల మంది విద్యార్థులు 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుంటున్నారన్నారు. అలాగే ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం కింద ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ ఇతర కాలేజీ కోర్సులు లేకుండా రెండు రాష్ట్రాల్లో కలిపి 30 లక్షల మంది విద్యార్థులకు పూర్తి ఫీజుల చెల్లించకుండా పొందుతున్నారన్నారు. దీంతో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు బడుగు బలహీన వర్గాల విద్యాపరంగా ముందంజలో ఉన్నాయ న్నారు. ఈ స్కీంలు దేశంలో ఏరాష్ట్రంలో లేక పోవడంతో అక్కడ చాలామంది బిసి విద్యార్థులకు చదవుకు దూరమవుతున్నారన్నారు. ఈ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేస్తే దేశంలోని బడుగు బలహీన వర్గాల పిల్లలు చదవుకుని సాంఘీకంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అప్పుడే ప్రధాన మంత్రి వాగ్దానం “సబ్‌కాసాత్ -సబ్‌కా వికాస్” లక్ష్యం నెరవేరుతుందని లేఖలో కృష్ణయ్య పేర్కొన్నారు.

# జిఎస్‌టి స్కాం కేసులో ఇడి ఎంట్రీ.. ఇసిఐఆర్ నమోదు

## నిందితుడుగా మాజీ సిఎస్ సోమేశ్‌కుమార్

## బిఆర్‌ఎస్ ముఖ్యులపైనా కేసుకు రంగం సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జీఎస్‌టి స్కాంకు సంబం ధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. గత జూన్ నెలలో వెలుగు చూసిన ఈ గోల్‌మాల్‌పై మొదట హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించడం తెలిసిందే. జీఎస్‌టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల లావాదేవీల్లో ఈ గోల్‌మాల్ జరిగిందని మొదట ఆరోపణలు రాగా ఇది నిజమని తేలి చివరకు 1400 కోట్ల రూపాయలకు పైగా గోల్ మాల్‌కు దారితీంది. ఈ స్కాంలో ఎ1గా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఎ2గా ఉ ప కమిషనర్ శివరాం ప్రసాద్, ఎ3గా సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబు, ఎ4గా ప్లియంటో టెక్నాలజీస్, ఎ5గా మాజీ చీఫ్ సె క్రటరీ సోమేష్ కుమార్ వున్నారు. ఈ కేసులో నిందితులకు మొదట సిసిఎస్, ఆ తరువాత సిఐడి తాఖీదులు ఇచ్చిందన వార్తలు వచ్చినా వీటిని ఉన్నతాధికారులు ధ్రువీక రించ లేదు. గత బిఆర్‌ఎస్ హయాంలో బోగస్ ఇన్వాయిస్ సృష్టించి పెద్ద ఎత్తున ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత ఆడిట్ లో మొదట వెలుగు చూసింది. ఈ కేసులో ఎలాంటి వస్తువులు సరఫరా చేయ క పోయినా బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించారని అధికారులు గుర్తించారు.



70 కంపె నీలరే ఐజీఎస్‌టి చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజిఎస్‌టి కింద 1400 కోట్ల రూపాయలను అక్రమంగా పన్నుల కింద పలు కంపెనీలకు బ దిలీ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు. డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్, హైదరాబా ద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబులు జీఎస్‌టికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీస్‌తో ముందుగా కుమ్మక్కైనట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరికి అప్పట్లో చీఫ్ సెక్రటరీగా వున్న సోమేష్ కుమార్ సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అప్పట్లో వాణిజ్య పన్నుల శాఖను ఆయన స్వయంగా ప ర్యవేక్షించే వారు. దీనిపై సిసిఎస్ పోలీసులు మరింత ఆరా తీయగా ఈ స్కాం కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, దేశ వ్యాప్తంగా మరో ఆరు రాష్ట్రాలలో 220 కంపెనీలకు మించి నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందించారని తేలింది. కాగా ఈ స్కాంలో 1400 కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు నిర్ధారణ కా వడం, ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా నిందితులుగా వుండడం, ఇతర రాష్ట్రాల కంపెనీలు కూడా లబ్ది పొందడంతో మొత్తం వ్యవహారంపై నిగ్గు తే ల్చేందుకు ఈడీ రంగంలో దిగింది. ఈ కేసుకు సంబంధించి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవలే ఏడుగురిని ఈడీ అరెస్టు చేసింది. వారిచ్చిన సమాచారంతో వెలుగు చూసిన వాస్తవాల ఆధారంగా తెలంగాణలో రట్టయిన జీఎస్‌టి గోల్‌మాల్‌లో అన్ని విషయాలను రట్టు చేసేందుకు ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది.

ఇందులో మా జీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను నిందితుడుగా చేర్చింది. ఆయనతో పాటు ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న వారిని కూడా నిందితులుగా పేర్కొంది.

75 కంపెనీలకు సంబంధించిన ఐటి రిటర్నుల సమాచారం తెలియ కుండా చేసేందుకు సాఫ్ట్‌వేర్‌ను మార్చడంలో సోమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారని ఈడీ విచారణ లో తేలిందని సమాచారం.

దీనివల్ల ఏకంగా సర్కారు ఖజానాకు 1400 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఈడీ తేల్చినట్లు తెలిసింది.

# అక్టోబరు 30న 'లక్కీ భాస్కర్'

**వివిధ భాషలలో** సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ మహానటి, సీతారామం వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు లక్కీ భాస్కర్ అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతు న్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 31న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో



వేగంగా పెంచింది. తాజాగా దర్శకుడు వెంకీఅట్లూరి, నిర్మాత నాగవంశీ మీట్ నిర్వహించి చిత్ర విశేషాలను పంచుకున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. నిర్మాణాంతర కార్యక్రమాలు చివరిదశకు చేరుకున్నాయి. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ నె 21న ట్రైలర్ విడుదల చేయబోతున్నాం అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, దేవర, ఇతర దసరా సినిమాల హడావుడి పూర్తయ్యాక ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాలనే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఆగాము. ఇక నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాము. అక్టోబర్ 21న ట్రైలర్ విడుదల చేస్తాముఅన్నారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన పలు ప్రశ్నలకు దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంపీ బదులిచ్చారు. **దేవర అర్ధరాత్రి షోలు చేయడం వల్ల లాభమా? నష్టమా?** నాగవంశీ: సినిమా విజయం సాధించింది అంటే లాభమనే చెప్పాలి కదా. పైగ దేవర అర్ధరాత్రి షోలు వేయడం వల్ల నాకో విషయం అర్థమైంది. అదేంటంటే అర్థరాత్రి షోలకు వచ్చిన టాక్‌తో సంబంధం లేకుండా, సినిమాలో విషయం ఉంటే ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారు. **లక్కీభాస్కర్ సినిమా ఎలా ఉండబోతుంది?** నాగవంశీ: భారీ సినిమా అని చెప్పను కానీ, ఈ మధ్యకాలంలో రూపొందిన గొప్ప తెలుగు సినిమాల్లో లక్కీ భాస్కర్ ఒకటని చెప్పగలను. **లక్కీ భాస్కర్ కథ ఎలా మొదలైంది?** వెంకీ అట్లూరి: నాకు తెలిసినంతవరకు ఇప్పటి దాకా బ్యాంకింగ్ సెక్టార్ మీద మన దేశంలో సరైన సినిమా రాలేదు. ఆ నేపథ్యంలో ఒక బలమైన కథతో సినిమా చేయాలని నాకు ఎప్పటి నుంచో ఉంది. 1980-90 కాలంలో జరిగే కథఇది. వాస్తవ సంఘటనలను ఆధారంగా తీసు కొని రాసుకున్న కల్పిత కథ. **సంగీతం ఎలా ఉండబోతుంది?** వెంకీ అట్లూరి: జి.వి.ప్రకాష్ నా గత చిత్రం సార్‌కి అద్భుతమైన సంగీతం అందించారు. లక్కీబాస్కర్‌కి కూడా పాటల పరంగా, నేపథ్య సంగీత పరంగా అద్భుతమైన సంగీతం అందించారు. **సినిమా ఎన్ని భాషల్లో విడుదల కాబోతుంది?** నాగవంశీ:ఐదు భాషలు. హిందీలో ఒకవారం తర్వాత విడుదల వుతుంది.

# 'జనక అయితే గనక' ప్రీ రిలీజ్ ఈవెంట్

**వెర్సటైల్ యాక్టర్ సుహాస్,** సంగీర్తన హీరో హీరోయిన్లుగా జనక అయితే గనక అనే చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల తెరకెక్కించారు. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. దసరా సందర్భంగా జనక అయితే గనక అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా పాజిటివ్ వైబ్‌ను క్రియేట్ చేశాయి. ఆల్రెడీ చాలా చోట్ల ప్రీమియర్లు వేయడంతో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ బలగం వేణు, వశిష్ట ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ, నా 12యేళ్ల సినీ కెరీర్‌లో ఎంతో మంది దర్శకుల్ని పరిచయం చేశాను. దిల్ రాజు ప్రొడక్షన్స్ ద్వారా చిన్నచిత్రాలను, కొత్త టాలెంట్‌ను తీసుకురావాలని అనుకున్నాం. అలా బలగం వచ్చింది. ఇప్పుడు సందీప్, ఆ తర్వాత శశి వస్తున్నాడు. చిన్న చిత్రాన్ని ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లడం చాలా కష్టం. ఓ సినిమాను నమ్మి బాగా వచ్చిందని అనుకున్నా, ఆడియెన్స్ వరకు తీసుకెళ్లడం కష్టం. అందుకే బలగంలాల రిలీజ్‌కు ముందే చాలా మందికి చూపించాం. ఈ క్రమంలోనే మీడియాకి కూడా చూపించాం. మీడియా నుంచి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. అంటే పాస్ అయ్యాం. కానీ ఆడియెన్స్‌ని థియేటర్లకు ఎలా రప్పించాలి అనేది పెద్ద టాస్క్. అసలే దసరా సందర్భంగా చాలా చిత్రాలు వస్తున్నాయి. వస్తున్న ఆరేడు చిత్రాల్లో ఇలాంటి మంచి చిత్రం వచ్చినప్పుడు మీడియానే ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి చిన్న చిత్రాలు తీయాలనే ఆత్రుత, భయం రెండూ ఉంటాయి. చిన్న చిత్రాలతోనే ఎక్కువ టాలెంట్ బయటకు వస్తుంది. మీడియానే జనాల వద్దకు ఈ చిత్రాన్ని తీసుకెళ్లాలి. ఈ చిత్రం బాగా ఆడితేనే టెక్నీషియన్లు, ఆర్టిస్టులకు మంచి పేరు, ఆఫర్లు వస్తాయి. ఆద్యంతం నవ్వించేలా ఉందని అందరూ చెబుతున్నారు. ఇలాంటి మంచి సినిమాను మీడియానే ముందుకు తీసుకెళ్లాలి. అక్టోబర్ 12న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. డైరెక్టర్ వేణు మాట్లాడుతూ, సందీప్‌కి, సుహాస్, హర్షిత్‌కి థాంక్స్. ఆల్రెడీ ఈ మూవీని చూశాను. ప్రసాద్ ల్యాబ్‌లోనే 100శాతం రెస్పాన్స్ వచ్చిందంటే థియేటర్లో రెట్టింపు రెస్పాన్స్ వస్తుంది. నేను చాలా ఎంజాయ్ చేశాను. నాకు చాలా నచ్చింది. అందుకు అందరికీ ముందుగానే కంగ్రాట్స్ చెప్పాను. ఫ్యామిలీ అందరూ నవ్వుతూ ఎంజాయ్ చేసేలా మంచి సందేశాత్మక చిత్రం కానుంది అన్నారు. డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ, ఇది ప్రీ రిలీజ్ ఈవెంట్‌లా లేదు, సక్సెస్ మీట్‌లా ఉంది. నేను ఆల్రెడీ మూవీని తీశాను. ఇంత సెన్సిటివ్ పాయింట్‌ను, ఎక్కడా అసభ్యతకు తావు లేకుండా అద్భుతంగా చేశారు. ఇలాంటి పాయింట్‌ను మాట్లాడేందుకు సిగ్గుపడతారు. కానీ అద్భుతంగా తీశారు. మనకు జరిగిందే స్క్రీన్ మీద కనిపిస్తోంది కదా? అని అందరూ కనెక్ట్ అవుతారు. స్కూల్ ఫీజులు, హాస్పిటల్ ఖర్చులు ఇలా ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది అన్నారు. సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ, మా మూవీని ఇది వరకు చాలా చోట్ల ప్రదర్శించాం. మీడియా కూడా మా సినిమాను చూసింది. అందుకూ మంచి ప్రశంసలు కురిపించారు. నాకు ఇంత మంచి టీం ఇచ్చిన దిల్‌రాజుకి థాంక్స్. నాలుగేళ్ల క్రితం ఈ కథ ఓకే అయింది. సుహాస్ వల్లే ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లింది. ఆయనే నా మొదటి హీరో. మలయాళీ అయినా సంగీర్తన తెలుగులో డబ్బింగ్ చెప్పారు. ఈ మూవీలో చేసిన ఆర్టిస్టులందరికీ థాంక్స్ అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, మా చిత్రానికి అన్ని చోట్లా మంచి రెస్పాన్స్ వచ్చింది. మీడియా కూడా మా చిత్రంపై ప్రశంసలు కురిపిస్తోంది. ఇంత మంచి సినిమాను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా సినిమా దసరా సందర్భంగా అక్టోబర్ 12న రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. సంగీర్తన మాట్లాడుతూ, మా మూవీ ఈవెంట్‌కు వచ్చిన వేణు, వశిష్టకి థాంక్స్. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన మా దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమా చూసిన వారంతా కూడా ఎంతో సంతోషంగా థియేటర్ నుంచి బయటకు వస్తున్నారు. ఎడిటర్ పికె మాట్లాడుతూ, సుహాస్ అన్నతో నాకు ఇది ఆరో చిత్రం. చాయ్ బిస్కెట్ నుంచి ట్రావెల్ చేస్తున్నాను. మాది ఏడేళ్ల బంధం. ఆయన ఓ నిర్ణయం తీసుకోవడానికి చాలా ఆలోచిస్తాడు. అలాంటిది ఈ మూవీ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నాడంటే అర్థం చేసుకోవచ్చు. రోల్ రైడా మాట్లాడుతూ, జనక అయితే గనక యూత్, ఫ్యామిలీ ఇలా అందరినీ ఆకట్టుకుంటుంది. సుహాస్ తన విజయ పరంపరను ఈ చిత్రంతో కొనసాగిస్తాడు. ఇంత మంచి చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అని అన్నారు.



# 'మా నాన్న సూపర్ హీరో' ప్రెస్‌మీట్

**నవ దళపతి** సుధీర్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మా నాన్న సూపర్ హీరో. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఇవి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మించారు. అర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సాయి చంద్, సాయాజీ షిండే కీలక పాత్రలు పోషించారు. ప్రెస్‌మీట్‌లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ, దాదాపు పది థియేటర్స్‌లో మా నాన్న సూపర్ హీరో పెయిడ్ ప్రీమియర్స్ వేశాం. అక్కడ్నుంచి యూనానిమస్‌గా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. మేము ఎక్కడైతే పబ్లిక్ కనెక్ట్ అవుతారని అనుకున్నాము సరిగ్గా మేము ఊహించినట్లే ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు. వైజాగ్‌లో ఒక మాస్ థియేటర్లో ఆడియెన్స్‌తో కూర్చొని సినిమా చూశాను. కొన్ని సీన్స్‌కి క్లాప్స్ కొడుతున్నప్పుడు ఆడియెన్స్‌కి ఈ సినిమా ఎంత బాగా నచ్చిందో అర్థమవుతోంది అన్నారు. నిర్మాత సునీల్ మాట్లాడుతూ, థాంక్యూ ఎవ్రీ వన్. ప్రీమియర్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. అభిలాష్ అండ్ టీం వర్క్ వెరీ హార్డ్. సుధీర్ బాబు సినిమాలో చాలా బాగా చేశారు. ఈ సినిమ చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. థాంక్స్ సో మచ్ అన్నారు. డైరెక్టర్ అభిలాష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్యూ. మీడియా మొదటి నుంచి మమ్మల్ని ఎంతగానో ఎంకరేజ్ చేసింది. మీ అందరి సపోర్ట్‌కి థాంక్యూ సో మచ్. ప్రీమియర్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అందరూ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఫిమేల్ ఆడియెన్స్ సన్‌ఫాదర్ ఎమోషన్‌కి కనెక్ట్ అవుతారా లేదా అనుకున్నాను కానీ వాళ్లు కూడా చాలా అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు అన్నారు. యాక్టర్ శశాంక్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మామూలుగా ఏ సినిమాకైనా రిలీజ్ అయినప్పుడు ఎక్సైట్‌మెంట్, టెన్షన్ ఉంటుంది. లక్కీగా ఈ సినిమాకి ఎక్సైట్‌మెంట్, కాన్ఫిడెన్స్ ఉంది. టెన్షన్ లేదు. ఎందుకంటే ప్రీమియర్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది అన్నారు. హీరోయిన్ అర్ణ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రీమియర్స్‌కి చాలా బ్యూటీఫుల్ రెస్పాన్స్ వచ్చింది. మేము ఎక్స్పెక్ట్ చేసిందాని కంటే బెట్టర్‌గా ఉంటుందని అనుకుంటున్నాను. అభిలాష్ అండ్ క్రూ ఈ సినిమాకోసం చాలా హార్డ్ వర్క్ చేశారు అన్నారు.



# 'మహాకాళి' మూవీ అనౌన్స్‌మెంట్స్

**ప్రశాంత్ వర్మ** సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఫస్ట్ మూవీ 'హనుమాన్', క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రచన, దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రశాంత్ వర్మ పివిసియు నుంచి 3వ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. ఆర్‌కెడి స్టూడియోస్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఆర్‌కె దుగ్గల్ సమర్పిస్తున్నారు. ఆర్‌కెడి స్టూడియోస్ భారతదేశంలోని ప్రముఖ మూవీ నిర్మాణం, పంపిణీ, కొనుగోలు సంస్థ, ఈ చిత్రంతో నిర్మాణంలోకి ప్రవేశిస్తోంది. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. మహిళా దర్శకురాలు పూజ అపర్ణ కొల్లూరు ఈ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. ఆధ్యాత్మిక, పౌరాణిక అంశాల బ్లెండ్‌తో ఈ సినిమా ఉండబోతోంది. ఇది భారతదేశం నుంచి వస్తున్న ఫస్ట్ ఫిమేల్ సూపర్ హీరో, యూనివర్స్‌లో మోస్ట్ ఫెరోషియస్ సూపర్ హీరో మూవీ. ఈ చిత్రానికి బెంగాల్ యొక్క గొప్ప సాంస్కృతిక బ్యాక్ డ్రాప్ ఉన్న మహాకాళి అనే టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఇండియన్ సినిమాని రిడిఫైన్ చేసేలా ఉండబోతోంది. కాళీ దేవికి అనుసంధానించబడిన ప్రాంతం బెంగాల్ సెట్ చేయబడిన ఈ చిత్రం అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్‌గా గ్రిప్పింగ్ కథనంతో ఉండబోతోంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఒక అమ్మాయి తన తలను పులికి సున్నితంగా తాకినట్లు ఉంది. ఈ నేపథ్యంలో గుడిసెలు, దుకాణాలు కనిపిస్తూ ప్రజలు



భయాందోళనకు గురవుతూ కనిపించారు. ఒక ఫెర్రిస్ వీల్ మంటల్లో చూడవచ్చు. బెంగాలీ ఫాంట్‌లో డిజైన్ చేసిన టైటిల్ పోస్టర్ మధ్యలో డైమండ్ లాంటి ఆకారం కనిపిస్తోంది. పోస్టర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. మహాకాళి సాధికారత విశ్వాసం యొక్క ఎపిక్ జర్నీని ప్రామిస్ చేస్తోంది. కాళీ దేవి యొక్క ఉగ్రమైన, దయగల స్వభావం నుంచి ప్రేరణ పొందింది. ఈ చిత్రం భారతీయ మహిళల వైవిధ్యాన్ని, వారి అచంచలమైన స్ఫూర్తిని సెలబ్రేట్ చేసుకునేలా ఉండబోతోంది. మహాకాళి కేవలం సినిమా మాత్రమే కాదు, పక్షపాతము లేని, ప్రాతినిధ్యం వైపు ఉద్యమం.


# 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'

**వైవిధ్యమైన పాత్రలు,** సినిమాలతో వెర్సటైల్ యాక్టర్‌గా తనదైన గుర్తింపు సంపాదించుకున్న తిరువీర్ కథానాయకుడిగా కొత్త సినిమా ది గ్రేట్ ప్రీ వెడింగ్ షో హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. 7పి.ఎం ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వంలో సందీప్ అగరం, అష్మితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు. కమిటీ కుర్రోళ్ల ఫేమ్ టీనా శ్రావ్య కథానాయిక, ముహూర్తం సన్నివేశానికి రానా దగ్గుబాటి క్లాప్ కొట్టగా, సందీప్ అగరం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రాహుల్ శ్రీనివాస్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్మాతలు సందీప్ అగరం, అష్మితా రెడ్డి మాట్లాడుతూ, మా దిగ్రేట్‌ప్రీ వెడ్డింగ్ షో సినిమాను సపోర్ట్ చేయడానికి ఇక్కడకు వచ్చిన రానాకి, ఇతర సినీ పెద్దలు, ప్రముఖులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియ చేస్తున్నాను. కామెడీ డ్రామా జోనర్‌లో సినిమాను రూపొందిస్తున్నాం. దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ కొత్త పాయింట్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నారు. నవంబర్ 7 నుంచి రెగ్యులర్ షూటింగ్‌ను స్టార్ట్ చేస్తున్నాం. హీరో తిరువీర్‌కి థాంక్స్ అన్నారు. దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమా కామెడీ డ్రామా మూవీగా అలరించనుంది. నవంబర్ 7 నుంచి ఎస్.కోట, వైజాగ్ ప్రాంతాల్లో చిత్రీకరణను జరప బోతు న్నాం. అవకాశం ఇచ్చిన హీరో తీరువీర్‌కి, నిర్మాతలు సందీప్ అగరం, అష్మితారెడ్డికి ధన్యవాదాలు అన్నారు.



# 'సుందరకాండ' నుంచి సాంగ్ రిలీజ్

**హీరో నారా రోహిత్** ల్యాండ్‌మార్క్ 20వ మూవీ సుందరకాండతో అలరించడానికి రెడీ అవుతున్నారు. డెబ్యుటెంట్ వెంకటేష్ నిమ్మలపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజైన టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ బహుశ సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ సెకండ్ సింగిల్ హమ్మయ్య సాంగ్‌ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. లియోన్ జేమ్స్, రామ్ మిర్యాల, లియోన్ తమ ఎనర్జిటిక్ వొకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. శ్రీ హర్ష ఈమాని లిరిక్స్ ఆకట్టుకున్నాయ. ఈ సాంగ్‌లో నారా రోహిత్ డ్యాన్స్ మూమెంట్స్ అలరించాయి. ఓవరాల్‌గా, హమ్మయ్య సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: నారా రోహిత్, వృత్తి వాఘని, శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్, విటివి గణేష్, అభినవ్ గోమతం, విశ్వంత్, రూపాలక్ష్మి, సునైనా, రఘుబాబు.



# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఇంపార్టెంట్ షూటింగ్ షెడ్యూల్

**స్టార్ హీరో అజిత్** కుమార్‌తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీమూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ గుడ్ బ్యాడ్ అగ్లీ. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అజిత్ కుమార్‌ని మూడు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ మాడ్రిడ్‌లో జరుగుతోంది. ఈ కీలకమైన షెడ్యూల్‌లో అజిత్ కుమార్, ఇతర నటీనటులపై క్రూషియల్ సీన్స్ షూట్ చేస్తున్నారు. తాజాగా మేకర్స్ అజిత్ కుమార్ స్టన్నింగ్ లుక్‌ని రిలీజ్ చేశారు. వైట్ అండ్ వైట్ సూట్‌లో ఛార్మింగ్ స్టైల్‌లో డైనమిక్‌గా నిలుచున్న అజిత్ లుక్ మీడియాలో వైరల్ అవుతుంది. రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్క్ ఆంటోనితో విజయాన్ని అందుకున్న అధిక్ రవిచంద్రన్ ఇప్పుడు స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా గుడ్ బ్యాక్ అగ్లీని తీసుకువస్తున్నారు. కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ డిఫరెంట్ షేడ్స్‌తో కూడిన వెర్సటైల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తున్న గుడ్ బ్యాక్ అగ్లీ టాప్ టెక్నికల్ టీం పని చేస్తున్న ఇండియన్ సినిమాలో ఒక హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం 2025 సంక్రాంతిని విడుదల కానుంది. గుడ్ బ్యాడ్ అగ్లీ అభిమానులకు, ఆడియన్స్‌కు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది.





# విజయీభవ అంటున్న విజయదశమి

మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. మనకి ప్రతి నెల ఏదో ఒక పండుగ వస్తూనే ఉంటుంది. ఇలా వచ్చే ప్రతి పండుగకి విశిష్టత ఉంది. ఇంత విశిష్టమైన పండుగలలో దసరా పండుగకు మన పెద్దలు పెద్దపీట వేశారనే చెప్పాలి. ఈ పండుగని దేవాలయాల్లో, ఇళ్లల్లో కూడా పిల్లలు, పెద్దలు అందరూ కలిసిమెలిసి అత్యంత వైభవంగా జరుపు కుంటారు. ఈ దసరా పండుగను ఆశ్వీజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు **9** రోజులు దేవీ నవరాత్రులు, పదవరోజు విజయదశమి కలిపి 'దసరా' అంటారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే పండుగ. ఈ పండుగను 'నవరాత్రి, శరన్నరాత్రి అని కూడా పిలుస్తారు. మన సనాతన ధర్మంలో పురాణాల్లో విజయదశమికి అత్యంత ప్రాధాన్యత ఉంది.



దేవతలు దానవులు కలిసి పాల సముద్రానికి వెదుతున్నప్పుడు అమృత బాండము బయటకి వచ్చినటువంటి రోజు ఏదైతే ఉందో ఆ రోజే వియజదశమి. అలాగే రామాయణంలో రాముడు రావణాసురుడిని సంహరించే ముందు అమ్మవారి అనుగ్రహం పొందిన రోజు కూడా ఈ రోజే. అలాగే మహాభారతంలో అర్జునుడు శమీ వృక్షాన్ని పూజించి శమీ వృక్షం మీద దాచుకున్న ఆయుధాలన్ని తీసుకొని యుద్ధానికి బయలుదేరి కౌరవుల మీద విజయం సాధించినటువంటి రోజు. జ్యోతిష్య శాస్త్రం కూడా విజయదశమిని విజయ మూహూర్తమని అంటారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం విజయదశమికి ప్రత్యేకమైన ముహూర్తంతో పనిలేదు. ఆ రోజున ఏ పని ప్రారంభించిన తప్పక విజయం సాధిస్తాము దేవీ నవరాత్రులలో తొమ్మిది రోజులు అమ్మ వారిని పూజించిన తర్వాత దశమి రోజు శ్రవణా నక్షత్రం ఉంటుంది. శ్రవణా నక్షత్రం విజయదశమి సుదినంలో రావడంతో ఏ కొత్త పని ప్రారంభించినా విజయం సాధించి ఉన్నత స్థానానికి చేరుకుంటాము. ఈ విజయదశమి రోజున జ్యోతిష్క శాస్త్ర పరంగా అమ్మవారి అనుగ్రహం పొందడానికి చాలా విశేషమైనటువంటి రోజు. ఈ పండుగని జరుపుకోవడం వెనక ఓ పురాణం గాథ ఉంది. పూర్వం మహిషాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. మహిష రూపంలో పుట్టడం వల్ల అతనికి ఆ పేరు వచ్చింది. 'మహిషా' అంటే 'దున్నపోతు' అని అర్థం. అతి బలవందుడైన మహిషాసురుడికి ముల్లోకాలను జయించాలనే దుర్బుద్ధి పుట్టింది. దాంతో నిద్రాహారాలు మాని ఏళ్ళ తరబడి తపస్సు చేయడం మొదలుపెట్టాడు. ఇలా తపస్సు చేస్తే బ్రహ్మ నుంచి వరాలు పొందవచ్చు అన్న ఆలోచన కూడా ఉంది. ఇలా తపస్సు చేస్తుండగా బ్రహ్మ వరం కోరుకోమన్నాడు. ఈ ప్రపంచంలో ఏ పురుషుడి నుండి చావు ఉండకూడదని వరం అడిగాడు. బ్రహ్మ వరం ప్రసాదించాడు. ఇక రాక్షసుడు ముల్లోకాల మీద పడి ప్రజలను హింసించసాగాడు. నత్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఈ రాక్షసుడిని చంపడానికి ఉపాయం ఆలోచించారు. మహిషాసురుడి చావు ఓ స్త్రీ చేతిలో ఉంది. కాబట్టి త్రిమూర్తులు ఓ దేవతని సృష్టించారు. ఆ దేవత దుర్గామాత. మహిషాసురుడితో యుద్ధం చేయడానికి సిద్ధంగా



ఉన్న దుర్గాదేవికి మిగతా దేవతలంతా తమ ఆయుధాలను ఇచ్చారు. దేవేంద్రుడు వజ్రాయుధాన్ని, విష్ణువు సుదర్శన చక్రాన్ని, శివుడు త్రిశూలాలన్ని.. ఇలా దేవతలంతా తమ ఆయుధాల్ని అమ్మకు అందించి అండగా నిలిచారు. ఈ ఆయుధాలు అన్నింటిని తీసుకొని సింహాన్ని వాహనంగా చేసుకుని మహిషాసురుని సంహరించడానికి వెళ్లింది. హోరాహోరీగా 9 రోజులు మహిషాసురుడితో యుద్ధం చేసి పదవరోజు మహిశాసురుడిని సంహరించింది. అప్పుడు దేవతలంతా సంబరాలు జరుపుకుంటారు. ఈమహిషాసుర సంహారమే విజయదశమికి నాంది పలికింది. ఇలా సంహరించిన తర్వాత ఆశ్వీజ శుద్ధ దశమి రోజు 'రాజరాజేశ్వరి దేవి'గా దర్శనమిస్తారు. ఈ రోజు ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తులను భక్తులకు అనుగ్రహించే తల్లిగా యోగ మూర్తిగా రాజరాజేశ్వరి దేవి నేటికి పూజలు అందుకుంటున్నారు. ఈ రోజు ఏ వృత్తికి సంబంధించిన వారు ఆ వస్తువులకి పూజ చేయడం ఆనవాయితి. అయితే మనం కూడా విజయం సాధించాలంటే పూజ చేయాలి. ఇలా చేస్తే ఏ పనిలోనైనా విజయం సాధిస్తాం. ఈ రోజు అమ్మవారికి షడ్రసోపేతమైన భోజనం అంటేకట్టెపొంగలి, చక్కెరపొంగలి, పులిహోర, వడపప్పు, పానకం, గారెలు లాంటి పిండి వంటలు నైవేద్యంగా సమర్పించాలి. ఈ రోజు బొమ్మల కొలువు పెట్టుకొని ముత్తయిదువుల్ని పేరంటం పిలిచి వారికి వాయినాలు ఇచ్చి సత్కరిస్తే అమ్మవారు వారి రూపంలో వచ్చి ఆశీస్సులు అందజేస్తారు. ఈ విజయదశమి రోజు జమ్మి చెట్టుకి కూడా పూజలు చేస్తారు. సాధారణంగా ప్రకృతిలో ఉన్న అన్ని వృక్షాలకు ఓ ప్రత్యేకత ఉంది. అదే విధంగా 'పంచ పల్లవాలు' అని చెప్పి మఱ్ఱి, మామిడి, మేడి, రావి, మర్కటి అంటే జువ్వి చెట్ల ఆకులను కలశాలలో పెట్టి పూజా అనంతరం ఆ నీరుతో సంప్రోక్షణ చేయడం జరుగుతుంది. ఇలా ప్రకృతిలో లభించే అనేక వృక్షాలలో ఔషధ గుణాలు ఉంటాయి.కాబట్టి వాటికి ప్రత్యేకత ఉంది. అలాగే జమ్మి చెట్టుకి కూడా ఉంది. దీనినే 'శమీ వృక్షం' అని కూడా అంటారు. అలాగే ఈ చెట్టుని పూజించి ప్రదక్షణలు చేస్తే శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ జమ్మి వృక్షానికి ప్రదక్షిణలు చేసేప్పుడు 'శమీ శమయతే పాపం/ శమీ వినాశనీ/ అర్జునశ్య ధనుర్ధారీ/ రామస్య ప్రియదర్శినం/ 'ఇలా ఈ శ్లోకాన్ని చదువుతూ ప్రదక్షణలు చేయడం వలన ఆ జమ్మి వృక్షం యొక్క అనుగ్రహం కలిగి అన్నింటా విజయం సాధిస్తారు. అలాగే శమీ వృక్షం కనకధారలు కురిపిస్తుందని పెద్దలు చెబుతారు. దీనిని బంగారంగాకూడా భావిస్తారు. ఈ రోజున జమ్మి ఆకులను పెద్దలకు సమర్పించి వారి ఆశీస్సులు తీసుకుంటారు. ఈ ఆకులను బీరువాలో గల్లా పెట్టెలో పెట్టుకొని ధన ధాన్యాలు, సంపదలు అభివృద్ధి చెందాలని కోరుకుంటారు. ఈ విధంగా విజయదశమి రోజున ఋషి పరంపరను, పెద్దలు ఆచరిస్తున్న పద్ధతులను అందరు ఆచరిస్తూ విజయం సాధించాలని కోరుకుంటూ.. అందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

## నేడు అలంకరణ

### శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మ



రాజరాజేశ్వరి రాజ్యదాయినీ రాజ్యవల్లభా !
రాజత్కృపా రాజపీఠ నివేశిత నిజాశ్రితా !!
"అంబా రౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీవైష్ణవీ
బ్రహ్మణీ త్రిపురాంతకి సురనుతా దేదీప్యమానోజ్జ్వలా
చాముండాశ్రిత రక్షపోష జననీ దాక్షాయణీ పల్లవి
చిద్రూపి పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ"

దసరా ఉత్సవాలలో దశమి తిధిన అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి చివరి రూపం శ్రీ రాజరాజేశ్వరీదేవి. సకల భువన బ్రహ్మాండాలకు ఈమె ఆరాధ్యదేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈమెను 'అపరాజితాదేవి' గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. ఈమె స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. కోటి సూర్య సమప్రభ. కోటి సూర్యులను ఒకసారి ఒకేచోట చేర్చినంత ప్రకాశవంతంగా ఈ తల్లి వెలుగొందుతుంటుంది. పరమేశ్వరుడి వామఅంకం ఈమెకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. మాయా మోహిత పూరితమైన మానవ మనోచైతన్యాన్ని శ్రీరాజరాజేశ్వరీదేవి ఉద్దీపితం చేసి, మోక్ష కైవల్యాన్ని కలిగిస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈమె అధిష్టాన దేవత.

**అలంకారం:** ఆకుపచ్చ వర్ణం లేదా లేత కనకాంబరం వర్ణం కలిగిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఐం క ఏ ఈల హ్రీం, క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శ్రీలలితా సహస్రనామం పారాయణ చేసి కుంకుమార్చన, సువాసినీ పూజ చేయాలి. శ్రీచక్రార్చన చేస్తే మంచిది.

**నివేదన:** అమ్మవారికి లడ్డూలు నివేదన చేయ్యాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

## ఫోన్ సమయం తినేస్తుంది !

**ఉదయాన్నే స్నేహితురాలి ఫోన్..నిన్న ఆఫీసులోని తమ విభాగంలో జరిగిన విషయాలన్నీ పూస గుచ్చినట్లు చెబుతోంది.** ఆసక్తితో వింటూ పనిచేస్తుంటే ఎంతకీ



తెమలదే! పనంతా పూర్తయ్యింది ఇక, రెడీ అవ్వడమే మిగిలింది.. కాసేపు విశ్రాంతి పేరుతో ఫోన్ పట్టుకుంటే చాలు..రీల్స్, షార్ట్స్ అంటూ సమయం గడిచిపోయింది. తీరా ఆఫీసుకు బయలుదేరేటప్పుడు హడావుడి. ఈ రెండు సందర్భాలే కాదు.. ఫోన్ మితిమీరి వాడటం వల్ల వచ్చే ఇబ్బందులు చాలానే ఉంటాయి. ఈ రోజుల్లో మొబైల్ అరచేతిలో ప్రపంచాన్ని చూపించేస్తుంది. కానీ, దాన్ని సరైన దారిలో వాడకపోయినా, నియంత్రించుకునే మార్గం తెలియకపోయినా విలువైన సమయమెంతో వృథా అవుతుంది. అలాకాకూడదంటే.. ఇతర పనులకు టైమ్ కేటాయించినట్లే ఫోన్ మాట్లాడేందుకు నిర్దేశించుకోమంటున్నారు. నిపుణులు. డెస్క్‌టాప్ మీద తప్ప మొబైల్‌లో సామాజిక మాధ్యమాలను లాగిన్ అవ్వొద్దని చెబుతున్నారు. అలానే భోజనం చేసేటప్పుడు, నిద్రపోయేటప్పుడు డిజిటల్ తెరలకు దూరంగా ఉండటం తప్పనిసరి. ఇక, అలారం కోసమనో, టైమ్ చూసుకునేందుకనో ఫోన్ మీద ఆధారపడుతుంటే నెమ్మదిగా ఆ పని మానేయండి. గడియారంలోనో, స్మార్ట్ ఫోన్‌లోనో రిమైండర్ పెట్టుకోండి. ఇవన్నీ మీ పనుల వేగం పెంచుతాయి. ప్రయత్నించి చూడండి. □

## లెహంగ కొత్త లుక్

పండగలు, వేడుకలలో ప్రత్యేకంగా వెలిగిపోవాలన్నా.. యంగ్‌లుక్‌తో మెరిసిపోవాలన్నా.. అన్నింటికీ ఒకే ఆన్సర్‌గా సమాధానం లెహంగ అనేది నవతరం మాట. దానికి తగ్గట్టు ఇండోవెస్ట్రన్ లుక్‌తో మెరిసిపోయే ఈ డిజైన్స్ పండుగలకు పెళ్లిళ్ల సీజన్‌కు వైవిధ్యంగా ఉన్నాయి. ఏ పట్టు, జార్జెట్, బ్రోకేడ్.. మెటీరియల్ ఏదైనా లెహంగా గ్రాండ్‌గా వెలిగిపోతుంది. దానిమీదకు ధరించే టాప్ మాత్రం కాలర్‌టైప్, పెప్లమ్, సింగిల్ షోల్డర్.. వంటి డిజెన్స్ అయితే మోడర్న్‌గా ఆకట్టుకోవచ్చు. సంప్రదాయ వేడుకలకు ప్రత్యేక కళను తీసుకురావచ్చు









## ఆరోగ్య భాగ్యం

# అక్యులార్ ట్యూబర్‌క్యులోసిస్-2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**సెకండరీ ఇన్ఫెక్షన్ :** సెకండరీ ఇన్ఫెక్షన్ వల్ల కను రెప్పలకి టి.బి. ఇన్ఫెక్షన్ టిబి టార్చ్ ట్రైస్, ఆస్టియో మయలైటిస్, కన్నీ టి గ్రంథుల టి.బి. ఇన్ఫెక్షన్ వస్తుంది. దీని వల్ల చిన్న చిన్న అల్సర్ పాల్పెబ్రల్ కంజెక్టివా మీద వస్తుంది. ట్రాకోమా ఫాలికిల్స్ వస్తాయి. చిన్న పాలిప్స్ వంటి గ్రోత్ వస్తాయి. దీనివల్ల నొప్పి, ఇరిటేషన్ ఉంటుంది.

**ఫ్లెక్టినోలోసిస్ :** దీన్నే ఫ్లెక్టిన్యూలర్ కెరటో కంజెక్టివైటిస్ అంటారు. ఇది టిబి బాసిల్లై డైరక్ట్‌గా ఎటాక్ కావడం వల్ల వస్తుంది. ఇది నాన్‌స్పెసిఫిక్, ఎలర్జిక్ రియాక్షన్ రెస్పాన్స్, ఫారిన్ ప్రోటీన్ వల్ల వస్తుంది. పిల్లల్లో ఎక్కువ. గుండ్రటి చిన్న పసుపు లేదా గ్రే కలర్‌లో ఉండి చిన్న పొక్కులు కొంచెం ఉబ్బెత్తుగా కన్పిస్తాయి. వీటి చుట్టు ఎర్రగా ఉంటుంది. వెలుతుర్ని చూడలేరు. నెగ్లెక్ట్ చేసిన కార్నియల్ అల్సరేషన్ ఏర్పడుతుంది.

**కార్నియా:** కార్నియల్ టి.బి. కంటిలోని సెకండరీ ఇన్ఫెక్షన్ వల్లవస్తుంది.

**స్క్లీరోజింగ్ కెరటైటిస్ :** మొదట వాసునకలార్ కరిజేషన్ ఏర్పడి క్రమేణా తెల్లటి నాలుక లాంటి గ్రోత్ స్క్లీరా నుంచి వస్తుంది. దీని వల్ల కంటి చూపు పోతుంది. అంధ్యత్వం వస్తుంది. ఒక వేళ చికిత్స చేసుకున్న కార్నియల్ స్కార్స్ ఏర్పడతాయి. కార్నియా క్రింది భాగంలో ఇవి ఏర్పడతాయి. ఒక్కోసారి ఇంట్రా కార్నియల్ నోడుల్స్ ఏర్పడ తాయి. ముసలివారిలో ఎక్కువ. కార్నియాలో ట్యుబిర్‌క్యులార్ అల్సర్స్ ఏర్పడ తాయి.

**స్క్లెరా:** ఎపిస్క్లీరైటిస్ తో పాటు ఆర్థ్రయిటిస్, గేట్, ఫోకరల్ ఇన్ఫెక్షన్ ఉంటుంది. ఇది హైపర్ సెన్సి నిటీ ట్యూబర్ క్యులిన్ ప్రోటీన్ వల్ల వస్తుంది. ఆంటిరీయర్ భాగంలో ఇన్ఫెక్షన్ వల్ల ఆన్యులర్ స్క్లీరైటిస్ వస్తే, పోస్టిరియల్ భాగంలో ఇన్ఫెక్షన్ వల్ల పోస్టిరియర్ స్క్లీరైటిస్ లేదా స్క్లీరోటెనోనైటిస్, కనురెప్పల వాపు,కన్ను కదల్చక పోవ డం, కనురెప్పలు వాలిపోవడం వంటి లక్షణాలుంటాయి.

**యువియల్ ట్రాక్ :** ఇది రక్తం ద్వారా యువియల్‌లోని ఏ భాగంలోనైనా వస్తుంది. ఆంటిరియర్, ఇంటర్‌మిడి యేట్, పోస్టిరియర్ భాగంలో రావచ్చు. ఇది 1940లో గైటిన్, 1941లో ఉడ్స్ కనుగొన్నా 80% మందిలో గ్రాన్యులోమాటిస్ యూవైటిస్ వస్తుంది. 1960లో



20% సెకండరీ టి.బి. ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందని కనుగొన్నారు. ఐరైటిస్, కొరైడైటిస్, మిలియరీ ట్రైప్ గ్రాన్యులోమా టిస్ గ్రోత్ ఏర్పడుతుంది. ఇది కొంచెం పసుపు, తెలుపు వర్ణంలో ఉండి చుట్టూ చిన్న చిన్న పొడుచుకొని వచ్చి నట్టుండే భాగాలుం టాయి. కన్‌గ్లోమిరేట్ ట్యూబర్‌క్యుల్స్ ఏర్పడడం వల్లవెరిస్‌లోన ఆ భాగం జారిపోతుంది. దీని వల్ల కంటి చూపు పోతుంది. కొనినన సార్లు ఎలర్జిటిక్ కూడా వస్తుంది. ట్యూబిర్‌క్యులస్ మెనింజైటిస్ ఉన్న ప్పుడు పిల్లల్లో చిన్న చిన్న మిలియరీ ట్యూబర్‌క్సుల్స్ వస్తాయి. ఇవి 3-4 దాకా ఉంటాయి. ఒక్కోసారి తీవ్రత ఎక్కువగా ఉన్న 60-70% దాకా ఉంటాయి. సూగోగ్లియోనూవంటి ట్యూయర్స్ కూడా ఏర్పడతాయి.

**రెటీనా :** టిబి రెటీనా రక్తం ద్వారా లేదా సిలియరీ ట్యూబర్‌కునయల్స్ పగలడం వల్ల బాసిల్లై రెటినాలోకి చేరుతుంది దీని వల్ల టి.బి. పెరిఫ్లెబైటిస్ వస్తుంది.వినరటియస్ హెమరేజ్ ఏర్పడుతుంది. ఇవి యుక్తవ వయ స్కుల్లో ఎక్కువ. రెటినల్ వెయిన్స్‌లో త్రాంబో సిస్, ఎన్యూరిజమల్ డైంటేషన్ ఏర్పడతాయి. □

## ముఖాన్ని ఇలా శుభ్రంచేసుకోవాలి..

చలికాలం రాబోతుంది. ఆ కాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత సులభం కాదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తు తుంటాయి. అయితే వీటనినంటికీ మనకు తెలియ కుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు. 'నురగ'కు బదులు అవి .. ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్‌లు, బాడీ వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్‌లూ లభిస్తున్నాయి. అయితే ఇలాంటివి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందం టున్నారు నిపుణులు. అందుకే ఫోమ్‌కి బదులు జెంటిల్, క్రీమ్ క్లెన్సర్లు.. వంటివి ఉపయోగిస్తే చర్మానినన తేమగా, మృదువుగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు.



**డబుల్ క్లెన్సింగ్ వద్దే వద్దు.....** కాలమేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ క్రమంలోనే కొంతమంది డబుల్ క్లెన్సి ంగ్ పద్ధతిని పాటిస్తుంటారు. అంటే.. ఒకేసారి రెండుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడం అన్నమాట! ఇందులో భాగంగా తొలుత చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం, నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారి పోతుందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. మేకప్ ఉపయోగించకుండా, మొటిమలు జిడ్డుదనం.. వంటి సమస్యలేవీ లేనివారు ఈ తరహా పద్ధతికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదంటున్నారు. ఇక మిగతా వారు కూడా తమ చర్మ తత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని, నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం.

**అతి అనర్థమే...** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించు కునే క్రమంలో 'ఎక్స్ ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న ఉద్దేశంతో ఈ పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. □

## ఆరోగ్యానికి బొగడబంతి

వర్షాలు పడి పూలు విరగబూసే కాలంలో వస్తుంది బతుకమ్మ పండగ.. అందుకే ఇది పూల పండగ అయ్యింది. ఇందులో వాడే పూలల్లో బొగడ బంతి ఒకటి. మన చిన్ననాటి జ్ఞాపకాల దొంతరల్లో దాగిన ఈ పువ్వు.. ఇప్పుడు ఆధునిక అలంకరణల్లో అందంగా అమరిపోతోంది. పూల దండలూ, మండపాలు.. ఇలా అన్నింట్లోనూ కనిపిస్తుంది. రాణీరంగుతో పాటు లేత గులాబీ, ఉదా, తెలుపు రంగుల్లోనూ ఇది దొరుకుతుంది. దీన్నే గుండు బంతి, గ్లోబ్ ఉసిరి, వడమల్లి అని కూడా పిలుస్తారు. ఈ మొక్కలోనూ, పూల్లోనూ ఔషధాల్లోనూ ఔషధ గుణాలు ఎక్కువే. ముఖ్యంగా ఇందులోని బీటా సైనిన్‌ని సేకరించి క్యాన్సర్ ఔషధాల్లో వాడతారట. అలానే, ఈ మొక్కలో, పూలల్లో ఉండే ఆంథోసైనిన్లు మన చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు నుంచి రక్షిస్తాయి. అంతేకాదు ఇందులోని యాంటీ మైక్రోబియల్ లక్షణాలు.. దగ్గు, జలుబు, వైరస్‌లను అడ్డుకుంటాయి. □



## పూరన్ పోలీ

కావాల్సినవి : మైదా, గోధుమ పిండి- కప్పు చొప్పున, శనగపప్పు-అర కప్పు, నెయ్యి-అర కప్పు, పసుపు-పావు చెంచా, తురుము-కప్పు, నీళ్లు-తీగినన్ని, యాలకులు-అయిదారు, ఉప్పు- తగినంత.

తయారీ : గిన్నెలో శనగపప్పు వేసి, నీళ్లు పోసి అరగంట నానబెట్టాలి. ఆ తర్వాత కుక్కర్‌లో వేసి మంటను మధ్యస్థంగా పెట్టి మూడు నాలుగు కూతలు వచ్చే వరకు ఉడికించుకోవాలి. మరో పెద్ద గిన్నెలో రెండు రకాల పిండి వేసి, నెయ్యి, పసుపు, ఉప్పు జత చేసి, నీళ్లు పోసి చపాతీ పిండిలా కలిపి 15 నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి నెయ్యి వేసుకుని అది వేడయ్యాక అందులో కచ్చాపచ్చాగా దంచుకున్న యాలకులు, ఉడికించిన పప్పు వేసి నీళ్లంతా ఇగిరిపోయేవరకు కలపాలి. కప్పు పప్పునకు రెండు కప్పుల బెల్లం తురుము కలపాలి. దగ్గర పడేవరకు కలుపుతూనే ఉండాలి. దీన్ని చల్లార్చి పక్కన పెట్టుకోవాలి. చపాతీ ముద్దను తీసుకుని కాస్త మందంగా పూరీల్లా చేసుకుని అందులో ఈ పప్పు, బెల్లం మిశ్రమాన్ని పెట్టి అన్ని వైపులా మూసేయాలి. ఆ తర్వాత మరోసారి పూరీల్లా చేసి పెనం మీద రెండు వైపులా నెయ్యి వేస్తూ కాల్చుకోవాలి. నవరాత్రుల్లో చేసే ఈ ప్రసాదం అమ్మవారికి సమర్పించాలి. □



# ఇక బ్యాటింగ్ ట్రిక్స్ పనిచేయవు



## బంతి తడి చేస్తే పెనాల్టీ
## పాయింట్ల పంపిణీలోనూ మార్పు
### దేశవాళీ క్రికెట్‌లో మారిన కీలక నిబంధనలు

**న్యూఢిల్లీ:** భారత్‌లో రంజీ ట్రోఫీతో సహా దేశవాళీ క్రికెట్‌లోని పలు నిబంధనలను మార్పు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇందులో బ్యాటింగ్, బౌలింగ్ నుండి పాయింట్ల పంపిణీ వరకూ నియమాలను మార్చింది. ఈ సారి బ్యాటింగ్ నిబంధనలకు సంబంధించి ఇక నుండి దేశవాళీ క్రీకెట్‌లో బ్యాట్స్‌మెన్ చాకచక్యం పనిచేయదు. ఇప్పటి వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విశ్రాంతి కోసం తమ ఇన్నింగ్స్‌ను మధ్యలో వదిలి విశ్రాంతి తీసుకోవడాని మైదానం నుండి బయటకు వెళ్లి, ఫ్రెష్ అప్‌అయి మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చేవారు. కానీ ఈ కొత్త సీజన్‌లో ఇలా చేస్తే తక్షణమే ఔట్‌గా పరిగణిస్తారు. రిటైర్‌అయి మైదానం వీడిన బ్యాట్స్‌మెన్ మళ్లీ బ్యాటింగ్ చేయలేదు. దీనికి ప్రత్యర్థి జట్టు కెప్టన్‌కు ఎలాంటి అభ్యంతరం లేకపోయినా, బ్యాట్స్‌మెన్‌ను ఔట్‌గా లెక్కలోకి తీసుకుంటారు. అంతేకాకుండా ఇక నుండి దేశవాళీ మ్యాచ్‌ల్లో కూడా సూపర్ ఓవర్ అమలు చేసే అవకాశం కల్పించింది. ఇక బౌలింగ్ విధానంలోనూ మార్పులు చేసింది. లాలాజలానికి సంబంధించి కఠినమైన చర్య తీసుకుంది. ఏదైనా జట్టు బంతిపై లాలాజలం ఉపయోగిస్తే, వెంటనే దానిని మార్చి కొత్త బంతిని వినియోగించాల్సి ఉంటుంది. ఇదే కాకుండా తక్షణమే ఆ జట్టుపై ఫెనాల్టీ కూడా విధించ బడుతుంది.

అలాగే పరుగులు నిలిపివేసే నింధనల్లో మార్పులు తెచ్చింది. బ్యాట్స్‌మెన్ ఒక పరుగు తర్వాత ఓవర్ త్రో క్రమంలో బంతి బౌండరీకి చేరితే అప్పుడు 4 పరుగులు మాత్రమే స్కోరుకు జోడిస్తారు. ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 సందర్భంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ నిబంధనను మార్చినట్లు బోర్డు తెలిపింది.

అంతకు ముందుకు బ్యాట్స్‌మెన్ చేసిన పరుగులు, బౌండరీ పరుగులు రెండూ స్కోర్ బోర్డుకు జోడించేవారు. దీనికి ఇప్పుడు స్వస్తి చెప్పారు. కాగా సికె నాయుడు పోటీల్లో పాయింట్ల పంపిణీకి సంబంధించి కూడా మార్పులు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 98 ఓవర్లలో 398 పరుగులకు ఆలౌట్ అయితే అది 4 బ్యాటింగ్ పాయింట్లు పొందుతుంది. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు 5 పెనాల్టీ పరుగులు పొందితే అప్పుడు స్కోరు 98 ఓవర్లలో 403 అవుతుంది. దీంతో మొత్తం 5 బ్యాటింగ్ పాయింట్లు పొందుతుంది.

అలాగే ముందుగా బ్యాటింగ్‌కు దిగిన జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 100.1 ఓవర్లలో 398 పరుగులకు ఆలౌట్ అయితే 4 బ్యాటింగ్ పాయింట్లు ఇస్తారు. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు 5 పెనాల్టీ పరుగులు సాధిస్తే అప్పుడు స్కోరు 100.1 ఓవర్లలో 403 పరుగులు అవుతుంది. కానీ 5వ బ్యాటింగ్ పాయింట్ లభించదు. ఇటు వంటి కీలక మార్పులు చేయడంతో ఆటగాళ్లలో గుబులు రేకెత్తిస్తోంది.



# పాక్ ఘోర పరాజయం
## 147 యేళ్ల టెస్టు చరిత్రలో అత్యంత చెత్త రికార్డు

**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్‌లో పాకిస్థాన్ జట్టు తమ ఓటముల పరంపరను కొనసాగిస్తోంది. ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్‌లో 47 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. 267 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ 220 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ రెండో ఇన్నింగ్స్‌లో అఘా సల్మాన్ 63 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్పిన్నర్ జాక్ లీచ్ 4 వికెట్లు పడగొట్టగా, అట్కిన్‌సన్ 2 వికెట్లు, కార్సే 2 వికెట్లు సాధించారు. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 823 పరుగులకు భారీ స్కోరు చేసింది. ఇంగ్లీష్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ 317 పరుగులుతో ట్రిపుల్ సెంచరీ చేసి మెరవగా, జో రూట్ 262 పరుగులతో డబుల్ సెంచరీ చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని చవిచూసిన పాకిస్థాన్ అత్యంత చెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. టెస్టు చరిత్రలోనే తొలి ఇన్నింగ్స్‌లో 550 పరుగులకు పైగా చేసినప్పటికీ, ఆ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోయిన తొలి జట్టుగా పాక్ నిలిచింది. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. పాకిస్తాన్ కంటే ముందు ఏ జట్టూ కూడా మొదటి ఇన్నింగ్స్‌లో అంత భారీ స్కోర్ సాధించి ఆ మ్యాచ్‌ను కోల్పోలేదు. అదే విధంగా గత 40 నెలలుగా పాకిస్థాన్ కనీసం ఒక్క టెస్టు మ్యాచ్‌లో కూడా గెలవలేదు. చివరిగా 2021లో రావల్పిండి వేదికగా దక్షిణాఫ్రికాపై టెస్టు మ్యాచ్ విజయాన్ని పాక్ నమోదు చేసింది. అప్పటి నుండి 11 మ్యాచ్‌లు ఆడిన పాక్ జట్టు 2 డ్రాలు, 9 ఓటములతో ఘోరంగా విఫలమైంది. అంతేకాకుండా ఈ ఓటమితో వరల్డ్ టెస్టు క్రికెట్ పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ చివరి స్థానానికి పడిపోయింది.

## ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ టోర్నీలో.. భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఓటమిపాలయ్యారు. భారత్ స్టార్ లక్ష్య సేన్‌తో పాటు, కిరణ్‌జార్జి, మాళవిక, ఉన్నతి హుడా, ఆద్యా-సతీశ్ కుమార్, రుతూపర్ణ-శ్వేతాపర్ణ ద్వయం పరాజయం చెందారు. ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నమెంట్‌లో లక్ష్యసేన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగాడు. తొలి రౌండ్‌లో ప్రత్యర్థి డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గేమ్కే నుండి వాకోవర్ దొరకడంతో పాటు, లక్ష్యసేన్ నేరుగా ప్రికార్వ్టర్ ఫైనల్లో బరిలోకి దిగాడు. ఏడో సీడ్, చైనీస్ తైపీకి చెందిన చౌ టియెన్ చెన్‌తో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రికార్వ్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 21-19, 18-21, 15-21తో ఓడిపోయాడు. మరో భారత్ ప్లేయర్ కిరణ్ జార్జి కథ కూడా ముగిసింది. ఐదో సీడ్, ఇండోనేషియాకు చెందిన జోనాథన్ క్రిస్టీతో జరిగిన మ్యాచ్‌లో కిరణ్ జార్జి 17-21, 8-21తో ఓటమి చవి చూశాడు

# విండీస్ మహిళల ఘన విజయం
## బెంబేలెత్తిన బంగ్లాదేశ్ టీమ్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ మహిళల ఆల్ రౌండ్ ప్రదర్శనకు బంగ్లాదేశ్ బెంబేలెత్తిపోయింది. దీంతో టి20 ప్రపంచ కప్‌లో భాగంగా దుబాయ్‌లో జరిగిన గ్రూప్ బి లీగ్ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన కరేబియన్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది. కెప్టెన్ నిగర్ సుల్తానా 39 పరుగులు, 4 ఫోర్లు మాత్రమే చేసి రాణించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్పిన్నర్ కరిష్మా రమ్‌హరక్ (4-0-17-4) ఉచ్చులో బంగ్లా బ్యాటర్లంతా కుదేలయ్యారు.

అఫీ ప్లెచర్ 2 వికెట్లు తీసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్ 12.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 104 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్, ఓపెనర్ హెలీ మాథ్యూస్ 22 బంతోల్లో 34 పరుగులు, 6 ఫోర్లు, స్టెఫానీ టేలర్ 29 బంతుల్లో 27 పరుగులు చేసి తొలి వికెట్‌కు 7.3 ఓవర్లలో 52 పరుగులు జోడించి శుభారంభమిచ్చారు.

షెర్మయిన్ 16 బంతుల్లో 21 పరుగులు, డియాండ్రా డాటిన్ 7 బంతుల్లో 19 పరుగులతో నాటౌట్‌గాను మిగిలిన పనిని పూర్తి చేశారు. బాంగ్లా బౌలర్లలో నహీదా అక్తర్, మారుఫా అక్తర్ చెరో వికెట్ తీశారు.

## ఏసియన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏషియన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుషుల జట్టు కాంస్య పతకం దక్కించుకుంది. సెమీ ఫైనల్స్‌లో భారత్ 0-3 తేడాతో చైనీస్ తైపీ చేతిలో ఓటమిపాలైంది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో దిగ్గజ టేబుల్ టెన్నిస్ ఆటగాడు కమల్ 7-11, 10-12, 9-11తో ప్రపంచ నంబర్ 7 లిన్ యున్ జుపై ఓటమిచవి చూశాడు. ఆ తర్వాత జరిగిన గేమ్‌లో మానవ్ థక్కర్ 9-11, 11-8, 3-11, 11-13తో కావో చెంగ్ జుయిపై ఓడాడు. మూడో రౌండ్‌లో హర్మీత్ దేశాయ్ 6-11, 9-11, 7-11తో హువాం గ్ యన్ చెంగ్‌పై పరాజయంతో చైనీస్ తైపీ విజయం ఖరారైంది. ప్రతిష్టాత్మక టోర్నీలో భారత్ పురుషులు మహిళల జట్ల ప్రదర్శన పట్ల జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

# టిక్‌టాక్‌లో లేఆఫ్‌లు..

**ముంబై, అక్టోబరు 11:** మొన్నటివరకు మాంద్యం భయాలతో లేఆఫ్‌లు ప్రకటించిన సంస్థలు ఇప్పుడు ఏఐను కారణంగా చూపి ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. తాజాగా ప్రముఖ షార్ట్ విడియో యాప్ టిక్‌టాక్ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించింది. ఏఐ సాంకేతికతను అందిపుచ్చు కోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. మలేషియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా తన సంస్థలో పనిచేస్తున్న 700 మందికిపైగా ఉద్యోగులను ఇంటికి పంపింది. ఇప్పటికే చాలా మందికి లేఆఫ్‌లకు సంబంధించిన ఇ-మెయిల్స్ అందినట్లు తెలుస్తోంది. ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని టిక్‌టాక్ ధృవీకరించింది. అయితే ఎంతమందిని తొలగించిందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. కంపెనీ తన వ్యూహాత్మక చర్యలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కంటెంట్ మోడరేషన్ కోసం గ్లోబల్ ఆపరేషన్ మోడల్‌ను బలోపేతం చేయడానికి చేపడుతున్న



ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం కూడా ఒకటని టిక్‌టాక్ ప్రతినిధి తెలిపారు. ఈయేడాది మేలో ప్రపంచవ్యాప్తంగా ఉన్నవారిలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను టిక్‌టాక్ ఇంటికి పంపింది. కంటెంట్, మార్కెటింగ్ విభాగాల్లోనే ఈ తొలగింపులు జరిగాయి. త్వరలోనే మరో రౌండ్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ఉన్నట్లు తెలిసింది. మరోవైపు టిక్‌టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ ప్రపంచ వ్యాప్తంగా 200 కంటే ఎక్కువ నగరాల్లో 1,10,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

# టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా..

**ముంబై, అక్టోబరు 11:** టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈయన రతన్ టాటాకు వరుసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ చైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా ట్రస్ట్స్‌కు చైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ చైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం.



## కనిష్ట స్థాయికి రూపాయి విలువ

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవనకాల కనిష్ట స్థాయికి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ శుక్రవారం తొలిసారి 84 స్థాయికి చేరింది. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు, ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ ఇన్వెస్టర్లు తమ నిధులు తరలిస్తుండడం రూపాయి విలువపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి అయిన 84.05 స్థాయికి చేరింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముడి చమురు ధరలు గరిష్ట స్థాయికి చేరాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70 డాలర్ల స్థాయి నుంచి ఇటీవల కాలంలో దాదాపు 10శాతం మేర పెరిగింది. దీనికి తోడు అమెరికాలో వెలువడిన సిపిఐ డేటా కూడా మరో కారణంగా నిలిచింది. ఆశించిన స్థాయి కంటే అధికంగా నమోదు అవ్వడంతో ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నీలినీడలు కమ్ముకొన్నాయి.



డిసెంబర్ నెలలో మరో 25 లేదా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ కోత ఉండొచ్చన్న అంచనాలు క్షీణించాయి. దీనికి తోడు గడచిన కొన్ని రోజులుగా ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ ఇన్వెస్టర్లు విక్రేతలుగా నిలుస్తుండడమూ మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 42% పడిపోయిన ఇళ్ల అమ్మకాలు..

## వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 11:** ప్రస్తుతం దేశంలోని కీలక మెట్రో నగరాల్లో రియాల్టీ బూమ్ తగ్గినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 8 పట్టణాల్లో సగటున 5శాతం మేర విక్రయాలు తగ్గాయి. ఎనిమిది పట్టణాల్లో 96,544 యూనిట్ల విక్రయాలు జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే క్రితం యేడాది ఇదే కాలంలో విక్రయాలు లక్ష యూనిట్లకు పైగానే నమోదయ్యాయి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ అమ్మకాలతో పాటు కొత్త ప్రాజెక్టుల లాంచ్ భారీగా క్షీణించాయని తాజా నివేదికల ప్రకారం వెల్లడైంది. వాస్తవానికి రెండవ త్రైమాసిక సమయంలో హైదరాబాద్‌లో కొత్త లాంచ్‌లు 54శాతం క్షీణించాయని వెల్లడైంది. ఈక్రమంలోనగరంలో ఇళ్ల అమ్మకాలు 42శాతం తగ్గాయని నివేదించింది. వాస్తవానికి దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో ఇది అత్యధిక క్షీణతగా చెప్పుకోవచ్చు. గత యేడాది ఇదే త్రైమాసిక సమయంలో హైదరాబాద్‌లో 25,370 కోత్త హౌసింగ్ లాంచ్‌లు నమోదు కాగా, ఈ యేడాది ఇది 11,601కి తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదే క్రమంలో అమ్మకాల గణాంకాలను పరిశీలిస్తే జులై-సెప్టెంబర్ మధ్య కాలంలో గత యేడాది 20,658 యూనిట్లు విక్రయించగా, ప్రస్తుత సంవత్సరం ఇదే కాలంలో అమ్మకాలు 12,082 యూనిట్లకు పడిపోయింది. ఈ పరిస్థితులకు అధిక సరఫరా, పెరిగిన ధరలతో పాటు వేగంగా నగరంలో జరుగుతున్న హైడ్రా కూల్చివేతలే కారణాలుగా రియాల్టీ నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా విపరీతంగా పెరిగిన కొత్త యూనిట్ల సరఫరా, వ్యాపారం మందగమనానికి దారితీసిందని కూడా వెల్లడించింది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. రెండవ త్రైమాసిక ఫలితాల్లో అంచనాలు అందుకోక పోవడంతో టిసిఎస్ షేర్లు 1.93శాతం నష్టంతో రూ.4,146 వద్ద ముగిసాయి. టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం నేపథ్యంలో ట్రెంట్ షేర్లు మూడు శాతం మేర రాణించి రూ.8,231 వద్ద స్థిరపడ్డాయి ఉదయం సెన్సెక్స్ 81,478.49 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికి స్వల్ప లాభాల్లోకి వచ్చినప్పటికీ, తర్వాత నష్టాల్లోకి జారుకుంది.




చివరికి సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81,381.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయి విలువ జీవనకాల కనిష్ట స్థాయి అయిన రూ.84.07 డాలర్లకు చేరింది. టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లోముగిశాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, జెఎస్ డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయమార్కెట్లలోబ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర78.95 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

# రిలయన్స్ 'జియో ఫైనాన్స్' యాప్

**ముంబై, అక్టోబరు 11:** రిలయన్స్‌కు చెందిన ఆర్థికసేవల విభాగం జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ బీమా రంగంలో అడుగు పెట్టింది. జియో ఫైనాన్స్‌పేరిట యాప్‌ను ప్రవేశపెట్టినట్లు శుక్రవారం ప్రకటించింది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మై జియోలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలిపింది. యుపిఐ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా జియో ఫైనాన్స్ బీటా/పైలట్ వెర్షన్ యాప్‌ను ఈ యేడాది మే 30నే లాంచ్ చేసింది. వినియోగదారుల నుంచి సూచనలు, సలహాల మేరకు శుక్రవారం పూర్తిస్థాయి యాప్‌ను అందరికీ అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కేవలం 5 నిమిషాల్లో ఈ డిజిట్ సేవింగ్ ఖాతా తెరవచ్చని కంపెనీ తెలిపింది. బయోమెట్రిక్, ఫిజికల్ డెబిట్ కార్డ్‌తో సురక్షితమైన బ్యాంకు ఖాతాను పొందవచ్చని సంస్థ అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ యాప్‌తో డిజిటల్ బ్యాంకింగ్, యుపిఐ లావాదేవీలు, బిల్లుల చెల్లింపు, బీమా సలహాదారు వంటి సేవలు పొందొచ్చని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. మొబైల్ రీచార్జ్, క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించే సదుపాయం కూడా ఉంటుందని ప్రకటించింది. జియో ఫైనాన్స్ యాప్ వినియోగదారులు వివిధ బ్యాంకు ఖాతాల్లో హోల్డింగ్స్, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు వీక్షించే అవకాశం కూడా కల్పిస్తోంది. అంతేకాకుండా 24 బీమా ప్లాన్‌లను అందిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.